సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం | 21 డిసెంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 60
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

ఆనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుక్ల నవమి ఉ.11.36, రేవతి రా 12.11, వర్జ్యం. మ.12.54 నుంచి 2.24 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.10.05 నుంచి 10.49 వరకు తిరిగి మ.2.28 నుంచి 3.12 వరకు

తెలంగాణ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. తెలంగాణలో ఆర్థిక పరిస్థితులపై అధికారంలోకి వచ్చిన సమయం నుంచి కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక స్థితి గతులను ప్రజల ముందు ఉంచాలని నిర్ణయించారు. అందులో భాగంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాసన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం శ్వేత పత్రం విడుదల చేశారు. రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పదేళ్లలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. తెలంగాణలో ఆర్థిక నిర్వహణ కొత్త ప్రభుత్వానికి సమస్యగా మారుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీల అమలు ఇప్పుడు ప్రభుత్వం ముందు ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇదే సమయంలో రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. ప్రభుత్వం తాజాగా అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేత పత్రంలో కీలక అంశాలను వెల్లడించింది.



# అప్పుల కుప్ప

## తెలంగాణ అప్పులు రూ 6,71,757 కోట్లు

### ● వాడి వేడిగా అసెంబ్లీ ● అధికార పక్షం వర్సెస్ విపక్షం

● తూటాల్లాంటి మాటలతో రక్తి కట్టిన సమావేశం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , బిఆర్ఎస్ నేత హరీష్ రావుల మధ్య వాగ్యుద్ధం ● లెక్కల వెనుక రేవంత్ మాజీ గురువు ఉన్నారంటూ హరీష్ రావు వ్యాఖ్య
● తిప్పికొట్టిన సీఎం ● అప్పులపై కాగ్ చెప్పింది నిజం కాదా- సీఎం
● ఆదాయం చూపించకుండా రుణాలను ఫోకస్ చేస్తారా : హరీష్ రావు



### వాస్తవాలు జనం ముందు ఉంచుతున్నా

● నిష్పక్షపాతంగా ఉండేది శ్వేతపత్రం ● ఎవరినో కించపరచడానికి కాదు
● మావన్నీ సమష్టి నిర్ణయాలు ● అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు లోపలి పేజీల్లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## భారత సంస్కృతిలో చేనేత ఒకటి

తెలంగాణ రాష్ట్రం మంచి చేనేత వస్త్రాలను అందిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంస



3లో

## 3 కొత్త న్యాయ చట్టాలకు లోక్‌సభ ఆమోదం

● 141 మంది ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ మధ్య ఆమోదం ● బ్రిటిష్ కాలం నాటి యాక్ట్‌ల స్థానంలో కొత్త చట్టాలు ● న్యాయం చేయడానికే కొత్త చట్టాలు ● హోమ్ శాఖ మంత్రి అమిత్ షా స్పష్టీకరణ

బుధవారం లోక్‌సభలో మూడు కీలక బిల్లులు ఆమోదం పొందాయి. భారత న్యాయ సంహిత, భారత నాగరిక సురక్ష సంహిత, భారత సాక్ష్య బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.



6లో

## దేశంలో కొవిడ్ ఉద్ధృతి



6లో

● కొత్తగా 341 మందికి వైరస్ పాజిటివ్ ● కేసుల పెరుగుదలతో కేంద్ర ఆరోగ్య శాఖ అప్రమత్తం
● రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఆరోగ్య శాఖ సమీక్ష
● ప్రతి 3 నెలలకు ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలి

# ఢిల్లీకి సీఎం

## పార్టీ, ప్రభుత్వ వ్యవహారాలపై చర్చ



3లో

● నామినేటెడ్ పదవులపై వివరణ ● లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం
● ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో భేటీ ● ఇక సంస్థాగత వ్యవహారాలపై దూకుడు
● రాజకీయ వ్యవహారాల కమిటీలో చర్చించి వివరాల వెల్లడి
● అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియ పరిశీలనలో ఉందని ప్రకటన
● ఢిల్లీలో పార్లమెంటు సభ్యులకు రేవంత్ రెడ్డి సీఎం విందు


## అంతా ఇంతే!





గత ప్రభుత్వం అప్పులు
ఈ ప్రభుత్వానికి తిప్పలు

## నిరాధార ఆరోపణలు చేయడం సబబు కాదు

● సాక్ష్యాలు ఉంటే తప్పకుండా శిక్షిస్తాం
● ప్రధాని మోదీ స్పష్టీకరణ
● ఇటువంటివి ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బ తీస్తాయని వ్యాఖ్య ● ఉగ్రవాది పన్నూ హత్య కుట్ర పన్నారని అమెరికా ఆరోపణ ● తొలిసారిగా స్పందించిన ప్రధాని



6లో



# జగన్‌కు మైండ్ బ్లాంక్ అయ్యే బ్లాక్ బస్టర్ బొమ్మ ఇది : నారా లోకేశ్

నెల్లిమర్ల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పోలిపల్లిలో ఏర్పాటు చేసిన యువగళం విజయోత్సవ సభలో ఉత్సాహభరితంగా ప్రసంగించారు. ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర...కొండంత అండ కోస్తాంధ్ర... రత్నాల సీమ రాయలసీమ... అందాల విశాఖ అందరి విశాఖ అంటూ ప్రసంగం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవనన్నకు... మీ అందరికి బాలయ్య, నా ఒక్కడికే ముద్దుల మామయ్య నందమూరి బాలకృష్ణ కి, టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు అందరికీ హృదయపూర్వక నమస్కారం అంటూ పేర్కొన్నారు. బొమ్మ బ్లాక్ బస్టర్ గురూ అంటూ యువగళం సక్సెస్ నేపథ్యంలో విజయ నినాదం చేశారు. ఏ బొమ్మ చూస్తే జగన్ కు దిమ్మదిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో, ఏ బొమ్మ చూస్తే జగన్ కు జ్వరం వస్తుందో, ఏ బొమ్మ చూస్తే తాడేపల్లి కొంపలో టీవీ పగులుతుందో... ఆ బొమ్మను నేడు మనమందరం చూస్తున్నాం అని లోకేశ్ వివరించారు. విజనరీ చంద్రబాబు, పవర్ ఫుల్ పవనన్న, మన సింహం బాలయ్య బాబు గారు ఇవాళ ఒకే ఫ్రేములో ఉన్నారు. బ్రదర్ ఒక్కసారి జూమ్ చేసి చూపించు...తాడేపల్లి కొంపలో ఉచ్చ పడాలి! ఇది యువగళం ముగింపు సభ కాదు... ఇది నవశకం. యుద్ధం మొదలైంది... తాడేపల్లి తలుపులు బద్దలు కొట్టే వరకు ఈ యుద్ధం ఆగదు...యువగళం... మన గళం... ప్రజాబలం అంటూ లోకేశ్ నినదించారు.

# పేదల తలరాత మార్చేందుకే విద్యా దీవెన

**● రూ. 8 లక్షల వార్షికాదాయం ఉన్న వారందరికీ జగనన్న విదేశీ విద్యా దీవెన ● అర్హులైన 390 మంది విద్యార్థులకు, రూ.41.60 కోట్ల 'జగనన్న విదేశీ విద్యాదీవెన ● పిల్లల ఉన్నత విద్య కోసం ఏ కుటుంబం అప్పుల పాలు కారాదన్నదే లక్ష్యం ● సివిల్స్ ప్రిలిమినరీలో అర్హత సాధించిన 95 మందికి లక్ష చొప్పున ఆర్థిక తోడ్పాటు ● గత ప్రభుత్వంలా మొక్కుబడి సాయం కాదు ● మన విద్యార్థులు పోటీ ప్రపంచంలో లీడర్స్‌గా ఎదిగేలా సాయం ● జగనన్న విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను విడుదల చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : జగనన్న విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక నిధులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం విడుదల చేశారు. అర్హులైన 390 మంది విద్యార్థులకు రూ. 41.59 కోట్లను సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమచేశారు. వీరిలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్‌లో క్వాలిఫై అయిన 95 మందికి లబ్ధి చేకూరనుంది. అదే విధంగా 95 మందిలో తిరిగి మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది లబ్ధి పొందనున్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. చదువుకునేందుకు పేద విద్యార్థులు ఇబ్బంది పడకూడదని అన్నారు. పిల్లల చదువుల భారం తల్లిదండ్రులపై పడొద్దని తెలిపారు. పేద విద్యార్థుల చదువులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని అన్నారు. విదేశాల్లో చదవాలనుకునే పేద విద్యార్థుల కల నెరవేర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు.పేద, మధ్యతరగతి, వెనుకబడిన కుటుంబాల విద్యార్థుల తలరాత మార్చేందుకే విదేశీ విద్యా దీవెన పథకమని సీఎం జగన్ పేర్కొన్నారు. విదేశీ విద్యాదీవెన కింద రాష్ట్రానికి చెందిన పలువురు విద్యార్థులు విదేశాల్లో టాప్ యూనివర్సిటీలో చదువుతున్నారని, వారందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే ప్రిలిమ్స్ పాసైతే లక్ష, మెయిన్స్‌కు క్వాలిఫై అయితే లక్షన్నర ఇస్తున్నామని తెలిపారు. రూ. 8 లక్షల వార్షికాదాయం ఉన్న వారందరికీ జగనన్న విదేశీ విద్యా దీవెన అందుతుందని చెప్పారు.




**జగనన్న తోడుగా ఉంటాడన్న భరోసా :** జగనన్న విదేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాల నిధులు విడుదల సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని జిల్లాల నుంచి పార్టిసిపేట్ చేస్తున్న కలెక్టర్లు, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, విదేశీ దీవెన పొందుతూ అక్కడ చదువుతూ వీసీల్లో పాల్గొంటున్న వారందరికీ అభినందనలు. రాష్ట్రంలో ఎవరికైనా కష్టపడి చదివితే మంచి యూనివర్సిటీల్లో సీటు వస్తే ఫీజులు ఎంతైనా మనం ఇబ్బంది పడాల్సిన పని లేదు, మన తల్లిదండ్రులకు, మనకు ఎటువంటి అప్పు చేయాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం తోడుగా ఉంటుంది. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లోగానీ, లేదా క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో గానీ టాప్ 50 కాలేజీల్లో 21 ఫ్యాకల్టీలు కవర్ చేస్తూ 350 కాలేజీలు, వీటిలో సీట్లు ఎవరికి వచ్చినా కూడా రాష్ట్రం నుంచి ఎంటైర్ ఫీజు చెల్లిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సంబంధించిన వారికి రూ.కోటీ 25 లక్షల దాకా, మిగిలిన వారికి రూ.కోటి దాకా తోడుగా నిలబడే కార్యక్రమం జరుగుతోంది. 51 మందికి కొత్తగా అడ్మిషన్లు వచ్చాయి. వారికి ఈ కార్యక్రమం ద్వారా ఫీజులు రూ. 9.5 కోట్లు ఇస్తున్నామన్నారు.

**మీరు మంచి చేయాలన్నదే మా తాపత్రయం :** విదేశాల్లో ఉన్నత విద్య కోసం ఇప్పటి దాకా చదువుతున్న 408 మంది పిల్లలకు, ఈ సీజన్ లో ఫీజులు చెల్లించాల్సిన 390 మందికి వాళ్ల ఫీజు కలుపుకుంటే రూ. 41.59 కోట్లు ఇస్తున్నాం. దాదాపుగా రూ. 107 కోట్లు 408 మంది పిల్లల కోసం ఈ పథకం పెట్టినప్పటి నుంచి ఖర్చు చేస్తున్నాం. ఈ పథకం ఎంత సంతృప్తినిస్తుందంటే ఇదొక యాస్పిరేషన్. మిమ్మల్ని చూసి మిగిలిన వాళ్లు స్ఫూర్తి పొంది, టాప్ కాలేజీలలో సీట్లు తెచ్చుకొని మీ తలరాతలు మారడానికి ఉపయోగపడాలన్నారు. ఎక్కడో ఒక చోట కెరీర్‌లో గొప్పగా ఎదిగిన తర్వాత ఈ తరహా సాయం రాష్ట్ర ప్రభుత్వం మీకు అందించిందో, అది ఎక్కడో ఒక చోట మన రాష్ట్రానికి కూడా కొంత కాంట్రిబ్యూషన్ ఇవ్వగలగాలి. మంచి సీఈవోలుగా పెద్ద పేరు తెచ్చుకుంటే రాష్ట్రాన్ని గుర్తు పెట్టుకొని మన పిల్లలకు మీరు మంచి చేయాలన్నదే మా తాపత్రయం, నా కోరిక. ఈ ఫీజులు ఆశ్చర్యకరం అనిపించేలా ఉన్నాయన్నారు.

**చేతులు దులుపుకున్న గత ప్రభుత్వం :** గతంలో ఇదే విదేశీ విద్యాదీవెనను గత ప్రభుత్వాలు కొద్దో గొప్పో చేయాలని ప్రారంభించాయి. కానీ ఇవాళ మనం చేస్తున్న విదేశీ విద్యాదీవెన కార్యక్రమం గత ప్రభుత్వ హయాంలో ఒక మోసంగా మిగిలిపోయింది. ఒకవైపు ఫీజులు రూ. 70 లక్షలు, రూ. 60లక్షలు, రూ. 50లక్షలు కనిపిస్తుంటే రూ. 10 లక్షలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఇలా చేయడం వల్ల ఏ ఒక్కరికీ మంచి జరగదు. అప్పులు పాలయ్యే పరిస్థితి ఎప్పటికీ మారదు. ఎప్పటికీ బ్రతుకులు మారవు. ఏదో చేశామంటే చేశామన్న పరిస్థితి. దాన్ని కూడా సక్రమంగా మనసు పెట్టి చేయలేదు. చిత్తశుద్ధి లేదు. దాదావుగా 3,326 మందికి 201617 సంవత్సరానికి సంబంధించి రూ. 318 కోట్ల బకాయిలుగా వదిలేశారు. యూనివర్సిటీలకు సంబంధించిన కాలేజీల్లోనూ పారదర్శకత లేదు. ఎల్లయ్య, పుల్లయ్య కాలేజీల్లో సీట్లు వచ్చినా, రికమెండేషన్‌లు పెట్టుకుని కొంతమంది మాత్రమే అర్హత పొందేవారు. ఇవన్నీ ఇప్పుడు మార్పుచేశామన్నారు.

**అర్హతే ప్రామాణికంగా ఎంపిక :** అర్హత మాత్రమే ప్రామాణికంగా తీసుకున్నాం. సిఫార్సులు, రాజకీయ జోక్యం, అవినీతి, లంచాలు లేవు. ఎవరికైనా 21 ఫ్యాకల్టీలలో, టాప్ 50 కాలేజీలలో ఎవరికి సీటు వచ్చినా రూ. 1.25 కోట్లు వరకు గరిష్టంగా పరిమితిపెట్టాం. మన పిల్లలు పోటీ ప్రపంచంలో ఎదగాలని ఇవన్నీ చేస్తున్నాం. మన పిల్లలు పోటీ ప్రపంచంలో లీడర్లుగా ఎదగాలి, రాష్ట్రానికి ఏదో ఒక రోజు, ఎప్పుడో ఒక రోజు మంచి చేసే అవకాశం, పరిస్థితి రావాలి. మీ కథనాలు స్ఫూర్తిగా నిలవాలని మనసారా కోరుకుంటున్నానని చెబుతూ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని సీఎం తన ప్రసంగం ముగించారు.

## ఉచిత ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



వెలగపూడి, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఉచిత ఇసుక కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఉచిత ఇసుక విధానం వల్ల రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందనే ఆరోపణలతో చంద్రబాబుపై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి ముందస్తు బెయిల్ కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై సీఐడీ, చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలు ముగిశాయి. చంద్రబాబు తరవున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, సీఐడీ తరఫున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో పిటిషన్‌పై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది.

## టీడీపీ, జనసేన కలిశాయి వైసీపీకి దబిడిదిబిడే : అచ్చెన్నాయుడు



విజయనగరం, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి :విజయనగరం జిల్లా పోలిపల్లిలో టీడీపీ ఏర్పాటు చేసిన యువగళం నవశకం సభలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరావు అచ్చెన్నాయుడు ప్రసంగించారు. టీడీపీ, జనసేన పార్టీలు కలిశాయని, ఇక వైసీపీకి దబిడిదిబిడేనని అన్నారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కలుస్తారని వైసీపీ సైకోలు ఊహించలేదని తెలిపారు. కానీ, మూర్ఖుడు జగన్మోహన్ రెడ్డిని గద్దె దించడానికి టీడీపీ, జనసేన ఏకం కావాల్సిన చారిత్రాత్మక అవసరం ఏర్పడిందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు పైసా అవినీతి చేయకపోయినా జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైల్లో ఉంచాడు. ప్రజలకు సుపరిపాలన దక్కనివ్వకూడదని సైకో జగన్ అనేక డ్రామాలాడుతున్నారు. రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన రాకుండా అడ్డుకోవడం జగన్మోహన్ రెడ్డి తరం కాదు. టీడీపీ, జనసేనలో బలహీన వర్గాల వారు నాయకులుగా పనిచేస్తున్నారు... వైసీపీలో బానిసలుగా పనిచేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపికి డిపాజిట్లు కూడా రావు. వచ్చే ఎన్నికల్లో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి. కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీ మధ్య చిచ్చు పెట్టడానికి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తాడు. మనం అప్రమత్తంగా ఉండాలి.

# సైకో జగన్ పాలనలో తొలిసారి దండయాత్రలు చూశా

**● కురుక్షేత్ర యుద్ధంలో వైసీపీ ఓటమి ఖాయం ● అగ్రవర్ణాల పేదలను ఆర్థికంగా ఆదుకుంటాం ● బీసీల కోసం రక్షణ చట్టం తీసుకువస్తాం ● వైసీపీ నేతల కబ్జాలో ఉత్తరాంధ్ర పూర్తిగా నలిగిపోతోంది ● టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు**



విజయనగరం, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : దేశంలో ఎక్కడా పాదయాత్రపై దండయాత్ర చేసిన సందర్భాలు లేవని, తొలిసారి సైకో జగన్ పాలనలో దండయాత్రలు చూశానంటూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పోలిపల్లి వద్ద జరిగిన యువగళం- నవశకం సభలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా పాదయాత్రపై దండయాత్ర చేసిన సందర్భాలు లేవు. తొలిసారి సైకో జగన్ పాలనలో దండయాత్రలు చూశా. పోలీసులను అడ్డంపెట్టుకుని ఇబ్బందులు పెట్టారు. వడ్డీతో సహా చెల్లించే బాధ్యత తీసుకుంటాం. యువగళం జనగళంగా మారి ప్రజాగర్జనకు నాంది పలికింది. ఏపీకి వచ్చిన పరిశ్రమలను తరిమికొట్టారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరకని పరిస్థితి ఉంది. యువతకు టీడీపీ- జనసేన అండగా ఉంటాయి. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటాం. మాకు రాజకీయ వ్యతిరేకత తప్ప వ్యక్తిగత వ్యతిరేకత ఉండదు. వైసీపీ నేతల కబ్జాలో ఉత్తరాంధ్ర పూర్తిగా నలిగిపోతోంది. వైసీపీ పాలనలో కంపెనీలన్నీ పారిపోయే పరిస్థితి. ఉత్తరాంధ్రలో అభివృద్ధి ఆగింది.. కబ్జాలు పెరిగాయి. వైసీపీ నేతలు మెడపై కత్తిపెట్టి ఆస్తులు రాయించుకుంటున్నారని ఆరోపించారు. గతంలో విశాఖ ఆర్థిక రాజధానిగా ఉండేది. ప్రస్తుతం విశాఖ గంజాయికి రాజధానిగా మారింది. రాష్ట్రంలో విధ్వంస పాలనకు జగన్ నాంది పలికారు. ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లింది. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్‌గా మారాలి. అమరావతిని సర్వనాశనం చేసి మూడు ముక్కలాట ఆడారు. రుషికొండను బోడిగుండుగా మార్చారు. సీఎం విల్లా కోసం రూ. 500 కోట్లు ఖర్చుపెట్టారు. త్వరలో ఉమ్మడి మేనిఫెస్టో తయారు చేస్తాం. అమరావతి, తిరుపతిలో సభలు నిర్వహిస్తాం. అమరావతి లేదా తిరుపతి సభలో మేనిఫెస్టో ప్రకటిస్తాం. ఇప్పటికే మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చేపట్టాం. 20 లక్షల మందికి ఉపాధి కల్పన బాధ్యత తీసుకుంటాం. నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేల భృతి అందిస్తాం. అన్నదాత కార్యక్రమం ద్వారా రైతులకు ఆర్థికసాయం. బీసీల కోసం రక్షణ చట్టం తీసుకువస్తాం. అగ్రవర్ణాల పేదలను ఆర్థికంగా ఆదుకుంటాం. కురుక్షేత్ర యుద్ధంలో వైసీపీ ఓటమి ఖాయం. చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## మార్చాల్సింది సీఎం జగన్‌ని



విజయనగరం, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : మార్పు తీసుకొస్తాం.. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపిస్తాం.. అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజవకర్గం పోలిపల్లిలో నిర్వహించిన యువగళం-నవశకం సభలో పవన్ కల్యాణ్ పాల్గొని ప్రసంగించారు.

**జగన్ మాదిరి బుగ్గలు నిమిరే యాత్ర కాదు :** యువగళం పాదయాత్ర.. జగన్ మాదిరిగా బుగ్గలు నిమిరే యాత్ర కాదు. ప్రజల బాధలు తెలుసుకున్న పాదయాత్ర. ఇలాంటి పాదయాత్రల వల్ల చాలా అనుభవాలు ఎదురవుతాయి. ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవచ్చు. నాకు రాని అవకాశాన్ని లోకేశ్ దిగ్విజయంగా పూర్తి చేయడం ఆనందంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి భారత దేశానికి చాలా కీలకం. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి అంటే పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే. భారతదేశానికే స్ఫూర్తినిచ్చిన నేల ఇది. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు గతంలో ఏపీకి రావాలని ఉవ్విళ్లూరేవాళ్లు. ఏపీ ఒక మోడల్ స్టేట్ అని అక్కడికి వెళ్లాలని చెప్పేవారు. కానీ, ఇప్పుడు.. ఏపీకి ఎందుకు వెళ్లకూడదో చెబుతున్నారు. చంద్రబాబును జైల్లో పెట్టినప్పుడు చాలా బాధ కలిగింది. ఏదో ఆశించి చంద్రబాబుకు మద్దతివ్వలేదు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు నావంతు సాయంగా ఉండాలనే మద్దతిచ్చానన్నారు.

## మీరు ముందడుగు వేయండి మేం చూసుకుంటాం



విజయనగరం, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : నవశకం బహిరంగసభలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రసంగించారు. నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర అన్ని వర్గాల ప్రజలమధ్య విజయవంతంగా కొనసాగిందని తెలిపారు. ఇది యువగళం పాదయాత్ర ముగింపు సభ కాదు... వైసీపీ అంతిమ యాత్రకు ఆరంభ సభ అని అభివర్ణించారు. రాష్ట్ర యువత వైసీపీ పాలనలో తమకు జరిగిన అన్యాయం, ఇబ్బందులను గుర్తుపెట్టుకోవాలని అన్నారు. 1982లో ఎన్టీఆర్ ఇచ్చిన పిలువునకు కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా విశేష స్పందన వచ్చిందని తెలిపారు. అదేవిధంగా నేడు యువగళం పాదయాత్రకు అంతటి విశేష స్పందన వచ్చిందని బాలకృష్ణ చెప్పారు. లోకేశ్ పై ఈగ వాలకుండా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు కాపాడుకుంటూ వచ్చారు... యువనేతకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు తెలువుకుంటున్నాను అని వెల్లడించారు. పవన్ కళ్యాణ్ తన జీవితాన్ని సినిమాకే కాకుండా ప్రజాసమస్యలపై పోరాటానికి అధికంగా కేటాయిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలోని అనేక సమస్యలపై పవన్ తిరుగులేని పోరాటం చేశారని కితాబిచ్చారు. చంద్రబాబు తన విజన్ తో ఐటీ, డ్వాక్రాను తీసుకొచ్చారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను చంద్రబాబు కొనసాగించి పేదలకు అండగా నిలిచారు. ప్రపంచదేశాలకు చంద్రబాబు తన విజన్ ను పరిచయం చేశాడు.

# లోకేశ్ గురించి పవన్ కల్యాణ్ ఏమన్నారో చెప్పిన నాదెండ్ల

**● పోలిపల్లిలో యువగళం విజయోత్సవ సభ ● హాజరైన పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ● నారా లోకేశ్‌పై నాదెండ్ల అభినందనల వర్షం**



విజయనగరం, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి :టీడీపీ యువగళం నవశకం సభలో జనసేన పార్టీ అగ్రనేత నాదెండ్ల మనోహర్ ప్రసంగిస్తూ ఆసక్తికర అంశం వెల్లడించారు. నారా లోకేశ్ టీడీపీ పార్టీ కోసం ఓ కార్యకర్తలా బలంగా నిలబడ్డారని, ఇది నారా లోకేశ్ ను హైలైట్ చేయాల్సిన సభ అని పవన్ కల్యాణ్ చెప్పినట్టు నాదెండ్ల తెలిపారు.

ఈ సభ కోసం మాకు మొట్టమొదట ఆహ్వానం వచ్చినప్పుడు పవన్ కల్యాణ్ గారి అభిప్రాయం ఎలా ఉందంటే... లోకేశ్ గారి నాయకత్వాన్ని పెంచాలి, ఈ సభలో నారా లోకేశ్ ముఖ్య అతిథిలా ఉంటేనే సభకు తగిన గౌరవం దక్కుతుంది, ఆ సభకు మనం వెళ్లడం వల్ల ఆ ఉద్దేశానికి భంగం కలుగుతుంది అని పవన్ అభిప్రాయపడ్డారు. ఇదే విషయాన్ని నేను లోకేశ్ గారికి తెలియజేశాను. అయితే, నారా లోకేశ్ స్పందించే మనస్తత్వం చూశాక పవన్ కల్యాణ్ ఎంతో ముగ్ధులయ్యారు. లోకేశ్ గారు అన్న మాట ఏంటంటే... నా పాదయాత్ర ముగింపు సందర్భంగా చేస్తున్న సభ కాదు ఇది. టీడీపీ, జనసేన కలిసి ఓ అద్భుత విజయం సాధించేందుకు నాందిగా ఏర్పాటు చేస్తున్న సభ అని చెప్పారు. ఇలాంటి సభకు పవన్ కల్యాణ్ గారు కచ్చితంగా రావాలి... పవన్ కల్యాణ్ గారు ముందుండి నడిచేలా అవసరమైతే నేనొక అడుగు వెనక్కి వేస్తాను అని లోకేశ్ గారు చెప్పారు. ఆ రోజు లోకేశ్ గారు వెలువరించిన నిర్ణయాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అంటూ నాదెండ్ల కొనియాడారు. 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేసిన లోకేశ్ కు ప్రత్యేక అభినందనలు తెలువుతున్నట్టు నాదెండ్ల పేర్కొన్నారు.




# అల్లూరి జిల్లాలో సీఎం జగన్ పర్యటన

అమరావతి, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 21న (గురువారం) అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో పర్యటించనున్నారు. 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందజేసి, అనంతరం జరిగే బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి చింతపల్లి మండలం చౌడుపల్లి చేరుకుంటారు. అక్కడి నుంచి చింతపల్లి చేరుకుని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో మాట్లాడి ట్యాబ్‌లు అందజేయనున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ. 620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. దాదావు రూ. 17,500కు పైగా మార్కెట్ విలువ గల ట్యాబ్ దాదావు రూ. 15,500 విలువ గల బైజూస్ కంటెంట్ తో కలిపి ప్రతి 8వ తరగతి విద్యార్థికి రూ. 33,000 లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం అందిస్తున్న 4,34,185 ట్యాబులతో కలిపి ఇప్పటివరకు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, బోధిస్తున్న ఉపాధ్యాయులకు రూ. 1.305.74 కోట్లవ్యయంతో 9,52,925 ట్యాబులు అందచేస్తున్నారు. 8వ తరగతి విద్యార్థులు పై తరగతులకు వెళ్లినప్పుడు కూడా ఉపయోగపడేలా 8వ తరగతితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్ లు అందజేత. ఇప్పుడు అందించే ట్యాబ్ లలో 11,12 తరగతుల కంటెంట్ కూడా లోడ్ చేసేలా ట్యాబ్ మెమరీ కార్డ్ సామర్థ్యం 256 కి పెంచి మరీ అందిస్తున్నారు. 34.3 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి : ఉచిత ట్యాబ్ లలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, ఇంగ్లీష్, టోఫెల్ ప్రిపరేషన్లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా అన్ని ట్యాబ్ ల్లో జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బాట్ (డౌట్ క్లియరెన్స్ బాట్) అప్లికేషన్, మన పిల్లలు సులభంగా విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి పొందేందుకు వీలుగా డ్యులింగో ఇన్ స్టాల్ చేయబడింది. ఆన్లైన్ తో పాటు ఆఫ్లైన్లో కూడా పని చేసేలా ఏర్పాటు. 4 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి ఉచితంగా అందిస్తున్న రూ. 15,500 విలువైన బైజూస్ కంటెంట్ ఇక 11, 12వ తరగతులకు కూడా. తద్వారా 34.3 లక్షల మంది విద్యార్థులకు కంటెంట్ రూపేణా లబ్ధి కలగనుంది.

## గ్యాస్ పథకం భారం 3000 కోట్లు

● ప్రాథమిక అంచనాకు వచ్చిన సర్కారు ● విధివిధానాలపై లోతుగా కసరత్తు
● మహాలక్ష్మి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మహాలక్ష్మీ పథకంలో భాగంగా రూ.500లకే సిలిండర్ ఇచ్చే పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల నుంచే అమల్లోకి తీసుకురావాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఖజానాపై దాదావు 3 వేల కోట్ల రూపాయల అదనవు భారం పడుతుందనే ప్రాథమిక అంచనాకు వచ్చారు. గ్యాస్ సిలిండర్ల ఖర్చులకు సంబంధించి ఇప్పటికే అధికార యంత్రం ప్రభుత్వానికి ప్రాథమికంగా ఒక నివేదికను సమర్పించడం జరిగింది. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 28న ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించాలని యోచిస్తోంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృపిషి చేస్తోంది. అందులో భాగంగా ముందుగా ఆరు గ్యారెంటీలపై దృష్టి సారిస్తోంది. ఇప్పటికే మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఉన్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయడం ప్రారంభించింది. అలాగే మరో హామీ అయిన ఆరోగ్య శ్రీ ఆరోగ్య బీమా పరిమితిని రూ.10 లక్షలకు పెంచింది. ఇప్పుడు మరో పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని భావిస్తోంది. అదే రూ.500కే గ్యాస్ సిలిండర్ కు సంబంధించి తర్వాత ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ ప్రజలు ఈ పథకం అమల్లోకి ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తున్నారు. అయితే దీనికి కూడా ముహూర్తం ఖరారైనట్టుగా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవం జరువుకునే డిసెంబర్ 28వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని కోసం విధి విధానాలు ఖరారు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే పౌర సరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టుగా తెలుస్తోంది. దీంతో ఈ పథకానికి అర్హులు ఎవరు ? వారిని ఏ ప్రతిపాదికన గుర్తించాలి ? మహిళలకే ఇవ్వాలా? లేక ఎవరి పేరు మీద కనెక్షన్ ఉన్నా ఇవ్వాలా ? కుటుంబ ప్రతిపాదికన ఇవ్వాలా లేక కుటుంబంలో ఎన్ని కనెక్షన్లు ఉన్నా ఇవ్వాలా ? అనే అంశాలపై కసరత్తు చేస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎల్పీజీ కనెక్షన్లు ఎన్ని ? ప్రభుత్వం రూ.500 కే సిలిండర్ పథకాన్ని అమల్లోకి తీసుకొస్తే రాష్ట్ర ఖజానాపై పడే భారం ఎంత అనే అంశాలపై కూడా అధికారులు కూలంకషంగా కసరత్తు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1 కోటి 20 లక్షల ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని అధికార లెక్కలు చెబుతున్నాయి. ఇందులో నెలకు 60 లక్షల సిలిండర్లు రీఫిల్ అవుతున్నాయి. అయితే రూ.500 కే గ్యాస్ కే సిలిండర్ అందజేస్తే.. దాదావు రాష్ట్ర ఖజానాపై రూ.3వేల కోట్లకు పైగా భారం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అప్పుల కుప్ప



## తెలంగాణ అప్పులు రూ 6,71,757 కోట్లు

● రోజువారి ఖర్చులకు సైతం కటకట ● వాస్తవ వ్యయానికి 20 శాతం అంతరం ● బడ్జెటేతర రుణాల పెరుగుదలపై ఆందోళన ● గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందన్న పాలకపక్షం ● రాజకీయ కోణంలో విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తిన విపక్షం ● రాష్ట్రం ఏర్పాటు సమయానికి అప్పులు రూ.72,658 కోట్లు ● పదేళ్లలో సంవత్సరానికి 24.5 శాతం చొప్పున పెరిగింది ● ఆదాయం రాబడిలో రుణాల చెల్లింపులు 34 శాతం, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు 35 శాతం ● రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో శ్వేత పత్రం విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. తెలంగాణలో ఆర్థిక పరిస్థితుల పై అధికారంలోకి వచ్చిన సమయం నుంచి కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక స్థితి గతులను ప్రజల ముందు ఉంచాలని నిర్ణయించారు. అందులో భాగంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాసన సభలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం శ్వేత పత్రం విడుదల చేశారు. రోజువారీ ఖర్చులకు కూడా అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పదేళ్లలో రాష్ట్రం దివాలా తీసిందన్నారు.తెలంగాణలో ఆర్థిక నిర్వహణ కొత్త ప్రభుత్వానికి సమస్యగా మారుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారంటీల అమలు ఇప్పుడు ప్రభుత్వం ముందు ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇదే సమయంలో రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక పరిస్థితులు ఆందోళన కరంగా ఉన్నాయి. ప్రభుత్వం తాజాగా అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేత పత్రంలో కీలక అంశాలను వెల్లడించింది. తెలంగాణ బడ్జెట్కు వాస్తవ వ్యయానికి 20 శాతం అంతరం ఉందని ఆర్థిక మంత్రి భట్టి చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ బడ్జెట్ అంచనాలకు వాస్తవ వ్యయాల మధ్య భారీ తేడా ఉందని వివరించారు. రాష్ట్రం ఏర్పాటు సమయంలో 2014- 15 లో అప్పు 72,658 కోట్లు కాగా,ఇప్పుడు రూ 6, 71, 757 కోట్లకు అప్పు పెరిగిందని ప్రకటించారు.అది పదేళ్లలో ఖర్చు చేసిన నిధులకు అనుగుణంగా ఆస్తులు సృష్టించలేదని ప్రభుత్వం శ్వేత పత్రంలో స్పష్టం చేసింది. రుణాలకు వడ్డీ చెల్లింపుల భారం రెవెన్యూ రాబడిలో 34 శాతానికి పెరిగిందని భట్టి చెప్పారు. రెవెన్యూ రాబడిలో మరో 35 శాతం ఉద్యోగుల జీతాలు పెన్షన్లకు వెళ్ళిందని వివరించారు. దీంతో పేద వర్గాల సంక్షేమ కార్యక్రమాలకు ఆర్థిక వెసులుబాటు తగ్గిందని చెప్పుకొచ్చారు. 2014లో 100 రోజులకు సరిపడా బ్యాలెన్స్ ఉండేదని,ప్రస్తుత పరిస్థితి పది రోజులకు తగ్గిందని చెప్పారు. విద్య వైద్య రంగాలకు సరైన నిధులు ఖర్చు చేయలేకపోయిందన్నారు. రోజువారి ఖర్చులకు కూడా ఆర్బీఐ పై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చిందని భట్టి ఆందోళన వ్యక్తం చేశారు.బడ్జెటేతర రుణాలు పెరగడమే ఈ పరిస్థితికి కారణంగా విశ్లేషించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నామని స్పష్టం చేసారు. అందుకే ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని చెప్పుకొచ్చారు. ఇక..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో గ్యాంరటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ దీనికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి పరిగణలోకి తీసుకోకుండా హామీలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పుడు ఇదే రేవంత్ కు అసలైన సవాల్ గా మారుతోంది. దీంతో ఇప్పుడు గ్యారంటీల అమలు,సాధారణ పాలనా వ్యవహారాలను రేవంత్ ఎలా అధిమగిస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.వాస్తవానికి రాష్ట్ర అసెంబ్లీలో 42 పేజీల శ్వేతపత్రం విడు దల చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై స్వల్పకాలిక చర్చను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. అయితే శ్వేతపత్రంపై అవగాహన కోసం అధ్యయనం చేసేందుకు కనీసం సమయం ఉండాల్సిన అవసరం ఉందని భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం, సీపీఐ సభ్యులు కనీసం అరగంట పాటైనా అధ్యయనం కోసం సమయం ఇవ్వాలని కోరారు. దీంతో సభను అరగంట పాటు వాయిదా వేశారు. 2014-22 మధ్య సగటున 24.5 శాతం అప్పులు పెరిగినట్టుగా ప్రభుత్వం వివరించింది. 2023-24 అంచనాల ప్రకారం రాష్ట్ర రుణం రూ. 3,89,673 కోట్లుందని పెరిగింది. 2015-16 లో రుణ, జీఎస్డీపీ 15.7 శాతంతో దేశంలోనే అత్యల్పంగా ఉందని ప్రభుత్వం తెలిపింది. 2014-23 మధ్య బడ్జెట్ కేటాయింపుల్లో వాస్తవ వ్యయం 82.3 శాతమే ఉందని ప్రభుత్వం పేర్కొంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 రెట్లు రుణ భారం పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. రెవిన్యూ రాబడిలో 34 శాతానికి రుణ చెల్లింపుల భారం పెరిగిందని ప్రభుత్వం వివరించింది.రెవిన్యూ రాబడిలో ఉద్యోగుల జీతాలకు 35 శాతం వ్యయం పెరిగిందని తెలిపింది. 2014లో మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ 2022 నాటికి అప్పుల రాష్ట్రంగా మారిందని ప్రభుత్వం తెలిపింది.బడ్జెటేతర రుణాలు పేరుకుపోయి అప్పుల ఊబిలో తెలంగాణ కూరుకుపోయిందని ప్రభుత్వం వివరించింది. ఆర్థిక సవాళ్లను బాధ్యతాయుతంగా అధిగమిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 7వ తేదీన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అన్ని శాఖల నుండి శ్వేత పత్రం విడుదల చేయాలని ఆదేశించింది. దీంతో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వివరించాలనే ఉద్దేశ్యంతో శ్వేత పత్రం విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

## వాస్తవాలు జనం ముందు ఉంచుతున్నా

● నిష్పక్షపాతంగా ఉండేది శ్వేతపత్రం
● ఎవరినో కించపరచడానికి కాదు
● మావన్నీ సమష్టి నిర్ణయాలు
● అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : పదేళ్లలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజల ముందు పెట్టామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశంతోనే శ్వేతపత్రం విడుదల చేసాం అని వివరించారు. బుధవారం సాయంత్రం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమం అందించి దేశంలోనే తెలంగాణను బలమైన రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యమని,ఆదాయం, అవసరాలకు సంబంధించి రిజర్వు బ్యాంకు వద్ద నుంచి వివరాలు తీసుకున్నామన్నారు. బీఆర్ఎస్ కు అధికారం అప్పగించే నాటికి రిజర్వ్ బ్యాంకు వద్ద మన నిధుల నిల్వలు సగటున 303 రోజులు ఉండేవని,బీఆరెస్ అధికారంలోకి వచ్చాక సగటున ఇందులో సగం రోజులు కూడా లేవు అని పేర్కొన్నారు.రోజూ అప్పు కావాలని వాళ్ల దగ్గర నిలబడాల్సిన పరిస్థితి ఉన్నదని,కొన్ని వాస్తవాలు కఠోరమైనవని,శ్వేత పత్రం ఎవరినో కించపరచడానికి, అవమానించడానికి కాదు అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మేం ప్రకటించిన గ్యారంటీలను ఎగ్గొట్టడానికి కాదు.వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించేందుకే ఈ శ్వేతపత్రం. ఆర్థిక శాఖ కార్యదర్శి సంతకం పెట్టి ఇచ్చిందే ఈ నివేదిక. మీకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించుకోండి.రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధానిని కలిసేందుకు కిషన్ రెడ్డికి నేను ఫోన్ చేశా.స్వార్ధ రాజకీయాల కోసం కాకుండా ప్రజల కోసం మేం ఆలోచిస్తున్నాం.బీఆరెస్ వారి కుటుంబ తగాదాలను సభలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. మా ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవు.మా ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయానికి ముందు అఖిలపక్షం సలహాలు, సూచనలు తీసుకుంటాం అని ముఖ్యమంత్రి సభలో తెలిపారు.


**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

సర్కిల్-2, ఉప్పల్, టెండర్ ప్రకటన

**నిట్ నెం.17/E/HD/UPL/GHMC/2023-24,** **తేది: 20-12-2023**

**పని పేరు:** 1 పని కోసం "(6) నెలల వ్యవధిలో అంటే 01.10.2023 నుండి 31.03.2024 వరకు ఎల్‌బి నగర్ జోన్‌లోని సరస్సుల కోసం యాంటీ లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్ల కోసం డ్రోన్‌లుగా పిలవబడే మానవరహిత ఏరియల్ వాహనాలు." **అంచనా వ్యయం: 11.77 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 28-12-2023 మ॥ 12.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ ఎల్ నాగేందర్, EE ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఉప్పల్ డివిజన్ నెం. 2, GHMC,తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఉప్పల్ సర్కిల్-2, GHMC

DIPR.RO.No.8857-PP/CL/Advt/1/2023-24 , Dt : 20-12-2023


## ఢిల్లీలో సీఎం పార్టీ, ప్రభుత్వ వ్యవహారాలపై చర్చ

● నామినేటెడ్ పదవులపై వివరణ ● లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం ● ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌తో భేటీ ● ఇక సంస్థాగత వ్యవహారాలపై దూకుడు ● రాజకీయ వ్యవహారాల కమిటీలో చర్చించి వివరాల వెల్లడి ● అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియ పరిశీలనలో ఉందని ప్రకటన ● ఢిల్లీలో పార్లమెంటు సభ్యులకు రేవంత్ రెడ్డి సీఎం విందు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజీగా గడిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్తో భేటీ అయ్యారు. నామినేటెడ్ పోస్టుల భర్తీతోపాటు రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను చర్చించారు. పార్టీ సమస్త గత వ్యవహారాలపై లోతుగా చర్చించడం జరిగింది. అదేవిధంగా ఆరు గ్యారెంటీ ల ను కచ్చితంగా అమలు చేయాలని హై కమాండ్ నిర్దేశించడం జరిగింది. మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసిన అనంతరం నిర్వహించిన కార్యకలాపాలను ముఖ్యమంత్రి వివరించారు. ఇకనుంచి దూకుడుగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను రాష్ట్ర ప్రజలకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా వివరించారు. ఈ క్రమంలోనే అసెంబ్లీలో శ్వేతపత్రాలు విడుదల చేసిన విషయాన్ని కూడా రేవంత్ రెడ్డి అధిష్టానం పెద్దలకు వివరించారు. తద్వారా ఆర్థిక పరిస్థితిపై మరియు అప్పులకు సంబంధించి రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నామని వివరించారు. అనంతరం తనతో నాలు గున్నర సంవత్సరాలు లోక్ సభలో కలిసివున్న ఎంపీలకు విందును ఏర్పాటు చేశారు. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీలు కూడా హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ నుంచి గల్లా జయదేవ్, వైసీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయలు, వేంరెడ్డి ప్రభాకరరెడ్డి, అయోధ్య రామిరెడ్డి, బీద మస్తాన్రావు, వల్లభనేని బాలశౌరి, ఎస్.నిరంజన్రెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, వంగా గీత, పోచ బ్రహ్మానందరెడ్డి, గోరంట్ల మాధవ్, ఆదాల ప్రభాకరరెడ్డి, చింతా అనూరాధ, బీశెట్టి వెంకటసత్యవతితోపాటు ఆ పార్టీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మాణికం ఠాగూర్, కార్తీ చిదంబరం, రవ్నీత్ సింగ్ బిట్టూ, శశి థరూర్, గౌరవ్ గొగొయ్, దీపేందర్ హుడా, హిబి ఇడెన్ హాజరయ్యారు. భారతీయ జనతాపార్టీ నుంచి సీఎం రమేశ్, టీఎంసీకి చెందిన సౌగత్ రాయ్, ఎన్సీపీకి చెందిన ప్రఫుల్ పటేల్, డీఎంకేకు చెందిన కళానిధి, బీఎస్పీకి చెందిన డానిష్ అలీ, రితేశ్ పాండే తదితరలు ఈ విందుకు వచ్చారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా కొత్త తెలంగాణ భవన్ ను నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్, ఏపీ భవన్ కు సంబంధించి, రెండు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజన పై ఆయన దృష్టిసారించారు. తెలంగాణ ప్రభుత్వం తరవున ఢిల్లీలో మరికొన్ని అదనవు సౌకర్యాలను కూడా తీసుకురాబోతున్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు వెల్లడించాయి. గాంధీభవన్లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం వివరాలను కూడా ఈ సందర్భంగా ఏఐసీసీకి ముఖ్యమంత్రి అందజేశారు. అనేక అంశాలను ఈ సమావేశంలో వివులంగా చర్చించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. అన్ని సీట్లు గెలవాలని ఉద్దేశంతో ఇప్పటినుంచే కసరత్తు ముమ్మరమైందని అన్నారు.


**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
Repco Home Finance
**ఒంగోలు బ్రాంచ్ : ఇం. నెం. 37-1-167, 2వ అంతస్తు, ఎఆర్ఎన్ కాంప్లెక్స్, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523 002**

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్థి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాల వినియోగంలో రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి కింద సంతకం చేయబడినవారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (అమలు)లోని 9వ నిబంధనతో చదువబడిన రూల్స్, 2002 ప్రకారం **రుణగ్రహీత: శ్రీమతి దాసరి వెంకట అనంత లక్ష్మి** W/o దాసరి వెంకట రమణ, డో నం: 3-26, ఇసుకవాగు సెంటర్, శివాలయం దగ్గర, చీమకుర్తి - 523 226ని పిలుస్తూ **19-08-2023** తేదీన **డిమాండ్ నోటీసు** జారీ చేసింది. **అలాగే ఇక్కడ:** ఫ్లాట్ నెం. G-2, గ్రౌండ్ ఫ్లోర్, వాసవి కన్స్ట్రక్షన్స్, డోర్ నెం.2-58, శ్రీ సాయి టవర్స్ అపార్ట్‌మెంట్స్, చీమకుర్తి మండల్ ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రకాశం AP 523226 **ఇంకా ఇక్కడ:** M/s **అనంత లక్ష్మి గ్రానైట్,** యల్లయ్య నగర్, బుదవాడ, చిమకుర్తి, ప్రకాశం జిల్లా. ఒంగోలు. పి.సి. 523226. **సహ రుణగ్రహీత: శ్రీ దాసరి. వెంకట రమణ,** S/o, సుబ్బా రావు, డో. నం: 3-26, ఇసుకవాగు సెంటర్, శివాలయం దగ్గర, చీమకుర్తి - 523 226. **ఇంకా ఇక్కడ:** ఫ్లాట్ నెం. G-2, గ్రౌండ్ ఫ్లోర్, వాసవి కన్స్ట్రక్షన్స్, డోర్ నం.2-58 , శ్రీ సాయి టవర్స్ అపార్ట్‌మెంట్స్, చీమకుర్తి మండల్ ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రకాశం AP - 523226. **హామీదారు: శ్రీ N. వెంకట రెడ్డి,** S/o. ఎన్. నరసారెడ్డి డో. నెం. 3-1, బక్కిరెడ్డి పాలెం (విల్), దేవరపాలెం (పి.0), చీమకుర్తి (ఎండి), ప్రకాశం జిల్లా - 523 226. నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని రుణ **ఖాతా సంబర్ 1661870000110** ద్వారా **రూ.47,70,494/- 17-08-2023** నుండి తదుపరి వడ్డీతో పాటు మరియు పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు ఇతర ఖర్చులు తిరిగి చెల్లించాలని నోటీసు ఇవ్వడమైనది.

**రుణగ్రహీత, సహ-రుణగ్రహీత** మరియు హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైతే, దిగువ సంతకం చేసినవారు ఇక్కడ వివరించిన అధికారాలను ఉపయోగించి ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. **డిసెంబరు 16, 2023**న ఈ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి ప్రదానం చేయబడింది. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు ఒంగోలులోని **డోర్ నంబర్ 37-1-167, 2వ అంతస్తు,** ARN **కాంప్లెక్స్, కర్నూలు రోడ్, ఒంగోలు -523 002లో ఉన్న రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు** సంబంధించినవి. **లోన్ అకౌంట్ నంబర్ 1661870000110** ద్వారా **రూ.49,83,993/-** మొత్తానికి **16-12-2023** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)కి మేము మీ దృష్టిని ఆకర్షిస్తున్నాము, దాని ప్రకారం, సురక్షితమైన రుణదాత యొక్క బకాయిలు అన్ని ఖర్చులతో కలిపి ఉంటే, సురక్షిత ఆస్తిని బదిలీ చేయడానికి లేదా విక్రయించడానికి తదుపరి చర్యలు తీసుకోబడవు. సురక్షిత రుణదాత ద్వారా విధించబడే ఛార్జీలు మరియు ఖర్చులు మీరు సురక్షిత ఆస్తిని విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి నిర్ణయించిన తేదీకి ముందు ఎప్పుడైనా టెండర్ చేయబడతాయి.

**ఆస్తి వివరణ:** ప్రకాశం జిల్లా, చీమకుర్తి సబ్-రిజిస్ట్రేషన్, చీమకుర్తి మండలం, చీమకుర్తి గ్రామ పంచాయితీ మరియు గ్రామ సర్వే నెం. 222/3, 222/3P డోర్ నెం. 2-58 పరిధికి సమీపంలో ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్. 14342 చదరపు అడుగులు లేదా 1593.55 చదరపు గజాలు లేదా 1332.2 చదరపు మీటర్లు లేదా 199.2 గ్యాడీలతో పాటు భవనం నిర్మించబడింది. సరిహద్దు:- తూర్పు - సూది సుబ్బ రామయ్య ఖాళీ స్థలం - 76 అడుగులు, దక్షిణం - అడుసుమల్లి కోటేశ్వరరావు తోట భూమి - 206 అడుగులు. పశ్చిమం - 25 అడుగుల వెడల్పు బజార్- 68'6". ఉత్తరం - షేక్ సిలార్ సాహెబ్ యొక్క ఖాళీ స్థలం - 191 అడుగులు. ఈ సరిహద్దుల లోపల అవిభక్త మరియు పేర్కొనబడని 53.20 చదరపు గజాలు లేదా 44.62 చదరపు మీటర్లు లేదా 6.64 గ్యాడీలు ఖాళీగా ఉన్న ఉమ్మడి స్థలం. అపార్ట్‌మెంట్, శ్రీ సాయి టవర్స్ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నెం. G2, 1190 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతంతో సహా ప్లింత్ ఏరియా) మరియు కార్ పార్కింగ్ కోసం 80 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో డోర్ నెం. 2-58 RCC నిర్మాణాన్ని కలిగి ఉన్న ఇంటికి దక్షిణంగా ఉంది. ద్వారా:-తూర్పు - కామన్ కారిడార్, పడమర- కామన్ కారిడార్, సౌత్ - కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై

**తేది: 15-05-2023**

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,


## సభలో కాళేశ్వరం రచ్చ



● వాడి వేడిగా అసెంబ్లీ ● అధికార పక్షం వర్సెస్ విపక్షం ● తూటాల్లాంటి మాటలతో రక్తి కట్టిన సమావేశం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , బిఆర్ఎస్ నేత హరీష్ రావుల మధ్య వాగ్యుద్ధం ● లెక్కల వెనుక రేవంత్ మాజీ గురువు ఉన్నారంటూ హరీష్ రావు వ్యాఖ్య తిప్పికొట్టిన సీఎం ● అప్పులపై కాగ్ చెప్పింది నిజం కాదా : సీఎం ● ఆదాయం చూపించకుండా రుణాలను ఫోకస్ చేస్తారా -హరీష్ రావు మండిపాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: అసెంబ్లీ వేదికగా శ్వేత పత్రాలను ప్రదర్శించిన నేపథ్యంలో అధికారం పక్షం, ప్రధాన ప్రతిపక్షం మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం కొనసాగింది. ఈ క్రమంలోనే బుధవారం తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు సీఎం రేవంత్ రెడ్డి , మాజీ మంత్రి హరీష్రావుల మధ్య డైలాగ్ వార్ నడిచింది. కాళేశ్వరంపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందని ఎమ్మెల్యే హరీష్రావు అన్నారు. కొత్త సీఎంకు విషయం అర్థం కావడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఆర్థిక పరిస్థితి లెక్కల వెనుక సీఎం రేవంత్ మాజీ గురువు ఉన్నారని హరీష్ ఆరోపించారు. దీంతో సీఎం రేవంత్ సీరియస్ గా స్పందించారు. ఈ పరిస్థితుల్లోనే తెలంగాణ అసెంబ్లీ వాడీవేడీ చర్చ నడిచింది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పాలన, కేసీఆర్ కుటుంబంపై విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూడా రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీల అమలును ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రాల పేరుతో దగా చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్రావు ఆరోపించారు. సీఎం రేవంతడ్డి పాత గురువు శిష్యులు ఈ శ్వేతపత్రం స్టోరీ వండి వార్చారని హరీశ్రావు మండిపడ్డారు. ఏపీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈ శ్వేతపత్రం తయారీ వెనుక ఉన్నారన్నారు.దీనికి మంత్రి శ్రీధర్బాబు అభ్యంతరం చెప్పగా అవసరమైతే తయారు చేసిన వాళ్ల పేర్లు కూడా చెప్తామని హరీశ్రావు బదులిచ్చారు.

**హరీష్ వర్సస్ రేవంత్ :** శ్వేతపత్రంలో కేవలం అప్పులు చూపించి ఆదాయం ఎలా పెరిగిందో చెప్పకపోవడం సరికాదని హరీశ్రావు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభుత్వమే తప్పుడు ప్రచారం చేస్తే పెట్టుబడులు ఆగిపోయి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని హెచ్చరించారు. కరోనా, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల తెలంగాణకు లక్ష కోట్ల రుణ భారం అదనంగా పడిందని చెప్పారు. కాళేశ్వరం కార్పొరేషన్ కింద తీసుకున్న అప్పు కేవలం కాళేశ్వరం కోసమే ఖర్చు చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు కూడా ఖర్చు చేశామన్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ ఘాటుగా స్పందించారు. 2014 నుంచి 16వరకు హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేశారు,ఆ తర్వాత కేసీఆర్ చేశారు, నీటిపారుదల శాఖ మంత్రిగా తొమ్మిదిన్నర ఏళ్ళు వారి కుటుంబం తప్ప మరెవరు చేయలేదని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 వేల కోట్లు కాదన్నారు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్కు రూ.97,449 కోట్లు, ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత ఖర్చు చేసిందని వివరించారు. హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పుకొచ్చారు. 2014కు ముందు ప్రజలు మంచినీరు తాగలేదా? బీఆర్ఎస్ వచ్చాకనే మంచినీళ్లు తాగినట్లు చెబుతున్నారని మండిపడ్డారు. మిషన్ భగీరథ వల్ల ఐదు వేల కోట్ల ఆదాయం వస్తుందని మభ్యపెట్టి లోన్లు తెచ్చారన్నారు. అప్పులు చేసిన విషయాన్ని అంగీకరించకుండా తుదబాయిస్తున్నారని వివరించారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చారని కాగ్ చెప్పిందని సీఎం రేవంత్ పేర్కొన్నారు.


**REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
Repco Home Finance
**ఒంగోలు బ్రాంచ్ : Dr. నెం. 37-1-167, 2వ అంతస్తు, ఎఆర్ఎన్ కాంప్లెక్స్, కర్నూలు రోడ్, ఒంగోలు, - 523 002**

**ఇ-వేలం విక్రయ ప్రకటన**

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.
సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఒంగోలు బ్రాంచ్ నుండి రుణాలు తీసుకున్న **రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతలు** మరియు బాధ్యత వివరాలు ఇక్కడ అందించబడ్డాయి, అయితే కంపెనీ SARFAESI చట్టం కింద నోటీసు జారీ చేసింది మరియు అధీకృత అధికారి తనఖా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకుని జారీ చేశారు. క్రింద పేర్కొన్న తేదీలలో అమ్మకానికి నోటీసు మరియు కంపెనీ ఇప్పుడు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (అమలు) రూల్స్ 2002లోని సెక్షన్ 8 & 9 కింద "షరతు ఉన్నట్లే" మరియు "షరతు ప్రకారంగా" ఆస్తులను విక్రయించాలని నిర్ణయించింది.

**ఇ-వేలం తేది/సమయం : 04-01-2024, సమయం : 11.00 a.m 12.00 p.m**
(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 03-01-2024 సా॥ 4.00 గం॥లు

క్రమ సంఖ్య 1: **రుణగ్రహీత: శ్రీ చంద్ర శేఖర్ పాండే,** S/o. శ్రీ విజయ్ శంకర్ పాండే మరియు **సహ-రుణగ్రహీత: శ్రీమతి పూనమ్ పాండే,** W/o. శ్రీ చంద్ర శేఖర్ పాండే **డిమాండ్ నోటీసు తేదీ: 08.11.2022, డిమాండ్ నోటీసు (లోన్ ఖాతా నం.1661873000434)** ప్రకారం **క్లెయిమ్ చేయబడిన మొత్తం 07.11.2022 నాటికి రూ.12,32,323/-**తో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులు. **స్వాధీనం తీసుకున్న తేదీ 06.07.2023, 12.12.2023 నాటికి ప్రస్తుత బకాయి మొత్తం: రూ.15,71,320/-.**

**ఆస్తి యొక్క వివరణ: షెడ్యూల్** A : ప్రకాశం జిల్లా, చీమకుర్తి S.R, చీమకుర్తి మండలం, చీమకుర్తి నగర పంచాయతీ ప్రాంతం, చీమకుర్తి గ్రామం సర్వే నెం.24 వద్ద ఉన్న ఆస్తి యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్, ఆస్తి సరిహద్దు: తూర్పు: ఖాళీగా ఉన్న పొత్తుల నారాయణ స్థలం మరికొందరు ఇటువైపు 60 అడుగులు., దక్షిణం: సి.హెచ్. రఘు కి చెందిన స్థలం ఈ ప్రదేశానికి 120 అడుగులు, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు ఈ వైపుకు 60 అడుగులు, ఉత్తరం: పి. ప్రసాదరావు మరియు ఇతరుల స్థలం ఈ 120 అడుగులు., పై సరిహద్దుల పరిధిలో 7200 చ.అ. లేదా 800 చ.గజాలు లేదా 100 గడీలు లేదా 668.8 చ.మీ. **షెడ్యూల్ B** : 30.769 చ.గజాలు లేదా 25.722 చ.మీ.లలో పేర్కొనబడని మరియు అవిభక్త వాటా. లేదా 3.846 గేడీస్ సైట్. **షెడ్యూల్ సి:** "కృష్ణ ప్రియా రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్ - 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.403 F-RCC ఫ్లాట్ సరిహద్దు: తూర్పు: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్, ఉత్తరం: కారిడార్, పై సరిహద్దులలో 1150 చ.అ. RCC (ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియా) స్టిల్ట్ ఫ్లోర్ మరియు కార్ పార్కింగ్ ఏరియా అన్ని సౌలభ్యం హక్కులతో.

**రిజర్వ్ ధర : రూ. రూ. 20,25,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 2,02,500/- కనీస బిడ్ ఇంక్రిమెంట్ వ్యయం: రూ.15,000/-**

**Sl.No.2: రుణగ్రహీత : శ్రీ VRV. సురేష్ బాబు**

**ఇ-వేలం తేది/సమయం : 30-01-2024, సమయం : 11.00 a.m 12.00 p.m**
(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)

ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేది మరియు సమయం: 29-01-2024 సా॥ 4.00 గం॥లు

క్రమ సంఖ్య 2: **రుణగ్రహీత: శ్రీ VRV. సురేష్ బాబు,** S/o. శ్రీ సీతారాములు మరియు సహ **రుణగ్రహీత: శ్రీమతి వి.రాజేశ్వరి,** W/o. శ్రీ సీతారాములు, **డిమాండ్ నోటీసు తేదీ: 08.11.2022. డిమాండ్ నోటీసు (లోన్ ఖాతా నం.1661870000022)** ప్రకారం **క్లెయిమ్ చేయబడిన మొత్తం 07.11.2022** నాటికి **రూ.5,16,966/-** తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులతో కలిపి **స్వాధీనం చేసుకున్న తేదీ 06.07.2023, 08.12.2023** నాటికి **ప్రస్తుతం బాకీ ఉన్న మొత్తం రూ.5,46,515/-,**

**ఆస్తి వివరణ: షెడ్యూల్ - A** : ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రార్, వెంగముక్కలపాలెం గ్రామ పంచాయతీ, కొత్తమామిడిపాలెం గ్రామం, సర్వే నెం.237, మొత్తం 2415 చ.గజాల విస్తీర్ణం, ఇందులో, అవిభక్త మరియు పేర్కొనబడని విస్తీర్ణం 26. , ఆమోదించబడిన లేఅవుట్ C.No.126/2010/pలో 1/92 వాటా, ప్లాట్ నెం. 7 నుండి 12. సరిహద్దు: తూర్పు: సురక్ష ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి. లిమిటెడ్, దక్షిణం: 33 అడుగుల రోడ్డు, పశ్చిమం: 40 అడుగుల రోడ్డు, ఉత్తరం: సురక్ష ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ భూమి. పైన పేర్కొన్న సరిహద్దులలో, 2415 చ.గజాలలో 26 చ.గజాల అవిభక్త వాటా.

**షెడ్యూల్ - B:** ఫ్లాట్ నెం.305, సురక్ష ప్యారడైజ్ ఫేజ్ 2వ అంతస్తు ౧1తో కూడిన 916, చ.అ., (భవన ప్రాంతం) సరిహద్దులుగా: తూర్పు: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై,

**రిజర్వ్ ధర : రూ. రూ. 13,60,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 1,36,000/- కనీస బిడ్ ఇంక్రిమెంట్ వ్యయం: రూ.10,000/-**

ఇ-వేలం ప్రక్రియ కోసం, దయచేసి M/s కెన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్ (CCSL) శ్రీ ప్రతాప్ కంజిలాల్ - 9832952602, శ్రీ DD పఖారే - 8898418010 ని కలవండి

ఆస్తిని తనిఖీ చేయడానికి ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ హెడ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఒంగోలు బ్రాంచిని అన్ని పని దినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించవచ్చు. సంప్రదింపు నంబర్లు 9391583618 మరియు 0859-2283133

**తేది: 15.12.2023**

అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,


## భారత సంస్కృతీ సాంప్రదాయాల్లో చేనేత ఒకటి

### తెలంగాణ రాష్ట్రం మంచి చేనేత వసాత్రలను అందిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంస



తెలంగాణ బ్యూరోప్రతినిధి: చేనేత పరిశ్రమతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచి ఉపాధి దొరుకుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అన్నారు. బుధవారం చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన థీమ్ పెవిలియన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మంచి చేనేత వస్త్రాలను అందిస్తుందన్నారు. పోచంపల్లి, వరంగల్, సిరిసిల్ల వస్త్రాలకు టీజీఐ ట్యాగ్ రావడం అభినందనీయమని కొనియాడారు. పోచంపల్లి చేనేత వస్త్రాలను చూస్తే సంతోషం కలిగిందన్నారు. భారత సంస్కృతీ సాంప్రదాయాల్లో చేనేత ఒకటన్నారు. భూధాన్ పోచంపల్లిని ప్రపంచ గ్రామీణ పర్యాటక ప్రాంతంగా గుర్తించడం అభినందనీయమని చెప్పుకొచ్చారు. చేనేత వస్త్రాల కృపిషి గొప్పది, కళను వారసత్వంగా మరొకరికి అందించడం గొప్పదన్నారు. చేనేత రంగాన్ని కాపాడుకునే విధంగా కృపిషి చేయాలని తెలిపారు. చేనేత అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. తమ ప్రాంత ప్రజలను పోచంపల్లికి తీసుకువస్తా అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వెల్లడించారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
21 డిసెంబర్ 2023



# సంపాదకీయం

editpage@suryaa.com

మండించినపుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగ పడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు మూడవ వారంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు జరుపు కుంటారు. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్య జీవితంలో ఇంధనాలుగా ఉపయోగ పడుతున్నాయి. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పోతే, భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్న మైంది. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయో గ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసినవారం అవుతాం. కొన్ని లక్షల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో చేరి, భూమి లోపల విపరీతమైన ఉష్ణం, పీడనం కారణంగా మృత జీవజాలం నుండి శిలాజ నూనెలు/బొగ్గు ఏర్పడినవి. శిలాజ నూనెలు లేదా శిలాజ ఘన పదార్థాలను (నేల బొగ్గు వంటివి) తిరిగి సులభంగా పునరుత్పత్తి కావించుటకు సాధ్యం కాదు. అలా తిరిగి శిలాజ ద్రవ్యాలు ఏర్పడాలంటే మళ్లీ కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుంది. అంటే శిలాజ ఇంధనాలను వాడే కొలది వాడి

## "బయో ఫ్యూయెల్ కు కరువైన ప్రోత్సాహం"

నిల్వలు తగ్గుతాయి కాని పెరగవు. 19వ శతాబ్ది నుండి శిలాజ ఇంధన వాడకం ప్రపంచ వ్యాప్తంగా పెరిగి పోయింది. పరిశ్రమల్లో బాయిలర్లలో, థర్మోపవరు ప్లాంటు బాయిలరులో బొగ్గు వాడకం ఎక్కువ. పెట్రోలు, డీజిల్లను ఇంధనంగా వాడు వాహనాలు విపరీతంగా పెరిగిపోయాయి. అందువలన శిలాజ ఇంధనాల నిల్వలు త్వరగా కరిగి, తరిగి పోతున్నాయి. ఇలాగే శిలాజ ఇంధనాల వాడకం కొనసాగితే కొన్ని వందల సంవత్సరాల తరువాత శిలాజనిల్వలు తరిగి పోతూ, బైకులు, కార్లు, బస్సులు, ట్రక్కులు, విమానాలు, ఓడలు ఏవి కదలవు. మళ్ళీ మానవుడు ఎద్దుల బండ్లను, గుర్రపు బళ్ళను, సైకిళ్ళను వాడ వలసి వుంటుంది.

కనుక కొంత మేరకు పెట్రోలియం ఇంధనాల వాడకం తగ్గించే నేపథ్యంలో ఈ జీవ ఇంధనాల వైపు ప్రపంచ దృష్టి మళ్ళింది. చెట్లగింజల నుండి తీసిన కొన్ని నూనెలు ఆహార యోగ్యం కాదు. ఉదాహరణకు వేప, కానుగ. జట్రోఫా (అడవి ఆముదం, నేపాళం) వంటి అనేక నూనెలు ఆహార యోగ్యం కాదు. ఈ నూనెలను అల్కహాలసిస్ అనబడు ఎస్టరిఫికేసన్ రసాయన చర్య ద్వారా బయోడీజిల్ గా పరివర్తించి,10% వరకు డీజిల్‌లో కలిపి డిజిల్‌ను ఇంధనంగా వాహనాల్లో వాడటం వలన డీజిల్ వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు. డీజిల్‌తో నడిచే వాహనాల్లోని అంతర్గత దహన యంత్రం యొక్క కార్బోరేటరులో తగు మార్పులు చేసిన నేరుగా బయోడిజిల్‌ను వాడవచ్చును. అలాగే డీజల్‌తో నడిచే రైలు ఇంజనులలో బయోడిజిల్‌ను వాడవటం వలన కూడా డీజల్ వాడకాన్ని గణనీయంగా తగ్గించ వచ్చు. పశువుల పేడ, మూత్రాలను ఉపయోగించి బయోగ్యాస్ ఉత్పత్తి కొన్ని దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్న విషయం తెలినదే. అలాగే ఏదైన జీవద్రవ్య ఘన ఇంధనాన్ని తక్కువ ఆక్సిజన్ అందేలా/లేదా ఆక్సిజన్ రహిత వాతావరణంలో 450ీ%జ%వద్ద మండించడం వలన జీవ వాయు ఇంధనం ఏర్పడుతుంది. ఘనజీవ ద్రవ్య పదార్థాలను తాపవిచ్ఛేదన / ఉష్ణవిచ్ఛేదన కావించిన హైడ్రోజన్, కార్బన్ మొనాక్సైడ్, మిథేన్, ఈథేను, ఇథైలిన్ వాయువులు ఏర్పడుతాయి. ఈ వాయువులను కండెన్సరు/ద్రవీకరణకారి లోద్రవీకరించిన ద్రవ ఇంధనం/బయోడీజిల్ ఏర్పడుతుంది. భారత గత యూపీఏ కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతి వ్యయం తగ్గించడం, వాతావరణ కాలుష్య నివారణకు, విలువైన విదేశీ మారక ద్రవ్యం మదింపుకోసం జీవ ఇంధనాల ఉత్పత్తులపై ప్రధానంగా దృష్టి నిలిపింది. ఇంధన భద్రతే విదేశాంగ విధానాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేస్తున్న ప్రస్తుత కాలంలో శిలాజ ఇంధనాల నిల్వలు రోజురోజుకూ అడుగంటి పోతున్న కారణంగా కాక, భూ ఉష్ణోగ్రత వ్యాకోచానికి దారి తీస్తున్న, బొగ్గు పులుసు వాయు-వుల విడుదలను అరికట్టడానికి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను అభివృద్ధి చేయడం అనివార్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వం భావించింది. శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా జీవ ఇంధనాలు (బయో ఫ్యూయెల్) అన్ని విధాలా లాభసాటిగా గుర్తించారు. శిలాజ ఇంధనం పెట్రోలు స్థానంలో, కర్బనం తక్కువగా ఉండే బయో డీజిల్ ప్రత్యామ్నాయ రవాణా ఇంధనంగా అభివృద్ధి చేసే దిశలో, ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో, బయో ఇంధన ఉత్పత్తులపై దృష్టి నిలిపింది. బయో డీజిల్ విపణి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని భావించి, నిర్ధారించి, చమురు ధరలు పెరిగిపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో బయో డీజిల్ అభివృద్ధికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించే దిశగా కృషి చేసింది. బయో డీజిల్ అనగా కానుగ (శాస్త్రీయ నామం:పెన్నేటి) గింజలు లేదా పెద్ద నేపాళం (జట్రోటా) గింజలనుండి తీసే నూనె. బయోడీజిల్ రెండు దశాబ్దాల క్రితమే గుర్తించినా, అది కార్యరూపం దాల్చడానికి చాలా సమయం పడుతున్నది. సస్టేనెబుల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ రూరల్ ఏరియాస్ (సూత్ర) అనే సంస్థ బెంగళూరులో బయో డీజిల్ తయారీ, వినియోగంపై విస్తృత పరిశోధన జరిపింది. తత్ఫలితంగా బెంగుళూరు పరిసర ప్రాంతాలతో ముందుగా ట్రాక్టర్లను బయో డీజిల్ తో నడపడం జరిగింది. యూరోపియన్ దేశాలలో ఉత్పత్తి అయిన డీజిల్ లో 2శాతం బయో డీజిల్ ను మిశ్రమిస్తున్నారు. గత భారత ప్రభుత్వం కూడా మొత్తం రవాణా ఇంధనాలుగా జీవ ఇంధనాలను 20శాతానికి పెంచాలనే లక్ష్య నిర్దేశం చేసింది. బంజరు భూములు అధికంగాగల భారతావనిలో జీవ ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి పలు పెద్ద సంస్థలు ప్రయత్నించాయి. కానుగ సాగుకు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం అక్కరలేదు. కానుగ చెట్లు నెలకు ఒకటి, రెండు తడులతో మామిడి చెట్లంత పెరుగుతాయి. గృహావరణాల్లో, రోడ్ల కిరువైపులా కానుగ నాటితే ఆహ్లాదకరమైన నీడతోపాటు, వేణ్ణీళ్ళకు చన్నీ ళ్ళ తోడు లాగా ఆదాయం పెరుగుతుంది. ఈ చెట్లు 5 సంవత్సరాలు కాపు ప్రారంభించి, 30 ఏళ్ళ వరకు పంట నిస్తాయి. కానుగ స్వయంగా చీడ పీడల నివారణి అయినందున దానిపై ఎటువంటి చీడ పీడలుండవు. ఈ క్రమంలోనే 2006- 08 మధ్య కాలంలో రాష్ట్రంలో జీల ఇంధన మొక్కల పెంపకాన్ని చేపట్టారు. లక్ష ఎకరాలలో జీవ ఇంధన మొక్కల పెంపకం లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం రైతులు, స్వచ్ఛంద సంఘాలను, పంచాయతీలను ప్రోత్సహించింది. ఒక్కొక్క రైతుకు 5 ఎకరాల వరకు సాయం చేయాలని నిర్ణయించారు. భారత ప్రభుత్వం కానుగ 6రూపాయల మద్దతు ధరలు నిర్ణయించింది. బయోడీజిల్ కొనుగోలు రేటును 25రూపాయలు నిర్ణయించింది. పంట వేసుకోవడానికి 40% బ్యాంకు ద్వారా, 60% సబ్సిడీ అందించే చర్యలు చేపట్టింది. జాతీయ ఉపాధి హామీ పథకం, ఇందిర ప్రభ వాటర్ షెడ్ పథకం ద్వారా చేపట్టు ఎస్సీ, ఎస్టీ అసైన్ భూములు 100% రాయితీ కల్పిస్తామని ప్రకటించింది. స్వశక్తి మహిళా సంఘాలచే ప్రభుత్వ బీడు భూములలో చేపట్టుటకు 100% రాయితీ అందిస్తామంది. ప్రతి వంద రైతులకు అనుసంధాన కార్యకర్తలకు నెలకు 1500 చొప్పున ఏర్పాటు చేసే నిర్ణయం గైకొంది. ప్రతి మండలానికి ప్లాంటేషన్ మేనేజర్, బయోడీజిల్ కొరకు 4వేల రూపాయలు కేటాయించారు. ప్రభుత్వ భూములలో కానుగ మొక్కలను పెంచడం ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ సంఘాలకు, పంచాయితీ లకు, అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీలకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. బ్లాక్ అండ్ అవెన్యూ ప్లాంటేషన్ పై రాష్ట్రంలో కోట్లు ఖర్చు చేశారు. ఇందిర ప్రభ అటకెక్కగా, సబ్సిడీలు మటు మాయమయ్యాయి. ప్రభుత్వం ప్రకటించినట్లు పంటకు మద్దతు ధర చెల్లించడం కానీ కొనుగోలు చేసిన దాఖలాలు లేనేలేవు.



# సీటు ఉంటుందా, ఊడుతుందా?

■ నియోజకవర్గం బదిలీనా, అసలుకే ఎసరా? ■ వైసీపీ నేతల్లో ఇప్పుడిదే టెన్షన్.
■ ఏ ఇద్దరు నేతలు కలిసినా ఇదే చర్చ ■ ఉభయ గోదావరి, రాయలసీమ జిల్లాల నేతలతో సీఎం జగన్ నేరుగా చర్చలు ■ ఇన్‌ఛార్జుల మార్పుపై నేతలకు వివరణలు

కలివరపు శ్రీనివాస్ మణికంఠ
94408 28164

అధికార పార్టీలో టికెట్ల లొల్లి మొదలైంది. సీటు మారుస్తారన్న ప్రచారంతో నేతల్లో టెన్షన్ కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఖరారుపై సీఎం జగన్ ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఏపీలో వైసీపీ వచ్చే ఎన్నికలపై పూర్తి ఫోకస్ పెట్టిందా? సాధ్యమైనంత తొందరగా అభ్యర్థులను ప్రకటించి జనంలోకి పంపించాలని యోచిస్తోందా? ఒక్కొక్క జిల్లాలో వైసీపీ అభ్యర్థుల వడపోత కార్యక్రమం కొనసాగుతుందా? వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలను పెద్ద ఎత్తున మార్చబోతున్నారా? తాజా పరిణామాలను చూస్తే అవుననే సమాధానం వస్తోంది. మరోవైపు ఏపీలో ముందస్తు ఎన్నికలు రాబోతున్నాయన్న ప్రచారమూ ఊపందుకుంది. వచ్చే ఎన్నికల్లో పెద్ద ఎత్తున సిట్టింగ్‌లను మార్చాలని సీఎం జగన్మోహన్ రెడ్డి యోచిస్తుండటంతో ఎమ్మెల్యేల్లో టెన్షన్ మొదలైంది. ఎవరు ఎక్కడ పోటీ చేయాలి, ప్రజల్లో ఎవరిపై వ్యతిరేకత ఉందో.. సర్వేలు చేయించిన జగన్మోహన్ రెడ్డి.. ఆ నివేదికలను అభ్యర్థుల ముందు ఉంచుతున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో మార్పు, తదితర అంశాలపై ఎమ్మెల్యేలతో స్వయంగా చర్చిస్తున్నారాయన. నేతల అభిప్రాయాలు కూడా తెలుసుకుని ఇన్చార్జులను ఖరారు చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలో నేతలకు స్పష్టత ఇస్తున్నారు.

జగన్ పిలిపించి మాట్లాడుతున్నా.. వైసీపీలో టికెట్ల పంచాయితీ ముదిరింది. విజయవాడ వెస్ట్‌లో వెలంపల్లి శ్రీనివాసరావుకి మొండి చేయి చూపిస్తారని ప్రచారం జరుగుతుండగా.. సెంట్రల్ నుంచి బరిలో నిలుపుతానని జగన్ చెప్పినట్లు సమాచారం. లేనిపక్షంలో మళ్లీ అధికారంలోకి వచ్చాక మంచి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. విజయవాడ సెంట్రల్‌లో మల్లాది విష్ణుకు సీట్ కన్ఫర్మ్ అవలేదని సమాచారం. విష్ణు స్థానంలో ఓ ప్రముఖ కళాశాల అధిపతిని రంగంలోకి దించనున్నారని చెప్తున్నారు. టికెట్ దక్కని ఎమ్మెల్యేలను బుజ్జగించే బాధ్యతను ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించారు జగన్. అటు రాయలసీమ ఎమ్మెల్యేలతో ఎంపీ మిథున్‌రెడ్డి కూడా చర్చలు జరుపుతున్నారు.

పలుచోట్ల అభ్యర్థులను మార్చాలన్నది సీఎం జగన్ అభిప్రాయం. ఇప్పటికి 11 నియోజకవర్గాల్లో ఆ పని చేశారు. మరికొన్ని మార్పులపై చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం నుంచి పిలుపు వచ్చింది. మంత్రులు విశ్వరూప్, జయరాం సీఎంను కలిశారు. రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డితో సీఎం చర్చలు జరిపారు.మంత్రులు ఉషశ్రీ చరణ్, శంకరనారాయణ, విశ్వరూప్.. పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్య, నరసాపురం ఎమ్మెల్యే-విప్ ప్రసాదరాజు, మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, కైకలూరు ఎమ్మెల్యే నాగేశ్వర్రావు, మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా సీఎంవోకు వచ్చి పార్టీ ముఖ్యులతో మంతనాలు జరిపారు. కొంతమందికి సీటు ఇవ్వడం కుదరదని, అధికారంలోకి వచ్చాక ప్రత్యామ్నాయం చూస్తామని చెప్పినట్లు సమాచారం. అటు.. గోదావరి జిల్లాల నేతలతో సీఎం చర్చలు కంటిన్యూ చేశారు. కొందరు ఆశావహులనూ పిలిపించారు. రెండు రోజుల్లో పలు నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిలను ఖరారు చేస్తారని తెలుస్తోంది.

పల్నాడు జిల్లాలో ఏకంగా మంత్రిగా కొనసాగుతున్న విడుదల రజిని గుంటూరు పశ్చిమకు మారుస్తూ కొత్త అభ్యర్థి రాజేష్ నాయుడును తెరపైకి తెచ్చారు. దీంతో ఆ పార్టీలో కలకలం మొదలైంది. సీనియర్లను పక్కనపెట్టి అనూహ్యంగా రాజేష్ నాయుడు పేరు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే కాసు మహేష్ రెడ్డి నరసరావుపేట సీటును ఆశిస్తుండగా శ్రీనివాస్‌రెడ్డికి వ్యతిరేకంగా గజ్జల బ్రహ్మారెడ్డి అసమ్మతి కార్యక్రమాలకు తెరతీస్తున్నారు. గురజాలలో కూడా బీసీ కార్డును ప్రయోగించి జంగాకు మరోసారి అవకాశం ఇస్తారని కూడా ప్రచారం జరుగుతుంది. వినుకొండలో నన్నపనేని సుధా, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా రెడ్డి సామాజిక వర్గం కొత్త అభ్యర్థిని రంగంలోకి దించాలని కోరుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో జగన్ సంచలన నిర్ణయాలు పల్నాడుకు తాకుతుందని ఆ పార్టీలో పెద్ద చర్చగా మారింది.

ఇక గాజువాక ఇంఛార్జి మార్పుతో ఉత్తరాంధ్ర వైసీపీలోనూ టెన్షన్ మొదలైంది. ఇక్కడ కూడా పెద్ద ఎత్తున మార్పులు ఉంటాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అరకు, పాడేరు, అనకాపల్లి, పాయకరావుపేటలో మార్పులు చేస్తారనే చర్చ జరుగుతోంది. అరకులో ఎంపీ మాధవి, పసుపులేటి బాలాజీ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఇచ్ఛాపురం, పాతపట్నం, ఎచ్చెర్ల, చోడవరంపైనా వైసీపీ కసరత్తు చేస్తోంది. పాడేరుకు విశ్వేశ్వర్‌రాజును నియమించే అవకాశం ఉంది. అనకాపల్లికి బుడేటి సత్యవతి లేదా దాడి రత్నాకర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అనకాపల్లి ఎమ్మెల్యే మంత్రి అమర్‌నాథ్‌ను ఎంపీ బరిలో దించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇక ఇచ్ఛాపురం ఇంఛార్జ్‌గా బీసీకి ఇచ్చే అవకాశం ఉంది. పాతపట్నంలో రెడ్డిశాంతిని మార్చుతారంటూ ప్రచారం జరుగుతోంది. ఎచ్చెర్లలో చిన్న శ్రీను, బెల్లం చంద్రశేఖర్ పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. చోడవరంలో కూడా కొత్త ఇంఛార్జ్ నియమకానికి కసరత్తు జరుగుతోంది. అలాగే పాయకరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే బాబూ రావును మార్చే అవకాశం ఉంది.

తెలంగాణ ఎన్నికల్లో సిట్టింగ్ లపై ఉన్న వ్యతిరేకత వల్లే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే ప్రజల్లో సానుకూలత లేని సిట్టింగ్ లను మార్చాలని సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వై నాట్ 175 అనే స్లోగన్ అందుకున్న వైసీపీ నేతలు..ఆ దిశగానే పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నారని సమాచారం.

ఇందు కోసమే వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నారు. పోటీ చేసే అభ్యర్థుల జాబితాపై కసరత్తు చేస్తున్నారు. అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చాలని నిర్ణయించారు. ఇప్పటికే 11 నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చేశారు. వారికే వచ్చే ఎన్నికల్లో సీటు ఇస్తున్నామని స్పష్టం చేశారు. మరి కొన్ని నియోజకవర్గాల్లోనూ ఇన్‌ఛార్జిల మార్పుపై కసరత్తు కొనసాగుతోంది. కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలను సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయానికి రప్పించారు.మంత్రులు పినిపే విశ్వరూప్, గుమ్మనూరు జయరాం వచ్చి సీఎం జగన్ తో భేటీ అయ్యారు. విశాఖ జిల్లా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి , డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముఖ్యమంత్రిని కలిశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై చర్చించారు. అలాగే మరికొందరు ఎమ్మెల్యేలు క్యాంపు కార్యాలయానికి తమ సీటుపై పార్టీ ముఖ్యనేతలతో చర్చించారని సమాచారం.పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ ప్రసాదరాజు,కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే కిలారు రోశయ్య సీఎంవోకు వచ్చారు. మాజీ మంత్రి శంకరనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, మంత్రి ఉషశ్రీ చరణ్, కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామరెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా సీఎంవో కు వచ్చి పార్టీ ముఖ్యనేతలతో మంతనాలు జరిపారు.కొంత మంది నేతలకు సీఎం జగన్ సీటు ఇవ్వడం లేదని నేరుగా చెప్పారని తెలుస్తోంది. సోమవారం ఉభయగోదావరి జిల్లాల నేతలతో సీఎం జగన్ భేటీ అయ్యారు. రెండు రోజుల్లో చాలా నియోజకవర్గాలకు ఇన్ ఛార్జిలను ఖరారు చేస్తారని సమాచారం. వారి పేర్లను ప్రకటిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# భారత్ లో మసగబారుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

మన నూతన పార్లమెంటుకు ఐదు అంచెల పటిష్టమైన భద్రతా వలయానికి బీటలు పడ్డాయి.ఆ రక్షణ వలయాలను ఛేదించుకొని ఇద్దరు గుర్తు తెలియని దుండగులు పార్లమెంటులోనూ,మరో ఇద్దరు పార్లమెంటు వెలుపల ప్రవేశించటం విస్మయాన్ని కలిగించింది.

ఆ అగంతకుల ఉద్దేశం ఏమైనాప్పటికీ మన పార్లమెంటు సభ్యులకు, మంత్రులకు,సభాపతికీ రక్షణ కల్పించటంలో భద్రతా వైఫల్యం అనేది మరోసారి కొట్టొచ్చినట్లు కనపడింది.ఈ దుడగులు సభలోకి అధికారికంగా బీజేపీ ఎంపీ నుండి పాసులు సంపాధించి,సజావుగా ప్రవేశించి విజిటర్స్ గ్యాలరీ నుండి సభలోకి దూకి,ఒక బెంచీ నుండి మరో బేంచీ పైకి లంఘించి గెంతుతూ పసుపు రంగు క్యాన్లతో పొగబెట్టి, అధికార,ప్రతిపక్ష ఎంపీలను గడగడలాడించి,వీరంగం వేయటాన్ని మీడియాలో చూసి ప్రపంచమే ఆశ్చర్యపోయింది.ఆ సమయంలో పార్లమెంటు లోపల మార్షల్స్,ఇతర రక్షణ సిబ్బంది ఏమైనరో తెలియదు.పార్లమెంట్ సభ్యులలో అధికభాగం 60 ఏళ్ళు పైబడిన వృద్ధులే.చివరకు వారే అపసోపాలుపడి ఏలాగోలాగా ఆ దుండగులను పట్టుకున్నారు. ఇంత పెద్ద దుర్ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కానీ,హెూంశాఖ మంత్రి అమిత్ షా కానీ,పార్లమెంటు వెలుపల టీవీ ఛానల్ లో యథాలాపంగా మాట్లాడారు తప్పితే,సభా వేదికపై నోరు విప్పకపోవటం ఏమిటి ? అన్నది ఇక్కడో పెద్ద ప్రశ్న.పైగా ఈ సంఘటన పెద్ద విషయం కాదన్నట్టుగా బిజెపి నేతలు ప్రకటనలు చేయటం మరీ విచిత్రం.రంగు క్యాన్లకు బదులుగా,ఆ దుండగులు ప్రాణాంతక విషవాయువులను వెదజల్లి ఉంటే? మారణ ఆయుధాలు తెచ్చి ఉంటే! మొత్తం పార్లమెంటు సభ్యుల,మంత్రుల ప్రాణాలకు ఎంత ముప్పు దాపురించేది? ఇంత సీరియస్ విషయంలో కూడా బాధ్యత గల దేశ ప్రధాని,హెూంమంత్రి సభలో నిజానిజాలను ప్రకటించి, చర్చను చేపట్టి ఉంటే బాగుండేది. ప్రతిపక్షాల ఆంధోళనపై ప్రధానమంత్రి మోడీ చాలా ఆలస్యంగా స్పందిస్తూ,ఈ సంఘటన తీవ్రమైన ఉల్లంఘనే అని అంగీకరిస్తూనే,ఈ విషయంలో ప్రతిపక్షాల ఆందోళన అనవసర రాద్ధాంతం అని ఈసడించడం,విపక్షాలపై విమర్శలతో ఎదురుదాడికి దిగటం చిత్రంగా ఉంది. ఈ అంశంపై ప్రభుత్వం సభలో ప్రకటన చేయాల్సిందిగా విపక్షాలు పట్టుపడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అందుకు ససేమిరా అంటున్నది. దాంతో విపక్షాలు సభలో ఆందోళనకు దిగుతున్నాయి. దీనివల్ల పార్లమెంటులో నిత్యం గలాభా జరిగి, సభా కార్యక్రమాలకు ప్రతిష్ఠంభన ఏర్పడుతుంది.వాయిదాలు మీద వాయిదాలతో విలువైన సభా సమయం వృథా అవుతుంది. పార్లమెంటు ఉభయ సభల నుంచి విపక్ష సభ్యులను సస్పెండ్ చేయడం రివాజైపోయింది. ఇప్పటివరకు ఉభయ సభల్లో ఈ అంశం పై సస్పెండెంట్ అయిన సభ్యుల సంఖ్య 141 చేరుకోని రికార్డును సృష్టించటం ఆందోళన కలిగిస్తుంది. ఇంత వరకు మన కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశం ఎదుర్కొంటున్న అత్యంత కీలక విషయాల్లో ముఖ్యమైనవి రైతు సమస్యలు,కాశ్మీర్ సమస్య,మణిపూర్ సమస్య రాజ్యంగ చట్ట సంస్కరణలు.. ఏదైనా సరే,పార్లమెంటులో చర్చలు జరపకుండానే బిల్లులు పాస్ చేసుకుంటూ, తనకున్న సంపూర్ణ మెజార్టీతో, నిరంకుశ పోకడలతో ప్రజాస్వామ్య విలువలను హత్య చేస్తున్నదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఇది ఇలా ఉండగా, విపక్షాలు క్రమశిక్షణ రాహిత్యంతో వ్యవహరిస్తున్నాయని కేంద్ర మంత్రులు ప్రతివిమర్శ చేస్తున్నారు.అసలు, ఆ దుండగులకు పాసులు ఇచ్చిన బీజేపీ ఎంపీని ఇంతవరకు పోలీసులు అరెస్టు చేయనే లేదు.ఆ బీజేపీ ఎంపీ స్థానంలో... కాంగ్రెస్ ఎంపీ గానీ,మరో విపక్ష పార్టీ ఎంపీ గానీ పాసులు ఇచ్చి ఉంటేగనుక...ఈపాటికి పార్లమెంట్ లో భూకంపం వచ్చి,దుమ్ము రేగేది. ప్రధానీ,హెూం మంత్రి వీరావేశంతో,తమదైన హావ,భావ విన్యాసాలతో చెలరేగి పోయేవారు." "వీరంతా దేశ ద్రోహులు", "ప్రజాస్వామ్య హంతకులు", "అర్బన్ నక్సలైట్లు","పాకిస్తాన్,ఆల్ ఖైదా,లేదా ఖలిస్థాన్ తీవ్రవాద ఏజెంట్లు" అంటూ గంటల తరబడి ఉపన్యాసాలు దంచేవారు.వారి పార్టీ శ్రేణులు,ఇతర ఉపశాఖల వందిమాగాధులు నిరసన ర్యాలీలు,రాస్తా రోఖోలు చేసి భీభత్సం సృష్టించేవారు.

# సిక్కోలు రాజకీయ సిత్రాలు వేరయా

■ అభ్యర్థుల మార్పుపై వైసిపిలో చర్చ ■ స్పీకర్ తమ్మినేనిని పార్లమెంటుకు పంపే యత్నం
■ రాజకీయ ఉద్దండులకే టిక్కెట్లు కేటాయించే అవకాశం ■ జనసేన పోటీకి జిల్లాలో నో చాన్స్
■ శ్రీకాకుళం పార్లమెంటు పరిధిలో అసెంబ్లీ సీట్లపై అన్ని పార్టీలలో చర్చోపచర్చలు



బి. వెంకట రమణ
94407 40015

(నిన్నటి తరువాయి)

శ్రీకాకుళంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. సీనియర్ నేతగా, రాజకీయ వ్యూహాలు అమలు చేయడంలో ధర్మాన ప్రసాదరావు దిట్ట. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆయనే పోటీ చేయడం ఖాయం. తన మార్క్ పాలిటిక్స్ చూపించేందుకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు. ఇక్కడ టీడీపీని గ్రూప్ రాజకీయాలు ఇబ్బందిపెడుతున్నాయ్. గుండా ఫ్యామిలీ నుంచి మాజీ మంత్రి అప్పల సూర్యనారాయణ, ఆయన భార్య మాజీ ఎమ్మెల్యే లక్ష్మీ దేవి%ా% పార్టీని బలోపేతం చేయడం కోసం నియోజకవర్గం అంతా తిరుగుతున్నారు. ఐతే టికెట్ రేసులో కొత్త వ్యక్తులు వచ్చి చేరడం ఆసక్తికరంగా మారింది. కింజారాపు కుటుంబానికి విధేయుడిగా ఉన్న గొండు శంకర్.. శ్రీకాకుళం నుంచి టికెట్ ప్రయత్నాలు చేస్తున్నారు. గుండ లక్ష్మీదేవికి సమాంతరంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. గ్రూప్ రాజకీయాలకు తెర తీస్తున్నారు. ఇది టీడీపీకి ఇబ్బందిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయ్. జనసేన నుంచి గత ఎన్నికల్లో కోరాడ సర్వేశ్వరరావు పోటీ చేయగా.. ఆ తర్వాత పెద్దగా ఇటు వైపు చూడలేదు. ఈ మధ్యే మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో మెరుస్తున్నారు.

ప్రస్తుతానికి ఎచ్చెర్లపై దృష్టి పెట్టి వైసీపీ అధినాయకత్వం... ఇద్దరు కీలక నేతలను పిలిచి చర్చలు జరుపుతోంది. తర్వాత దశలో అంటే సంక్రాంతి తర్వాత మిగతా వారి సంగతి తేల్చేయాలని యోచిస్తోంది. విజయనగరం జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడిగా ఉన్న చిన్నశ్రీనును ఈసారి ఎచ్చెర్ల నుంచి రంగంలోకి దించుతారన్న ప్రచారం ఎప్పట్నుంచో సాగుతోంది. ఈ వాదనకు బలం ఇచ్చే వార్త ఒకటి జిల్లాలో చక్కర్లు కొడుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే గొర్లె కిర్ కుమార్, చిన్న శ్రీనును తాడేపల్లి నుంచి పిలుపు వచ్చిందని అంటున్నారు. చిన్నశ్రీను ఎచ్చెర్ల నుంచి పోటీలో ఉంటారన్న విషయం గొర్లె కిరణ్ కుమార్‌కు ముందే తెలుసని అనుచరులు అంటున్నారు. అయితే సిట్టింగ్ ఎమ్మెల్యేలను అంత సులువుగా మార్చబోని అనుకున్నారు. ఇంతలో ఆయనకు వ్యతిరేకంగా వైసీపీలో గ్రూప్‌లు కూడా ఎక్కువ అయ్యాయి. వారంతా కిరణ్‌ను మార్చాలని పట్టుబడుతున్నారు. వాళ్లకు కనిపిస్తున్న ఆప్షన్ చిన్నశ్రీను. సామాజిక బస్సు యాత్ర విజయవంతం చేసిన కిరణ్‌ను కొనసాగిస్తారన్న వాదన నియోజకవర్గంలో ఊపందుకుంది. చిన్నశ్రీనుకు జెడ్పీ చైర్మన్ ఉంది కాబట్టి కిరణ్‌కు మరో ఛాన్స్ ఇవ్వాలని పార్టీ భావిస్తుందని అంతా నుకున్నారు. కానీ సీఎంవో నుంచి వీళ్లిద్దరికే పిలుపురావడంతో కిరణ్ మార్పు తప్పదా అనే చర్చ నడుస్తోంది.

గ్రూప్ రాజకీయాలకు కేరాఫ్‌గా ఉన్న ఆముదాలవలసలో.. స్పీకర్ తమ్మినేని సీతారాం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. గ్రూప్ రాజకీయాలు ఇక్కడ వైసీపీని ఇబ్బంది పెడుతున్నాయ్. తమ్మినేని కుటుంబసభ్యులు నియోజకవర్గ రాజకీయాల్లో అతిగా జోక్యం చేసుకుంటున్నారనే విమర్శ ఉంది. ఇక్కడ కళింగ సామాజికవర్గ ఓటర్లు చాలా కీలకం. ఐతే కళింగ నేతలే.. తమ్మినేనికి వ్యతిరేకంగా గ్రూపులు కడుతున్నారు. సువ్వారి గాంధీ, చింతాడ రవికుమార్, కోటా బ్రదర్స్.. తమ్మినేనికి సమాంతరంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది ఆముదాలవలసలో వైసీపీకి భారీ మైనస్‌గా మారడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో ఆమదాలవలస నియోజకవర్గంపై ఇంకా క్లారిటీ రాలేదు. వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌గా ఉన్న తమ్మినేని సీతారామ్‌కు టికెట్ వస్తుందా రాదా అనే డైలమా ఇప్పటి వరకు ఉండేది. ఓ దశలో ఆయనకు టికెట్ ఇవ్వడం లేదని కూడా ప్రచారం నడిచింది. అయితే తమ్మినేని వైపే జగన్ మొగ్గు చూపుతున్నారని అంటున్నారు. సర్వేల్లో ఆయన గెలుస్తారని రాకపోయినా కూన రవికుమార్‌ను ఎదుర్కొవడానికి తమ్మినేనే కరెక్టని భావిస్తున్నారట. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని వైకాపా వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి 11 నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జ్‌లను మార్చినప్పుడు తమ్మినేని సీటు కూడా మారుస్తారని అనుకున్నారు. ఆ తర్వాత రోజు సిక్కోలు టూర్‌కు వచ్చిన సీఎం కార్యక్రమాల్లో సీతారాం డల్‌గానే కనిపించారు. దీంతో ఆయనకు ఎసరు తప్పదేమో అనుకున్నారంత. అయితే ప్రత్యామ్నాయం లేదని పోల్ మేనేజ్‌మెంట్ సరిగా చేసుకుంటే సీతారామ్ గెలిచే ఛాన్స్ ఉందని అంటున్నారు. అందర్నీ కొలుపుకొని వెళ్లగలిగితే విజయం పెద్ద విషయం కాదనే భావనతో జగన్ ఉన్నట్లు తెలుస్తుంది. ఆ కోణంలోనే సీతారామ్‌కు ఓకే చేసినట్లు తెలుస్తుంది. అమదాలవలస విషయంలో ఎంపీగా పోటీలో ఉండే వ్యక్తి చరిష్మా తోడైతే స్వల్ప మెజార్టీతో గట్టెక్కొచ్చని జిల్లా నేతలు కూడా చెప్పారట. . శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేయాలని తమ్మినేని సీతారామ్‌కు చెబితే ఆయన కాదన్నారని సమాచారం. ఆ తర్వాత రెవెన్యూమంత్రి ధర్మాన ప్రసాదరావును అడిగారు. ఆయన కూడా అందుకు అంగీకరించలేదు. వీరిద్దరిలో ఎవరు పార్లమెంట్‌కు వెళ్లినా, వారి అసెంబ్లీ స్థానాల్లో కొత్త అభ్యర్థులను ఇప్పటికిప్పుడు నిలపడం కష్టసాధ్యమైన పనే అంటున్నారు జిల్లా లీడర్లు.

అందుకే ఎంపీగా వెళ్లే అభ్యర్థికి సామాజిక బలంతోపాటు ఆర్థిక శక్తి కూడా ఉండేలా చూస్తున్నారు. జిల్లాలో మేజర్ సామాజికవర్గాలుగా ఉన్న కళింగ, వెలమల వైపు నుంచే ఏ పార్టీ అయినా ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపుతోంది. గత కొన్నేళ్లుగా తెలుగుదేశం తరపున వెలమలు, కాంగ్రెస్ తరపున కాళింగులు ఎంపీగా గెలుస్తూవచ్చారు. మూడో ప్రధాన సామాజికవర్గమైన కాపులు వారి ప్రాబల్యం ఉన్నచోట్ల ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్నారు. అయితే ఈసారి కాపు అభ్యర్థిని ఎంపీగా పంపాలని వైసీపీ భావిస్తోంది. దీని వల్ల ఎమ్మెల్యే అభ్యర్థులకు ఓటు పోలరైజ్ అవుతుందని ప్లాన్ చేస్తోంది.

ఇక్కడ టీడీపీకి బలమైన కేడర్ ఉంది. దూకుడు రాజకీయం చేస్తున్న కూన రవికుమార్%ా% మేనమామ తమ్మినేనికి గట్టి పోటీ ఇస్తున్నారు. గ్రూప్ పాలిటిక్స్ లేకపోవడం ఇక్కడ టీడీపీకి కలిసొచ్చే అంశం. జనసేన పరిస్థితి చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్.. జిల్లాలో కీలక నేతగా ఎదిగినా.. క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావాల్సిన పరిస్థితి ఉంది విడిపోయిన జిల్లాలో కాపులు కాళింగుల సంఖ్య సమానంగా ఉంది. ఇప్పుడు వారికి టిక్కెట్ ఇవ్వడం వల్ల ఏఏ నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు గెలుస్తారన్నది తెలాల్సిన లెక్క. పక్క జిల్లా విజయనగరంలో కూడా ఇదే తూర్పుకాపు అభ్యర్థికి ఎంపీగా పంపనుంది. ఇప్పటికే మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ తాను సిద్ధమన్న సంకేతాలు పంపారు. బొత్స తనయుడు డాక్టర్ సందీప్ రాజకీయ ఆరంగేట్రానికి రెడీ అయ్యారు. ప్రస్తుత సిట్టింగ్ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కూడా ఉన్నారు. విజయనగరంలో ఎంపీ టిక్కెట్ ఎవరికి ఇచ్చినా కాపులే అవుతారు. కాబట్టి శ్రీకాకుళం నుంచి తూర్పుకాపులకు ఇవ్వడం ఎంతవరకు పార్టీకి మేలు చేస్తుందనేదే చూడాలి.

శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్, బీజేపీ ప్రభావం చూపించే పరిస్థితుల్లో లేవ్. ఈ రెండు జాతీయ పార్టీలకు సరైన కేడర్, నాయకులు ఇక్కడ లేరు. ఐతే సిక్కోలు రాజకీయ యుద్ధం మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది. అధికార, విపక్షాల్లో గ్రూప్ రాజకీయాలు.. యుద్ధాన్ని మరింత ఆసక్తికరంగా మార్చడం ఖాయంగా కనిపిస్తోంది.

## కస్టమర్లకు డిసిబి గుడ్ న్యూస్ : ఫిక్స్‌డ్ డిపాజిట్లపై భారీగా వడ్డీ రేట్ల పెంపు

హైదరాబాద్ : ఫిక్స్‌డ్ డిపాజిట్ అనేది సురక్షితమైన పెట్టుబడి ఎంపిక. ఇది స్థిరమైన వడ్డీ రేటుతో నిర్ణీత వ్యవధిలో భారీ మొత్తంలో డబ్బు కూడబెట్టుకోవడానికి అనుమతిస్తుంది. ఇది ప్రభుత్వ బ్యాంకులు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ఇండియా పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే హామీతో కూడిన రాబడి పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తారు. ఒక్కో బ్యాంకులో వడ్డీ రేట్లు వేర్వేరుగా ఉంటాయి. కొందరు ఎక్కువ రాబడిని ఇస్తే మరి కొందరు తక్కువ రాబడులు ఇస్తారు. ప్రైవేట్ బ్యాంక్‌లలో డెవలప్‌మెంట్ క్రెడిట్ బ్యాంక్ (డిసిబి) ఎఫ్‌డిలపై అధిక వడ్డీ రేట్లను అందించే ఆర్థిక సంస్థలలో ఒకటి. బ్యాంక్ ఇప్పుడు తన ఎఫ్‌డి వడ్డీ రేట్లు సవరించింది. వడ్డీ రేట్లను 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. ఈ పెంపుపై మరిన్ని వివరాలు... డీసీబీ బ్యాంక్ సాధారణ పౌరులకు 8 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.60 శాతం వడ్డీ రేటును రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్ కోసం అందిస్తోంది. 7 రోజుల నుంచి 45 రోజుల వ్యవధిలో వడ్డీ రేటు సాధారణ పౌరులకు 3.75 శాతం, సీనియర్ సిటిజన్లకు 4.25 శాతం అందిస్తుంది. 6 నెలల నుంచి 10 నెలల లోపు వరకు సాధారణ పౌరులు 6.25 శాతం వడ్డీ రేటు అందుకుంటారు.



# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిశాయి. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్

- కరోనా కేసులతో కుప్పకూలిన మార్కెట్లు
- చివరి రెండు గంటల్లో పతనమైన మార్కెట్లు
- లక్షల కోట్లు ఆవిరి
- 930 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 302 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

930 పాయింట్లు కోల్పోయి 70,506కు పడిపోయింది. నిఫ్టీ 302 పాయింట్లు కోల్పోయి 21,150కి దిగజారింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 427 పాయింట్లు నష్టాలతో తన ప్రయాణాన్ని ముగించగా, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ అత్యధికంగా 1488 పాయింట్లను కోల్పోయింది. ఒకానొక సమయంలో సూచీలు జీవితకాల గరిష్ఠాలను తాకాయి. కానీ, చివరి రెండు గంటల్లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో మార్కెట్లు భారీగా పతనమయ్యాయి. అయితే మార్కెట్ల పతనానికి ఓవర్ వ్యాల్యుయేషన్లు కారణంగా కొందరు భావిస్తున్నారు. వాస్తవానికి సెక్టార్ల వారీగా లాభాలను స్వీకరించేందుకు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడం మార్కెట్లు అమాంతంగా పడిపోవడానికి కారణమని కొందరు నిపుణులు చెబుతున్నారు. కరోనా కేసుల ఆందోళలు మొదలు కావడంతో ముందుగానే ఇన్వెస్టర్లు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో మొత్తానికి అన్ని రంగాల్లోని షేర్లు దలాల్ స్ట్రీట్‌లో రక్తమోడి ఇన్వెస్టర్లకు చెందిన లక్షల కోట్ల సంపదను గంటల్లోనే ఆవిరి చేశాయి. బీఎస్ఈ సెన్సెక్స్‌లో అన్ని కంపెనీలు నష్టాలను చవి చూశాయి. టాటా స్టీల్ (-4.73%), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ (-3.44%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (-3.26%), టెక్ మహీంద్రా (-3.16%), టాటా మోటార్స్ (-3.13%) టాప్ లూజర్స్‌గా నిలిచాయి.

# బోల్తా పడ్డ టెక్ మేజర్ యాక్సెంచర్

### భారత కంపెనీల పరిస్థితి కూడా ఇంతేనా ?



న్యూఢిల్లీ : ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారాన్ని కలిగి గుర్తింపుఉన్న కంపెనీ యాక్సెంచర్. తాజాగా ఇది తన రెండవ త్రైమాసిక ఆదాయ అంచనాలు విడుదల చేసింది. ఈ క్రమంలో కంపెనీ ప్రతికూలతను ఎదుర్కొంటోంది. రెండవ త్రైమాసికానికి వాల్‌స్ట్రీట్ నిపుణుల అంచనాలు అందుకోవడంలో వెనుకబడినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ముందుగానే అంచనా వేసినట్లుగా క్లైంట్లు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు స్థూల ఆర్థిక అనిశ్చితి దీనికి కారణంగా నిలుస్తున్నాయి. వ్యాపారాలు సాధారణంగా తమ వార్షిక బడ్జెట్‌లను ఫిబ్రవరి తరువాత మాత్రమే నిర్ణయిస్తాయి కనుక సేవల వ్యయం సమీప కాలంలో మ్యూట్ చేయబడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా టెక్, మీడియా కంపెనీల్లో బడ్జెట్- సంబంధిత నిర్ణయాధికారం నెమ్మదిగా ఉంటుందని యాక్సెంచర్ సూచిస్తోంది. ఇండియాలో సైతం టెక్ దిగ్గజం టీసీఎస్ అక్టోబర్‌లో ఊహించిన దాని కంటే బలహీనమైన త్రైమాసిక ఫలితాలు నివేదించింది. ఇక మరొక టాప్ ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ తన వార్షిక ఆదాయాల అంచనాలు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా వినియోగదారు కంపెనీలు ఇప్పటికీ విచక్షణతో కూడిన ప్రాజెక్ట్‌లపై ఖర్చు చేయడానికి వెనుకాడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో యాక్సెంచర్ తన రెండవ త్రైమాసిక ఆదాయాన్ని 15.40, 16 బిలియన్ డాలర్ల మధ్య ఉండవచ్చని అంచనా వేస్తోంది. కానీ, విశ్లేషకులు మాత్రం ఇది 16.29 బిలియన్ డాలర్లుగా ఉండవచ్చని అంచనా వేశారు. అంటే తాజా మార్కెట్ అంచనాలను కంపెనీ అందుకోలేదని తెలుస్తోంది. నవంబర్ 30తో ముగిసిన మొదటి త్రైమాసికంలో దాని ఆదాయం 3% పెరిగి 16.2 బిలియన్ డాలర్లుగా నమోదైంది.

# డ్రైవర్‌లెస్ కార్లను భారత్‌లోకి అనుమతించబోం

- డ్రైవర్ల ఉపాధికి నష్టం కలిగించం
- మరోమారు తేల్చి చెప్పిన కేంద్ర మంత్రి గడ్కరి

నాగ్‌పూర్ : డ్రైవర్‌లెస్ కార్లపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరొకసారి కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రైవర్ రహిత కార్లను భారత్ లోకి అనుమతించబోమని తేల్చి చెప్పారు. రోడ్డు భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని నితిన్ గడ్కరీ తెలిపారు. ఐఐఎం నాగ్‌పూర్‌లో నిర్వహించిన జీరో మైల్ సంవాద్ కార్యక్రమంలో మాట్లాడిన గడ్కరి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్రం తీసుకుంటున్న పలు చర్యలను వివరించారు. దేశంలోని రహదారి భద్రత సమస్యల గురించి సమాచారం అందించారు. ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో కార్లలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను ఇన్‌స్టాల్ చేయడం, రోడ్లపై బ్లాక్ స్పాట్‌లను తగ్గించడం, ఎలక్ట్రిక్ మోటార్స్ చట్టం ద్వారా జరిమానాలు పెంచడం వంటి మార్పుల గురించి కూడా ఆయన తెలియజేశారు. ఎలక్ట్రిక్ మోటార్స్ చట్టం ద్వారా జరిమానా పెంచామని మంత్రి తెలిపారు. అంబులెన్స్‌లు, క్రేన్‌లను సిద్ధంగా ఉంచామని, దీనితో అంతా సాఫీగా సాగుతుందని, రోడ్డు భద్రతకు సంబంధించి ప్రతి సంవత్సరం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని గడ్కరీ తెలిపారు. అదే సమయంలో డ్రైవర్‌లేని కార్లు భారతదేశంలోని రోడ్లపై ఎప్పటికీ దిగవని గడ్కరీ స్పష్టం చేశారు. భారతదేశంలో డ్రైవర్‌లెస్ కార్లను ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. దీని వల్ల డ్రైవర్లు ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవర్‌లెస్ కార్లు భారత్‌కు రావడానికి తాను ఎప్పుడూ అనుమతించనని ఆయన చెప్పారు. ఇది ఎంతో మంది డ్రైవర్లను రోడ్డున పడవేస్తుందని, వారికి ఉద్యోగాలు లేకుండా చేస్తుందని, అందుకే డ్రైవర్‌లెస్ కార్లకు అనుమతించబోమని గడ్కరీ వెల్లడించారు. అయితే, టెస్లాను భారతదేశానికి రావడానికి అనుమతిస్తామని



గడ్కరీ చెబుతూనే, వాటిని చైనాలో ఉత్పత్తి చేయడానికి, భారతదేశంలో విక్రయించడానికి అనుమతి లేదని తేల్చి చెప్పారు. అలా చేయడం అసాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

# సాత్విక్-చిరాగ్ జోడీకి ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న

- షమీకి అర్జున అవార్డు
- జాతీయ క్రీడా అవార్డుల ప్రకటన



న్యూఢిల్లీ : 2023 ఏడాదికి గానూ నేషనల్ స్పోర్ట్స్ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశంలోనే క్రీడా రంగంలో అతిపెద్ద పురస్కారం అయిన ఖేల్‌రత్న అవార్డుకు ఇద్దరు బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఎంపిక అయ్యారు. సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ చంద్రశేఖర్ శెట్టికి ఈసారి ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డును ప్రకటించారు. ఇక అర్జున అవార్డుకు మొత్తం 26 మందిని ఎంపిక చేయగా, వారిలో టీమిండియా క్రికెటర్ మహమ్మద్ షమీ కూడా చోటు దక్కించుకున్నాడు. ఈ జాబితాలో పారా ఆర్చర్ శీతల్ దేవి పేరు కూడా ఉంది. మరొక వైపు ఈ జాబితాలో తెలుగు తేజాలు కూడా మెరిశారు. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన టీమిండియా అంధుల క్రికెట్ కెప్టెన్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్ అర్జున అవార్డుకు ఎంపికైన వారిలో ఉన్నారు. వారంతా త్వరలోనే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు. ఈ ఏడాది చైనాలోని హాంగ్జౌ వేదికగా జరిగిన ఆసియా గేమ్స్‌లో సాత్విక్ - చిరాగ్ జోడి భారత్‌కు చరిత్రాత్మక విజయం అందించింది. మరొక వైపు 2023 వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో మహమ్మద్ షమీ అద్భుత బౌలింగ్ ప్రదర్శన చేశాడు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.

వివిధ రంగాల్లో అర్జున అవార్డుల విజేతలు :
ఆర్చరీ – ఓజాస్ ప్రవీణ్, అదితి గోపీచంద్ స్వామి
అథ్లెటిక్స్ – శ్రీ శంకర్, పారుల్ చౌదరి
బాక్సింగ్ – మహ్మద్ హుసాముద్దీన్
చెస్ – వైశాలి
ఈక్వెస్ట్రియన్ – దివ్యకృతి సింగ్
గోల్ఫ్ – దీక్షా దగర్
హాకీ – కృష్ణ బహదూర్, సుశీలా చానులు
కబడ్డీ – పవన్ కుమార్, రితూ నేగీ
ఖో ఖో – నస్రీన్
లాన్ బౌల్స్ – పింకీ
షూటింగ్ – ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, ఈశా సింగ్
స్క్వాష్ – హరిందర్ పాల్ సింగ్ సంధూ
టేబుల్ టెన్నిస్ – అహ్యిక ముఖర్జీ
రెజ్లింగ్ – అంతిమ్ పంగల్, నరోమ్ రోషిబినా దేవి
పారా ఆర్చరీ – శీతల్ దేవి
అంధుల క్రికెట్ – ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి
పారా కనూయింగ్ – ప్రాచి యాదవ్.

ద్రోణాచార్య అవార్డు విజేతలు :
రెజ్లింగ్ – లలిత్ కుమార్
చెస్– ఆర్.బి. రమేశ్
పారా అథ్లెటిక్స్ – మహవీర్ ప్రసాద్ సైని
హాకీ – శివేంద్ర సింగ్
మల్లఖంబ్ – గణేశ్ ప్రభాకర్.

ద్రోణాచార్య అవార్డుల్లో అందించే లైఫ్ టైమ్ కేటగరీ అవార్డులలో గోల్ఫ్ కోచ్ జస్కిత్ సింగ్ గ్రెవాల్, కబడ్డీ కోచ్ భాస్కరన్, టేబుల్ టెన్నిస్ కోచ్ జయంత కుమార్ పుషిలాల్ ఉన్నారు.

ధ్యాన్‌చంద్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు విజేతలు :
బ్యాడ్మింటన్ – మంజూష కన్వర్
హాకీ – వినీత్ కుమార్ శర్మ
కబడ్డీ – కవితా సెల్వరాజ్.

# వేలం తరువాత 10 జట్లలోని ఆటగాళ్ల పూర్తి జాబితా ఇదే



- ఐపీఎల్ వేలంలో అత్యధిక ధర పలికిన మిచెల్ స్టార్క్
- అన్‌క్యాప్డ్ ప్లేయర్ కోసం రూ. 8.4 కోట్లు పెట్టిన చెన్నై
- కమిన్స్ కోసం రూ. 20.5 కోట్లు పెట్టిన సన్‌రైజర్స్

దుబాయి : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలం ముగిసింది. మొత్తం 333 మంది ఆటగాళ్లు మినీ వేలంలో పాల్గొనగా ఫ్రాంచైజీలు తమకు అవసరాలకు తగిన ఆటగాళ్లను ఎంపిక చేసుకున్నాయి. ఈ వేలంలో ఆస్ట్రేలియా పేసర్లు ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్ భారీ ధర పలికారు. కమిన్స్‌ను రూ. 20.5 కోట్లకు సన్‌రైజర్స్ కొనుగోలు చేయగా. స్టార్క్‌ను ఏకంగా రూ. 24.75 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకుంది. కివీస్ బ్యాటర్ డారెల్ మిచెల్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ రూ. 14 కోట్లు ఖర్చు చేసింది. హర్షల్ పటేల్‌ను కింగ్స్ ఎలెవన్ పంజాబ్ రూ. 11.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఈసారి వేలంలో అత్యధిక ధర పలికిన భారత బౌలర్ అతనే. కరేబియన్ బౌలర్ అల్జారీ జోసెఫ్ రూ. 11.50 కోట్లకు ఆర్సీబీ సొంతం చేసుకుంది. ఇక అన్‌క్యాప్డ్ ప్లేయర్ల విషయానికి వస్తే, ఉత్తర ప్రదేశ్‌కు చెందిన పవర్ హిట్టర్ సమీర్ రిజ్వీని చెన్నై సూపర్ కింగ్స్ రూ. 8.4 కోట్లకు కోనుగోలు చేసింది. వేలం తొలి దశలో అమ్ముడుపోని రిలీ రోసోను తదుపరి దశలో పంజాబ్ కింగ్స్ రూ .8 కోట్లకు కొనుగోలు చేయగా, ఒకప్పుడు సన్‌రైజర్స్ జట్టులో కీలక ఆటగాడిగా పేరొందిన మనీష్ పాండేను రూ. 50 లక్షల బేస్ ప్రైజ్‌కే కోల్‌కతా సొంతం చేసుకుంది. వేలం ప్రక్రియ ముగిసిన తరువాత జట్ల వారీ ఆటగాళ్లు ఇలా ఉన్నారు

**సన్‌రైజర్స్ హైదరాబాద్ :**
అయిడెన్ మర్‌క్రమ్, అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, హెన్రిచ్ క్లాసెన్, మయాంక్ అగర్వాల్, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉపేంద్ర యాదవ్, షాబాజ్ అహ్మద్, నితీష్ రెడ్డి, అభిషేక్ శర్మ, వాషింగ్టన్ సుందర్, మార్కో జాన్సెన్, భువనేశ్వర్ కుమార్, సన్వీర్ సింగ్, మయాంక్ మార్కండే, నటరాజన్, ఉమ్రాన్ మాలిక్, ఫజహక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్ (రూ. 6.8 కోట్లు), ప్యాట్ కమిన్స్ (రూ. 20.5 కోట్లు), వనిందు హసరంగ (రూ. 1.5 కోట్లు), జయదేవ్ ఉనద్కత్ (రూ. 1.8 కోట్లు), ఆకాశ్ సింగ్ (రూ. 20 లక్షలు), సుబ్రమణియన్ (రూ. 20 లక్షలు). సన్‌రైజర్స్ వద్ద ఇంకా రూ. 3.2 కోట్ల పర్స్ మిగిలి ఉంది.

**ముంబయి ఇండియన్స్ :**
హార్దిక్ పాండ్య (కెప్టెన్), రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, జస్ప్రీత్ బుమ్రా, డెవాల్డ్ బ్రెవిస్, టిమ్ డేవిడ్, విష్ణు వినోద్, అర్జున్ టెండూల్కర్, శామ్స్ ములానీ, నెహాల్ వధేరా, కుమార్ కార్తికేయ, పియూష్ చావ్లా, ఆకాశ్ మధ్వాల్, రొమారియో షెఫర్డ్, జేసన్ బెహ్రెన్‌డార్ఫ్, గెరాల్డ్ కోయెట్జీ, దిల్షాన్ మధుశంక, శ్రేయస్ గోపాల్, నువాన్ తుషారా, నమన్ ధిర్, అన్షుల్ కాంభోజ్, మహ్మద్ నబీ, శివాలిక్ శర్మ.

**రాయల్ చాలెంజర్స్ బెంగళూరు :**
ఫాఫ్ డు ప్లెసిస్ (కెప్టెన్), విరాట్ కోహ్లి, గ్లెన్ మ్యాక్స్‌వెల్, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, కామెరాన్ గ్రీన్, విల్ జాక్స్, ప్రభు దేశాయ్, మహిపాల్ లామ్రార్, కరణ్ శర్మ, టోప్లే, మనోజ్ భండగే, మయాంక్ దాగర్, వైశాఖ్ విజయ్ కుమార్, ఆకాశ్ దీప్, హిమాన్షు శర్మ, రజన్ కుమార్, అల్జారీ జోసెఫ్, యశ్ దయాల్, టామ్ కర్రన్, లాకీ ఫెర్గ్యుసన్, స్వప్నిల్ సింగ్, సౌరవ్ చుహాన్.

**చెన్నై సూపర్ కింగ్స్ జట్టు :**
మహేంద్ర సింగ్ ధోనీ (కెప్టెన్), రవీంద్ర జడేజా, మొయిన్ అలీ, డెవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబే, దీపక్ చాహర్, మిచెల్ శాంట్నర్, అజింక్య రహానే, ముకేశ్ చౌధరి, పథిరన, థీక్షణ, తుషార్ దేశ్‌పాండే, అజయ్ మండల్, షేక్ రషీద్, రాజ్‌వర్ధన్ హగర్గేకర్, సిమర్‌జిత్ సింగ్, నిశాంత్ సింధు, ప్రశాంత్ సోలంకి, రచిన్ రవీంద్ర, శార్దుల్ ఠాకూర్, డారెల్ మిచెల్, సమీర్ రిజ్వీ, ముస్తాఫిజుర్, అవనిష్ రావు. సీఎస్కే వద్ద ఇంకా కోటి రూపాయల పర్స్ మిగిలి ఉంది.

**గుజరాత్ టైటాన్స్ :**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), మాథ్యూ వేడ్, వృద్ధిమాన్ సాహా, కేన్ విలియమ్సన్, డేవిడ్ మిల్లర్, రాబిన్ మింజ్, అభినవ్ మనోహర్, రాహుల్ తెవాతియా, విజయ్ శంకర్, బి. సాయి సుదర్శన్, దర్శన్ నల్కండే, జయంత్ యాదవ్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, షారుఖ్ ఖాన్, మహ్మద్ షమీ, మోహిత్ శర్మ, నూర్ అహ్మద్, రషీద్ ఖాన్, ఆర్. సాయి కిశోర్, జోషువా లిటిల్, ఉమేశ్ యాదవ్, సుశాంత్ మిశ్రా, కార్తీక్ త్యాగి, మనవ్ సుథార్, స్పెన్సర్ జాన్సన్. గుజరాత్ దగ్గర ఇంకా రూ. 7.85 కోట్ల పర్స్ మిగిలే ఉంది.

**కోల్‌కతా నైట్ రైడర్స్ :**
జేసన్ రాయ్, రహ్మతుల్లా గుర్బాజ్, రింకూ సింగ్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అంగ్‌క్రిష్ రఘువంశీ, కేఎస్ భరత్, మనీష్ పాండే, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, వెంకటేశ్ అయ్యర్, ఆండ్రీ రస్సెల్, అనుకుల్ రాయ్, నితిశ్ రాణా, సునీల్ నరైన్, రమణ్‌దీప్ సింగ్, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, సుయాష్ శర్మ, చేతన్ సకారియా, మిచెల్ స్టార్క్, ముజీబ్ రెహ్మాన్, గస్ అట్కిన్సన్, షకీబ్ హుస్సేన్. కేకేఆర్ వద్ద ఇంకా రూ. 1.35 కోట్ల పర్స్ మిగిలి ఉంది.

**రాజస్థాన్ రాయల్స్ :**
సంజూ శాంసన్ (కెప్టెన్), జోస్ బట్లర్, ధ్రువ్ జురెల్, డొనావాన్ ఫెరీరా, కునాల్ సింగ్ అజయ్ రాథోడ్, షిమ్రన్ హెట్మెయర్, యశస్వి జైశ్వాల్, శుభమ్ దూబే, టామ్ క్యాడ్‌మోర్, రోవ్‌మన్ పావెల్, రవిచంద్రన్ అశ్విన్, రియాన్ పరాగ్, అబిద్ ముస్తక్, ఆడమ్ జంపా, ఆవేశ్ ఖాన్, కుల్దీప్ సేన్, నవదీప్ సైనీ, ప్రసిద్ధ్ కృష్ణ, సందీప్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, యుజ్వేంద్ర చాహల్, నండ్రీ బర్గర్. రాజస్థాన్ దగ్గర కేవలం రూ. 20 లక్షల పర్స్ మిగిలి ఉంది.

**ఢిల్లీ క్యాపిటల్స్ :**
పృథ్వీ షా, రిషభ పంత్, అభిషేక్ పోరెల్, డేవిడ్ వార్నర్, కుమార్ కుశాగ్రా, రిక్కీ భుయ్, స్వస్తిక్ చికారా, షాయ్ హోప్, ట్రిస్టాన్ స్టబ్స్, హ్యారీ బ్రూక్, లలిత్ యాదవ్, మిచెల్ మార్ష్, ప్రవీణ్ దూబే, విక్కీ ఓస్త్వల్, యష్ ధుల్, అక్షర్ పటేల్, సుమిత్ కుమార్, లుంగీ ఎంగిడీ, ముకేశ్ కుమార్, అన్రిచ్ నోకియా, ఇషాంత్ శర్మ, ఖలీల్ అహ్మద్, కుల్దీప్ యాదవ్, రసిఖ్ దార్, ఝె రిచర్డ్‌సన్. ఢిల్లీ క్యాపిటల్స్ వద్ద ఇంకా రూ. 9.90 కోట్ల పర్స్ ఉంది. ఇదే అత్యధికం.

**పంజాబ్ కింగ్స్ :**
శిఖర్ ధావన్, ప్రభుసిమ్రాన్ సింగ్, శివమ్ సింగ్, అథర్వ టైడే, హర్‌ప్రీత్ సింగ్, జితేశ్ శర్మ, జానీ బెయిర్‌స్టో, రిలీ రోసో, లియామ్ లివింగ్‌స్టోన్, రిషి ధావన్, సామ్ కర్రన్, సికందర్ రజా, హర్షల్ పటేల్, క్రిస్ వోక్స్, అశుతోష్ శర్మ, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, శశాంక్ సింగ్, తనయ్ త్యాగరాజన్, నాథన్ ఎల్లిస్, రాహుల్ చాహర్, విద్వత్ కావేరప్ప, అర్షదీప్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, కగిసో రబాడ, ప్రిన్స్ చౌధరీ. పంజాబ్ కింగ్స్ దగ్గర ఇంకా రూ. 4.15 కోట్ల పర్స్ మిగిలి ఉంది.

**లక్నో సూపర్ జెయింట్స్ :**
నికోలస్ పూరన్, కేఎల్ రాహుల్ (కెప్టెన్), క్వింటన్ డికాక్, దేవ్‌దత్ పడిక్కల్, ఆష్టన్ టర్నర్, ప్రేరక్ మన్కడ్, ఆయుష్ బదోనీ, దీపక్ హుడా, క్రిష్ణప్ప గౌతమ్, కృూఎనాల్ పాండ్య, కైల్ మేయర్స్, మార్కస్ స్టోయినిస్, అర్షిన్ కులకర్ణి, డేవిడ్ విల్లే, మహ్మద్ అర్షద్ ఖాన్, మోసిన్ ఖాన్, నవీన్ ఉల్ హక్, అమిత్ మిశ్రా, రవి బిష్ణోయ్, యష్ ఠాకూర్, యుద్ధ్వీర్ సింగ్, మార్క్ ఉడ్, మయాంక్ యాదవ్, శివమ్ మావి, ఎం. సిద్దార్థ్, లక్నో వద్ద ఇంకా రూ. 95 లక్షల పర్స్ మిగిలి ఉంది.

Repco Home Finance
REPCO హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
కడప బ్రాంచ్ : నెం. 42/452-8-1, 1వ అంతస్తు, వాసవీ ప్లాజా, ఎన్‌జిఓ కాలనీ, యూనియన్ బ్యాంక్ ఎదురుగా, కడప - 516 002.

**ఇ-వేలం విక్రయ ప్రకటన**

రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయం.
సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద

**రుణగ్రహీతలు & సహ-రుణగ్రహీతలు** కడప బ్రాంచ్‌లోని **రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** నుండి రుణాలు తీసుకున్నవారు మరియు బాధ్యత వివరాలు ఇక్కడ అందించబడ్డాయి, అయితే కంపెనీ SARFAESI చట్టం కింద నోటీసు జారీ చేసింది మరియు అధీకృత అధికారి తనఖా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకుని జారీ చేశారు. క్రింద పేర్కొన్న తేదీలలో అమ్మకానికి నోటీసు మరియు కంపెనీ ఇప్పుడు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (అమలు) రూల్స్ 2002లోని సెక్షన్ 8 & 9 కింద "షరతు ఉన్నట్లే" మరియు "షరతు ప్రకారంగా" ఆస్తులను విక్రయించాలని నిర్ణయించింది.

**ఇ-వేలం తేదీ/సమయం : 09-01-2024, సమయం : 11.00 a.m 12.00 p.m**
(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)
**ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేదీ మరియు సమయం: 08-01-2024 సా॥ 4.00 గం॥లు**

క్రమ సంఖ్య .1: **రుణగ్రహీత : శ్రీమతి** B. **నందిని,** W/o. శ్రీ B. రెడ్డయ్య మరియు **సహ-రుణగ్రహీత:** శ్రీ B. **రెడ్డయ్య,** S/o. శ్రీ B. గంగయ్య, **డిమాండ్ నోటీసు తేదీ: 14.07.2021,** డిమాండ్ నోటీసు **(లోన్ ఖాతా నం.1761870000547)** ప్రకారం క్లెయిమ్ చేయబడిన మొత్తం **09.07.2021 నాటికి రూ.26,18,812/-**తో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులు. **స్వాధీనం తీసుకున్న తేదీ 05.03.2022,** ప్రస్తుత **బకాయి మొత్తం: 13.12.2023 నాటికి రూ.36,67,715/-.**

**ఆస్తి వివరణ:** కడప జిల్లా, పాత కడప హామ్లెట్, పాత వార్డు నెం.14, కార్పొరేషన్ వార్డు నెం.35, సమీపంలోని డి.నెం.35/102-24-1, దేవుని కడప, ఉక్కయపల్లి గ్రామం వద్ద ఉన్న ఆ మొత్తం ముక్క మరియు ఆస్తి మొత్తం ఫీల్డులు, సై.నెం. 502/1, 502/2 & 503/1, ప్లాట్ నెం. 37, 38, 39 & 40, ఈ ప్లాట్ నెం.37లో, కొంత మేరకు ఎక. 0.02 సెంట్లు మరియు దానిపై నిర్మించిన భవనంతో 945 చ.కి.లింక్‌లు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు : ప్లాట్ నెం.60 సైట్, పశ్చిమం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.37 సైట్‌లో కొంత భాగం & ప్లాట్ నెం.38, దక్షిణం : కాలువ. ఇందులో, తూర్పు - పడమర రెండు వైపులా : 16.77 మీ లేదా 55 అడుగులు, ఉత్తరం - రెండు వైపులా దక్షిణం: 7.11 మీ లేదా 23.4 అడుగులు, మొత్తం విస్తీర్ణం 0.02 సెంట్లు లేదా 945 చ.గ.లు లేదా 142.58 చ.గ.లు.

**రిజర్వ్ ధర : రూ. రూ. 35,00,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 3,50,000/- కనీస బిడ్ ఇంక్రిమెంట్ వ్యయం: రూ.25,000/-**

Sl.No.2: **రుణ గ్రహీత: శ్రీ చెన్నూరు రహమతుల్లా**

**ఇ-వేలం తేదీ/సమయం : 31-01-2024, సమయం : 11.00 a.m 12.00 p.m**
(5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)
**ఇ-టెండర్లు సమర్పించుటకు ఆఖరి తేదీ మరియు సమయం: 30-01-2024 సా॥ 4.00 గం॥లు**

క్రమ సంఖ్య .2: **రుణగ్రహీత: శ్రీ చెన్నూరు రాహమతుల్లా,** S/o. శ్రీ చెన్నూరు అధమ్ సాబ్ మరియు **సహ-రుణగ్రహీత: శ్రీమతి చెన్నూరు గుల్జార్ బేగం,** W/o. శ్రీ చెన్నూరు రహమతుల్లా **డిమాండ్ నోటీసు తేదీ: 05.08.2022. డిమాండ్ నోటీసు** ప్రకారం **క్లెయిమ్ చేసిన మొత్తం (లోన్ అకౌంట్ నెం.1761820000736) 04.08.2022** నాటికి **రూ. 15,34,889/-** స్వాధీనం చేసుకున్న తేదీ **06.07.2023., 15.12.2023** నాటికి ప్రస్తుత **అత్యుత్తమ మొత్తం: రూ .19,73,780/-**

**ఆస్తి యొక్క వివరణ:** కడపా జిల్లా, మైదుకూర్ సబ్ డిస్ట్రిక్ట్, పుల్లూరు గ్రామా పంచాయతీ, ఎసి ఎసి. ఈ క్రింది సరిహద్దుల్లో ఉన్న పులూరు గ్రామ క్షేత్రాల యొక్క S.No.196/B లో 0.02 సెంట్లు లేదా 0.08 హెక్టర్లు: ఉత్తరం: రాస్తా దక్షిణ: యర్రాబల్లె మహమ్మద్ యొక్క ఆస్తి, చమూర్ మాబు చంద్, తూర్పు, తూర్పు: కమలాపు రామ్ మబూసాబ్, : తూర్పు నుండి పడమర రెండు వైపులా 20 అడుగులు లేదా 6.37 మీటర్లు రెండు వైపులా దక్షిణాన 45 అడుగులు లేదా 13.65 మీటర్లు, మొత్తం విస్తీర్ణం ఎక.0.02 సెంట్లు అన్ని సాధారణ మార్గాల హక్కులు మరియు దానికి సంబంధించిన సౌలభ్యం హక్కులు.

**రిజర్వ్ ధర : రూ. రూ. 24,55,000/- EMD (రిజర్వ్ ధరలో 10%) రూ. 2,45,500/- కనీస బిడ్ ఇంక్రిమెంట్ వ్యయం: రూ.15,000/-**

ఇ-వేలం ప్రక్రియ కోసం, దయచేసి M/s కేన్‌బ్యాంక్ కంప్యూటర్ సర్వీసెస్ లిమిటెడ్ (CCSL) శ్రీ ప్రతాప్ కంజిలాల్ - 9832952602, శ్రీ DD పఖారే - 8898418010 ని కలవండి

ఆస్తిని పరిశీలించడానికి ఉద్దేశించిన బిడ్డర్లు బ్రాంచ్ హెడ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, కడపా బ్రాంచ్‌ను సంప్రదించవచ్చు, అన్ని పని దినాలలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు. సంఖ్య 08562224568 & 9703676701 ను సంప్రదించండి.

తేది : 18.12.2023
అధీకృత అధికారి
రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

# రాజ్యసభ ఛైర్మన్‌ను పార్లమెంట్‌లో అవమానించడం దురదృష్టకరం

### ఎంపీల హేళన నేపథ్యంలో ఉప రాష్ట్రపతికి మోడీ ఫోన్

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ను అనుకరిస్తూ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ కల్యాణ్ బెనర్జీ చేసిన మిమిక్రీ తీవ్ర దుమారం రేపింది. దీనిని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎంపీలతో పాటు ఇతర నేతలు కూడా తప్పు పట్టారు. సస్పెండ్ అయిన ఎంపీల ప్రవర్తన సరిగా లేదని బీజేపీ నేతలు మండిపడ్డారు. దీనికి రాహుల్ గాంధీ సహా ఇతర నేతలు వంత పాడడంపై వారు విమర్శలు గుప్పించారు. ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ ట్విట్టర్‌లో స్పందించారు. ఎంపీల ప్రవర్తన ఆమోదయోగ్యంగా లేదని, ఛైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తిని అనుకరిస్తూ హేళన చేయడం సిగ్గుచేటు అని ధన్‌ఖడ్ విరుచుకుపడ్డారు. ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోడీ తనకు ఫోన్ చేసి మాట్లాడారని ధన్‌ఖడ్ వెల్లడించారు. సస్పెన్షన్‌కు గురైన ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో చేసిన దారుణ చర్యలపై మోడీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని ధన్‌ఖడ్ తెలిపారు. ప్రతిపక్ష నేతల అవహేళనలకు తాను కూడా 20 ఏళ్లుగా గురవుతున్నట్లు మోడీ చెప్పారని ధన్‌ఖడ్ తెలియజేశారు. అయితే, ఉప రాష్ట్రపతికి పార్లమెంట్ ఆవరణలో ఇలా జరగడం దురదృష్టకరమని అన్నారని ధన్‌ఖడ్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.



## నిరాధార ఆరోపణలు చేయడం
# సబబు కాదు



● సాక్ష్యాలు ఉంటే తప్పకుండా శిక్షిస్తాం ● ప్రధాని మోడీ స్పష్టీకరణ ● ఇటువంటివి ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బ తీస్తాయని వ్యాఖ్య ● ఉగ్రవాది పన్నూ హత్య కుట్ర పన్నారని అమెరికా ఆరోపణ ● తొలిసారిగా స్పందించిన ప్రధాని

న్యూఢిల్లీ : అమెరికాలో ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు భారతీయుడు కుట్ర పన్నాడని కొన్న రోజుల క్రితం అమెరికా మీడియాలో కథనాలు వెలువడిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ తొలిసారిగా స్పందించారు. నిరాధారమైన ఆరోపణలు చేయడం సబబు కాదని మోడీ స్పష్టం చేశారు. సాక్ష్యాలు ఉంటే తప్పకుండా శిక్షిస్తామని ఆయన చెప్పారు. తాజాగా ప్రముఖ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ విషయం వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే అమెరికా నేరారోపణను ప్రధాని మోడీ ఖండించారు. ఈ వ్యవహారంలో దౌత్యపరమైన ప్రభావాన్ని తగ్గించడానికి ప్రధాని ప్రయత్నించారు. ఏదైనా సాక్ష్యాలను పరిశీలిస్తాను కానీ తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని ఆయన అన్నారు. ఇటువంటి ఘటనలు అమెరికా– భారత్ సంబంధాలను దెబ్బ తీస్తాయని మోడీ అన్నారు. ఎవరైనా తమకు ఏదైనా సమాచారం ఇస్తే తప్పకుండా పరిశీలిస్తామని మోడీ చెప్పారు. 'భారత పౌరుడు ఏదైనా మంచి లేదా చెడు చేసినట్లయితే, మేము దానిని పరిశీలించడానికి సిద్ధంగా ఉన్నాం. మా నిబద్ధత చట్ట పాలనపై ఉంది' అని ప్రధాని స్పష్టం చేశారు. అమెరికాలో ఉగ్రవాది పన్నూ హత్య కుట్రకు సంబంధించి అభియోగాలతో నిఖిల్ గుప్తా అనే భారత సంతతికి చెందిన వ్యక్తిని చెక్ రిపబ్లిక్ అధికారులు అరెస్ట్ చేశారు. హత్య కుట్రను అమెరికా భగ్నం చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. అమెరికన్ అధికారుల ఒత్తిడి మేరకు చెక్ రిపబ్లికన్ అధికారులు ఆ దేశంలో నిఖిల్ గుప్తాను అరెస్టు చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు నిఖిల్ గుప్తా కుటుంబం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. భారత ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ నేపథ్యంలో భారత్–అమెరికా సంబంధాలపై ప్రభావం చూపిస్తుందని యూఎస్ కాంగ్రెస్‌లోని భారతీయ అమెరికన్ చట్ట సభ సభ్యులు హెచ్చరించారు.

## ప్రసంగాన్ని అనువదించాలని కోరిన డీఎంకే నేత

● హిందీ తెలిసి ఉండాల్సిందేనని బీహార్ సీఎం ఫైర్ ● ఇండియా కూటమి సమావేశంలో ఘటన ● నితీశ్ ప్రసంగం అర్థంకాక పోవడంతో ఆర్జేడీ ఎంపీ సాయం కోరిన డీఎంకే నేత టీఆర్ బాలు ● తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నితీశ్ కుమార్ ● జాతీయ భాష హిందీ అందరికీ తెలిసి ఉండాల్సిందేనని వ్యాఖ్య



న్యూఢిల్లీ : హిందీ ప్రసంగాన్ని అనువదించాలన్న డీఎంకే నేత టీఆర్ బాలుపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందీ తెలిసి ఉండవలసిందేనని ఆయన తేల్చి చెప్పారు. మంగళవారం మూడు గంటల పాటు జరిగిన ఇండియా కూటమి సమావేశంలో జరిగింది ఘటన. కూటమిని ఉద్దేశించి నితీశ్ కుమార్ ప్రసంగిస్తున్నప్పుడు డీఎంకే అధినేత, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, టీఆర్ బాలు అక్కడే ఉన్నారు. నితీశ్ హిందీ ప్రసంగం అర్థం కాకపోవడంతో ఆర్జేడీ రాజ్యసభ సభ్యుడు మనోజ్ కే ఝా వైపు చూస్తూ నితీశ్ స్పీచ్‌ను ట్రాన్స్‌లేట్ చేయగలరా అని బాలు అడిగారు. దీనితో ఆయన నితీశ్ అనుమతిని కోరారు. దీనికి నితీశ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, 'మనం మన దేశాన్ని హిందూస్థాన్ అని పిలుస్తాం. హిందీ మన జాతీయ భాష. మనకు ఆ భాష తెలిసి ఉండాలి' అని పేర్కొన్నారు. అంతే కాదు. తన ప్రసంగాన్ని అనువదించవద్దని మనోజ్‌ను నితీశ్ కోరారు.



# దేశంలో కొవిడ్ ఉద్ధృతి

### కొత్తగా 341 మందికి వైరస్ పాజిటివ్

● ఒక్క కేరళలోనే 292 మందికి కరోనా ● వైరస్‌తో ముగ్గురు చనిపోయారని ప్రభుత్వ ప్రకటన ● తెలంగాణలో నాలుగు కేసులు ● కేసుల పెరుగుదలతో కేంద్ర ఆరోగ్య శాఖ అప్రమత్తం ● రాష్ట్రాల అధికారులతో కేంద్ర ఆరోగ్య శాఖ సమీక్ష ● ప్రతి 3 నెలలకు ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలి ● రాష్ట్రాల్లో కొవిడ్ పరీక్షలు పెంచాలి ● సమీక్ష సమావేశంలో రాష్ట్రాలకు కేంద్రం కీలక సూచనలు

న్యూఢిల్లీ : దేశంలో రోజు రోజుకూ కరోనా కేసులు పెరుగుతుండడంతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలతో బుధవారం కొవిడ్ 19 సమీక్ష సమావేశం నిర్వహించింది. కరోనా వైరస్ వ్యాప్తి, దాని నియంత్రణ, కొవిడ్ విజృంభిస్తే ప్రజలను కాపాడేందుకు ఆసుపత్రుల సన్నద్ధతపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ బుధవారం రాష్ట్రాల అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగానే అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు మన్‌సుఖ్ మాండవీయ కీలక సూచనలు చేశారు. ప్రతి 3 నెలలకు అన్ని ఆసుపత్రుల్లో కొవిడ్ మాక్‌డ్రిల్ నిర్వహించాలని సూచించారు. జేన్ 1 సబ్‌వేరియంట్ వ్యాప్తిపై అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలని, అయితే దీని పట్ల ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. దేశంలో వైరస్ వ్యాప్తి పట్ల అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఈ ఉన్నత స్థాయి సమావేశంలో సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు సమష్టిగా పని చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న కేసులతో మళ్లీ కొవిడ్ వ్యాప్తిపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని చెప్పారు. కానీ అదే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రుల సన్నద్ధత, వైరస్ వ్యాప్తిని నిరోధించడం, ప్రజలకు అవగాహన కల్పించడంపై సిద్ధంగా ఉండాలని పిలుపు ఇచ్చారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని మన్‌సుఖ్ మాండవీయ కోరారు.

కరోనా వైరస్ కట్టడికి రాష్ట్రాలకు కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పండగల సీజన్‌తో పాటు చలి కాలం నేపథ్యంలో వైరస్ వ్యాప్తి చెందకుండా అన్ని రకాల నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం విజ్ఞప్తి చేసింది. కొన్ని రోజుల నుంచి దేశంలో మరొక సారి కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేసుల పెరుగుదలకు కొత్త కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్ 1 కారణం అని గుర్తించారు. ఈ క్రమంలోనే వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రజలు మార్గదర్శకాలు పాటించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం లేఖలు రాసింది. రాష్ట్రాల్లో కొవిడ్ పరీక్షలను పెంచాలని అధికారులకు సూచించింది. మరొక వైపు. కరోనా కొత్త వేరియంట్ జేన్ 1 గురించి అంతగా భయపడవలసిన అవసరం లేదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్ఓ) తాజాగా వెల్లడించింది. ఇది ప్రజల ఆరోగ్యంపై అంత పెద్దగా ప్రభావం చూపించదని సంస్థ సూచించింది. ఈ వేరియంట్‌ను వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌గా పేర్కొన్న డబ్ల్యూహెచ్ఓ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లు జేఎన్.1తో పాటు ఇతర వేరియంట్ల నుంచి కూడా రక్షణ కల్పిస్తాయని స్పష్టం చేసింది.

**కొత్తగా 341 మందికి వైరస్ పాజిటివ్**

మంగళవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా 341 మంది కరోనా బారిన పడ్డారు. ఇందులో కేరళలో అత్యధికంగా 292 మందికి వైరస్ సోకింది. ప్రపంచవ్యాప్తంగా కలవరం సృష్టిస్తున్న కొత్త సబ్ వేరియంట్ జేఎన్ 1 భారత్‌లోకి ఎంటరైంది. ఈ నెల 8న కేరళలో తొలి కేసు నమోదు కాగా, రాష్ట్రంలో వైరస్ బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కరోనా బారిన పడి కేరళలో ముగ్గురు చనిపోయారని ఆరోగ్య శాఖ ప్రకటించింది. తెలంగాణలోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటలలో నలుగురికి వైరస్ సోకినట్లు ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. దీనితో రాష్ట్రంలో వైరస్ బాధితుల సంఖ్య తొమ్మిదికి చేరిందని తెలిపింది. తమిళనాడులో 13 మంది, మహారాష్ట్రలో 11 మంది, కర్నాటకలో 9 మంది, పుదుచ్చేరిలో నలుగురు కరోనా బారిన పడ్డారు. దేశంలోని మిగతా రాష్ట్రాలలో పది పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

## బందీల కుటుంబ సభ్యుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి

### కాల్పుల విరమణకు దిగి వచ్చిన ఇజ్రాయెల్

● హమాస్ చెరలో బందీలుగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు ● తమ జైళ్లలో ఉన్న హమాస్ ఉగ్రవాదులను విడిచిపెట్టేందుకూ రెడీ ● వారం రోజుల పాటు కాల్పులు ఆపేస్తామన్న ఇజ్రాయెల్ ● యుద్ధం నుంచి పూర్తిగా వెనుకకు తగ్గితే చూద్దామన్న హమాస్ ● అక్టోబర్ 7 నాటి మారణహోమానికి కారణమైన వారిని అప్పగిస్తే సరేనన్న ఇజ్రాయెల్



జెరూసలెం : హమాస్ చెరలో బందీలుగా ఉన్న వారి కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడి రోజురోజుకు పెరుగుతుండడంతో వారం రోజుల పాటు కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ మేరకు అత్యంత విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్, హమాస్ మధ్య మధ్యవర్తిత్వం వహిస్తున్న ఖతర్ గతంలోనూ ఒక సారి సయోధ్య కుదిర్చి తాత్కాలిక కాల్పుల విరమణకు ఇజ్రాయెల్‌ను ఒప్పించింది. ఈ నేపథ్యంలో హమాస్ చెరలో ఉన్న 40 మంది బందీలను విడిచిపెట్టే షరతుతో వారం రోజుల పాటు కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నట్లు ఖతర్‌కు ఇజ్రాయెల్ చెప్పిందని సమాచారం. హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారిలో చిన్నారులు, మహిళలతో పాటు 60 ఏళ్లు పైబడిన వృద్ధులు కూడా ఉన్నారు. కాల్పుల విరమణకు సిద్ధమైన ఇజ్రాయెల్ తమ జైళ్లలో మగ్గుతున్న పాలస్తీనియన్లను విడిచిపెట్టేందుకు కూడా ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. యుద్ధాన్ని ఇజ్రాయెల్ పూర్తిగా ఆపేస్తేనే బందీల విడుదల సంగతి చూస్తామన్న హమాస్ డిమాండ్‌ను ఇజ్రాయెల్ తిరస్కరించినట్లు సమాచారం. అయితే, తాము పూర్తిగా కాల్పుల విరమణ పాటించాలంటే మాత్రం అక్టోబర్ 7 నాటి మారణహోమానికి కారణమైన వారిని అప్పగించవలసి ఉంటుందని ఇజ్రాయెల్ సరికొత్త ప్రతిపాదన చేసింది. దీనిపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి. అక్టోబర్ 7 ఘటన తరువాత రంగంలోకి దిగిన ఇజ్రాయెల్ మిలిటరీ చేపట్టిన దాడుల్లో ఇప్పటి వరకు దాదాపు 20 వేల మంది ప్రాణాలు కోల్పోయారు. 52 వేల మందికి పైగా గాయాలపాలయ్యారు. కాగా, ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం, గాజా జనాభాలో 80 శాతానికి పైగా అంటే దాదాపు 1.9 మిలియన్ల మంది తరలిపోయారు.

## 3 కొత్త న్యాయ చట్టాలకు
# లోక్‌సభ ఆమోదం



● 141 మంది ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ మధ్య ఆమోదం ● బ్రిటీష్ కాలం నాటి యాక్ట్‌ల స్థానంలో కొత్త చట్టాలు ● న్యాయం చేయడానికే కొత్త చట్టాలు ● హోమ్ శాఖ మంత్రి అమిత్ షా స్పష్టీకరణ

న్యూఢిల్లీ : బుధవారం లోక్‌సభలో మూడు కీలక బిల్లులు ఆమోదం పొందాయి. భారత న్యాయ సంహిత, భారత నాగరిక సురక్ష సంహిత, భారత సాక్ష్య బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. బ్రిటిష్ కాలం నాటి ఐసీపీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో ఈ కొత్త చట్టాలు అందుబాటులోకి రానున్నాయి. పార్లమెంట్ భద్రత ఉల్లంఘనలపై నిరసనల నేపథ్యంలో 143 మంది ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ మధ్య ఈ చట్టాలను ఆమోదించడమైంది. ఈ సందర్భంగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, వందేళ్ల వరకు ఈ చట్టాలు దేశంలో న్యాయ ప్రక్రియలో ఉపయోగపడతాయని చెప్పారు. భారతీయత, భారత రాజ్యాంగం, ప్రజల శ్రేయస్సుకు ఈ మూడు కొత్త చట్టాలు ప్రాధాన్యం ఇస్తాయని అమిత్ షా నొక్కి చెప్పారు. గురువారం) రాజ్యసభలోనూ ఈ మూడు బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి తెలియజేశారు. గత చట్టాలు 150 ఏళ్ల క్రితం నాటివి అని, ఈ కొత్త బిల్లులు న్యాయం చేయడానికే గాని శిక్షించడానికి కాదని అమిత్ షా స్పష్టం చేశారు. ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యం కల్పించేలా ఈ చట్టాల్లో మార్పులు చేశామని యన చెప్పారు. కొత్త క్రిమినల్ చట్టాలకు ఫుల్ స్టాప్ పెట్టే ప్రతి కామాను తాను దాటానని, ఇవి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కొత్త చట్టాల ప్రకారం నేర దర్యాప్తుకు కాల పరిమితి కేటాయిస్తారు.

ఎవిడెన్స్ యాక్ట్ నుంచి 5 సెక్షన్లను, ముఖ్యంగా దేశద్రోహ సెక్షన్‌ను తొలగించారు. దేశానికి వ్యతిరేకంగా చేసే చర్యలకు శిక్ష కొనసాగింపు ఉంటుంది. మూక దాడికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష లేదా ఉరిశిక్ష విధిస్తారు. సామూహిక అత్యాచారినికి 20 ఏళ్ల జైలు శిక్ష లేదా జీవితకాలం జైలు శిక్ష. డిజిటల్ ఎవిడెన్స్‌ను పరిగణనలోకి తీసుకునేలా కొత్త చట్టాల్లో మార్పులు చేశారు. దేశద్రోహ కేసుకు జీవిత ఖైదు నుంచి ఏడు సంవత్సరాల జైలు శిక్షకు మార్చారు. నేరం చేసి పారిపోయిన వారు 90 రోజుల్లో లొంగిపోవాలి, లేకపోతే వారి తరఫున ప్రభుత్వ న్యాయవాదిని పెట్టి, తీర్పు వెలువరిస్తారు. దోషులను విదేశాల నుంచి తీసుకువచ్చి ఉరిశిక్ష వేస్తామని అమిత్ షా చెప్పారు. మైనర్ బాలికపై అత్యాచారానికి జీవిత ఖైదు, ఒకవేళ బాలిక చనిపోతే ఉరిశిక్ష విధిస్తారు. మహిళలకు ఈ–ఎఫ్ఐఆర్ నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. దర్యాప్తు, సోదాల్లో వీడియోగ్రఫీ తప్పనిసరి చేశారు. ఎవరైనా ఎక్కడి నుంచైనా జీరో ఎఫ్ఐఆర్ దాఖలు చేయవచ్చు, 24 గంటల్లో దానిని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు మార్చుకోవచ్చు. నిరాధారంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టుకోవడానికి వీలు లేదు. అరెస్ట్ అయిన వారి కేసు వివరాలను కుటుంబ సభ్యులకు తెలిపేందుకు ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒక అధికారిని నియమిస్తారు. ఆర్థిక నేరస్తుల ఆస్తులను వేలం వేసి ప్రభుత్వ ఖజానాకు ఆ డబ్బును మళ్లిస్తారు. నేరం సందర్భంగా పట్టుకున్న వాహనాలను కోర్టు ద్వారా 30 రోజుల్లో అమ్మేయాలని నిర్ణయించారు. పోలీస్ స్టేషన్లను ఆధునికీకరణ చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఏడు సంవత్సరాల జైలుశిక్ష పడే కేసుల్లో ఫోరెన్సిక్ టీమ్స్ దర్యాప్తు తప్పనిసరి చేశారు.


## పార్లమెంటు ఎన్నికల్లో పోటీకి రెడీ

● మరో పోరుకు సిద్ధమంటున్న ఈటల రాజేందర్ ● అధిష్టాన వర్గం ఆదేశిస్తే ఎక్కడి నుంచైనా పోటీకి సిద్ధం అని పేర్కొన్న మాజీ మంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పార్టీ ఆదేశిస్తే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తానని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చెప్పారు. హన్మకొండ జిల్లా కమలాపూర్లో ఆయన మీడియా ప్రతినిధులతో బుధవారం మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ముందుకు వెళ్తామన్నారు. పోటీ చేయాలా వద్దా, ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది బీజేపీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. వ్యక్తుల పట్ల పార్టీ దగ్గర అపారమైన సమాచారం ఉంటుందన్నారు. 2021 ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత హుజూరాబాద్ నియోజకవర్గంపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పగబట్టారని ఈటల ఆరోపించారు. కేసీఆర్‌ఎమ్మెల్యే హక్కులను హరించారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. గెలిచిన ఎమ్మెల్యే బాధ్యతలను నిర్వర్తించకుండా అడ్డుకున్నారన్నారు. జిల్లా నుంచి నియోజకవర్గ స్థాయి అధికారులకు ఆంక్షలు విధించారని ఆరోపించారు. నాడు కల్యాణలక్ష్మి చెక్కులపై సంతకాలు చేసేది తానైతే,పంపిణీ చేసేది బీఆర్‌ఎస్వాళ్లని చెప్పుకొచ్చారు. ఎక్కడ అధికారికమైన కార్యక్రమాలను నిర్వహించలేకపోయామని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. తనపై అప్పటి ప్రభుత్వం పగబట్టిందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇంతటి చీకటి పరిపాలన చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని ఈటల రాజేందర్ విమర్శించారు.

## కాళ్వేశరం ప్రాజెక్టులో భారీ అవినీతి : రఘునందన్ రావు



కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని, దీనిపై ప్రధాని నరేంద్ర మోడీకి సీఎం రేవంతడ్డి లేఖ రాయాలని బీజేపీ దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందనవ్రు సూచించారు. మోడీకి లేఖ రాస్తే సీబీఐతో విచారణ జరిపించే విషయంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్ట్విషయంలో సమీక్ష నిర్వహిస్తే అసలు దోషులు బయటపడతారని అన్నారు. అన్ని సాక్ష్యాధారాలతో కాళేశ్వరం ప్రాజెక్టులో మెగా కంపెనీ చేసిన అవినీతిపై సీబీఐతో దర్యాప్తు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రానికి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్పై 2008 వైఎస్రాజశేఖర్రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే సమీక్ష జరిగింది. నాడు రూ.17,800 కోట్లతో 160 టీఎంసీలతో ప్రాజెక్టుకు ప్రతిపాదన జరిగింది. 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రణాళిక చేశారు. దీంతో పాటు 2 లక్షల ఎకరాల ఆయకట్టు పెంచేలా మరోసారి ప్రతిపాదన చేశారు. మరో 20 టీఎంసీలు పెంచి రూ.38 వేల కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రాజెక్టు పనుల కోసం గుత్తేదారులకు రూ.11 వేల కోట్లు చెల్లింపులు జరిగాయని రఘునందన్ రావు వివరించారు. అయితే, 2016లో కేసీఆర్ హయాంలో ప్రాజెక్టు డిజైన్ మార్చారని రఘునందనవ్రు పేర్కొన్నారు. రూ.63 వేల కోట్లతో ప్రాజెక్టు డీపీఆర్కు ప్రతిపాదనలు పెట్టారని ఆరోపించారు. తర్వాత ప్రాజెక్టు వ్యయాన్ని రూ.80 వేల కోట్లకు పెంచారని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రాజెక్టు వ్యయాన్ని రూ.1.05 కోట్లకు పెంచిందని రఘునందన్ రావు పేర్కొన్నారు.

## మన దరిద్రానికి మనమే కారణం


● పాక్ ఆర్థిక పరిస్థితిపై నవాజ్ షరీఫ్ ● ఇండియా, అమెరికా కారణం కాదన్న మాజీ ప్రధాని ● ప్రజలపై ప్రభుత్వాలను రుద్దవద్దని ఆర్మీపై పరోక్ష విమర్శలు ● ఆర్మీ నిర్ణయాలకు వంత పాడుతారని జడ్జిలపై ఆరోపణలు



ఇస్లామాబాద్ : పాకిస్తాన్ దివాలా తీయడానికి కారణం ఇండియా, అమెరికా కాదని ఆ దేశ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్పష్టం చేశారు. మన దరిద్రానికి మనమే కారణమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మన కాళ్లను మనమే నరుక్కున్నామంటూ పరోక్షంగా మిలిటరీపై తీవ్ర విమర్శలు చేశారు. 2018 ఎన్నికల్లో రిగ్గింగ్ జరిపి, వారికి (ఆర్మీ) నచ్చిన ప్రభుత్వాన్ని తీసుకువచ్చి ప్రజల నెత్తిన రుద్దారని మండిపడ్డారు. దీనితో దేశం ఆర్థికంగా దివాలా తీసిందని, ప్రజలు కష్టాల పాలయ్యారని ఆరోపించారు. ఈమేరకు మంగళవారం తన పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ ముస్లిం లీగ్– నవాజ్ (పీఎంఎల్–ఎన్) పార్టీ అధినేత నవాజ్ షరీఫ్ పాక్‌కు మూడు సార్లు ప్రధానిగా సేవలు అందించారు. జనవరిలో జరగనున్న ఎన్నికల్లో గెలిచి మరొక సారి ప్రధాని కావాలని ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల్లో పీఎంఎల్– ఎన్ పార్టీ టిక్కెట్ ఆశిస్తున్న వారితో ఆయన తాజాగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నవాజ్ మాట్లాడుతూ, పాక్ ప్రస్తుత పరిస్థితికి, ప్రజల కష్టాలకు పక్క దేశాలు కారణం కాదని వ్యాఖ్యానించారు. దేశంలో న్యాయ వ్యవస్థ కూడా ఆర్మీకి వంత పాడుతోందని, ఆర్మీ నిర్ణయాలకు జడ్జిలు తల ఊపుతారని విమర్శించారు. రాజ్యాంగ అతిక్రమణ జరుగుతున్నా కల్పించుకోరని, పార్లమెంట్ రద్దు చేస్తున్నామని ఆర్మీ ప్రకటన చేయగానే జడ్జిలు ఆమోదముద్ర వేస్తారని నవాజ్ షరీఫ్ మండిపడ్డారు. అటువంటి నిర్ణయాలే దేశాన్ని అధోగతి పాలు చేశాయని, ప్రజలను మరింత కష్టాల్లోకి నెట్టాయని షరీఫ్ ఆరోపించారు.

## దేశాధ్యక్ష పదవిని చేపట్టేందుకు
# ట్రంప్ అనర్హుడు

● ట్రంప్‌కు భారీ షాకిచ్చిన కొలరాడో సుప్రీం కోర్టు ● కొలరాడో రాష్ట్రం నుంచి పోటీ చేయకుండా నిషేధం విధించిన కోర్టు ● ఇలాంటి తీర్పు ఇవ్వడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి



కొలరాడో : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కొలరాడో సుప్రీం కోర్టు భారీ షాక్ ఇచ్చింది. వచ్చే ఏడాది జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో కొలరాడో రాష్ట్రం నుంచి పోటీ చేయకుండా కోర్టు అనర్హత వేటు వేసింది. 2021 జనవరి 6న యూఎస్ క్యాపిటల్‌పై ట్రంప్ మద్దతుదారుల దాడి నేపథ్యంలో ఆయనపై కోర్టు నిషేధం విధించింది. అమెరికా రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం దేశాధ్యక్ష పదవిని చేపట్టేందుకు ట్రంప్ అనర్హుడని కోర్టు ప్రకటించింది. కోర్టు ఇటువంటి తీర్పు ఇవ్వడం అమెరికా చరిత్రలోనే ఇదే తొలిసారి. అయితే, ఈ తీర్పుపై అమెరికా సుప్రీం కోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశాన్ని ట్రంప్‌కు కొలరాడో సుప్రీం కోర్టు ఇచ్చింది. కొలరాడో కోర్టు తీర్పు ప్రభావం వచ్చే ఏడాది మార్చి 5న జరగనున్న కొలరాడో రిపబ్లికన్స్ ప్రైమరీ బ్యాలట్‌పై మాత్రమే కాకుండా నవంబర్ 5న జరిగే ఎన్నికలపై కూడా తీవ్రంగా ఉండబోతోంది.

## కేసులు నిజమే... పరారీలో లేను

### అసత్య ప్రచారాన్ని ఖండించిన కొడంగల్ నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేసిన బాబా ఫసియుద్దీన్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ : పోలీసులు తన కోసం గాలిస్తున్నారు అంటూ, తాను పరారీలో ఉన్నానంటూ వస్తున్న అసత్య ప్రచారాన్ని జిహెచ్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో కోస్గి బి ఆర్ ఎస్ ఇన్ ఛార్జ్ ఉన్నందున ఇరు పార్టీల మధ్య జరిగిన ఘర్షణలో బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు అయిందని, అందులో తన పేరు కూడా ఉందని ఆయన వివరణ ఇచ్చారు. ఆ కేసు నమోదు కూడా దాదావు 20 రోజులు పైగానే అవుతుందని, కానీ కొంతమంది కొత్తగా దాన్ని తెరపైకి తీసుకువచ్చి తప్పుడు ప్రచారం చేయించడం బాధాకరమన్నారు. పోలీసులు ఎవరు తన ఇంటికి రాలేదని, ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని ఆయన స్పష్టత ఇచ్చారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీ నేతలపై కేసులు నమోదవడం సహజమని బాబా అన్నారు. ఉద్యమకారులు కేసులకు భయపడి పారిపోరని గుర్తు చేశారు.

# వంద రోజుల్లో రాష్ట్రానికి పట్టిన శని వదిలించుకోబోతున్నాం

**శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు**



నెల్లిమర్ల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ఉద్యమాల పురిటిగడ్డ ఉత్తరాంధ్రలో నిర్వహిస్తున్న యువగళం-నవశకం కార్యక్రమం దేశ రాజకీయ చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలుస్తుందని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్నాయుడు అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గంలోని పోలిపల్లిలో యువగళం-నవశకం పేరుతో భారీ బహిరంగ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్నాయుడు మాట్లాడుతూ జనవరి 27న కుప్పంలో మొదలైన యువగళానికి చిత్తూరు చిందులేసింది. కడప కదిలింది. కర్నూలు కన్నుల పండువగా మారింది. అనంతపురం ఆత్మీయతను చాటుకుంది. నెల్లూరు నడుం బిగించింది. ఒంగోలు ఉరకలేసింది. గుంటూరు గర్జించింది. కృష్ణా జిల్లా కృష్ణమ్మలా కరుణ చూపించింది. గోదావరి గర్జించింది. విశాఖపట్నం విజృంభించింది. విజయనగరం విజయ పతాకాన్ని ఎగురవేసింది. శ్రీకాకుళం శంఖారావంతో పూనుకుని యావత్ ఉత్తరాంధ్ర కూడా ఉత్సాహంతో ఉద్యమిస్తూ ముందుకు నడుస్తోంది. యువగళం ముగింపు కాదు. ఇప్పటి నుంచే ఆరంభమవుతుందన్నారు. ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ 100 రోజులు ఓపిక పడితే టీడీపీ -జనసేన ప్రభుత్వం వస్తుంది. పేదలు, బడుగు బలహీనవర్గాలు, దళితులు, యువత, రైతులకు మంచి జరుగుతుంది. పోలవరం పూర్తి చేసుకుందాం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిద్దాం. వంద రోజుల్లో రాష్ట్రానికి పట్టిన శని వదిలించుకోబోతున్నామని రామ్మోహన్ నాయుడు అన్నారు. టీడీపీ , జనసేన కార్యకర్తల కేరింతలతో సభా ప్రాంగణం సందడిగా మారింది.

# ప్రతి ఏటా డిసెంబర్‌లో ఆడుదాం ఆంధ్రా

● పండుగలా నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్లకు సీఎం జగన్ ఆదేశాలు ● మహిళల భాగస్వామ్యానికి ప్రాధాన్యతనిస్తూ యువతకోసం నాణ్యమైన కిట్ల పంపిణీ ● ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో మునుపెన్నడు జరగని క్రీడా సంబరాలను గ్రామ వార్డు సచివాలయాలనుంచి రాష్ట్ర స్థాయి క్రీడా వేదిక వరకు, యువతను క్రీడా రంగంలో సమున్నతంగా ప్రోత్సహిస్తూ మరింత మెరుగైన క్రీడా ప్రమాణాలను అందించేందుకు ఉద్దేశించిన క్రీడా మహోత్సవమైన ఆడుదాం ఆంధ్రను విజయవంతం చేద్దామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి యువతకు పిలుపు నిచ్చారు. యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన క్రీడా మహోత్సవమే 'ఆడుదాం ఆంధ్రా' అన్నారు. ఆడుదాం ఆంధ్రా కోసం జాతీయ అకాడమీలు, చెన్నై సూపర్ కింగ్స్, ప్రైమ్ వాలీబాల్, ప్రో-కబ్బాడి వంటి ఫ్రాంచైజీలతో ఏపీ ప్రభుత్వ అనుసంధానమవుతుందన్నారు. ఏపీ నుంచి మరింతమంది పీవీ సింధులు, కిదాంబి శ్రీకాంత్లు, అంబటి రాయడులు తయారుకావాలనే లక్ష్యంతో ఆడుదాం ఆంధ్రా ఉంటుందన్నారు. బుధవారం తాడేపల్లిలో క్యాంప్ కార్యలయంలో సీఎం జగన్ కలెక్టర్లతో 'ఆడుదాం ఆంధ్ర' సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో క్రీడా మంత్రి ఆర్కే రోజా, మంత్రి బొత్స సత్యనారాయణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్(శ్యాప్) బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రభుత్వ కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, స్పోర్ట్స్ అథారిటీ వీసీ ఎండీ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఆడుదాం ఆంధ్ర బ్రాండ్ అంబాసిడర్లు పీవీ సింధు, జ్యోతి సురేఖ, అంబటి రాయుడు, కాదంబి శ్రీకాంత్, సాకేత్ మైనేని, షేక్ జాఫ్రిన్ హాజరు కావడం గమనార్హం. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, ప్రైమ్ వాలీబాల్, ప్రో-కబ్బాడీ ప్రతినిధులు కూడా సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్నారు.

**క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించాలి :** ఈ క్రీడా టోర్నమెంట్లలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని, బాలికలు క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించాలని సీఎం జగన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నాణ్యమైన కిట్లను పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక హక్కు అని సీఎం పేర్కొన్నారు. యువతకోసం ఈ కార్యక్రమాన్ని పండుగులా చేయాలని, ఆ తరహా అవగాహన కల్పించేలా అన్ని ప్రభావవంతమైన చర్యలు తీసుకుంటామని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఇది ప్రభావవంతంగా జరిగేలా వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఇక నుంచి ఆడుదాం ఆంధ్రను ప్రతి ఏటా డిసెంబర్లో నిర్వహిస్తాం. వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం డిసెంబర్లో నిర్వహించాలని యోచిస్తోందని, ముమ్ముందు ఆడుదం ఆంధ్రను శాశ్వత కార్యక్రమంగా చేస్తామని, ప్రతి సంవత్సరం డిసెంబర్లో నిర్వహిస్తామని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించటంలో, ప్రతి వ్యక్తి ఫిట్గా, చురుకుగా ఉండటంలో క్రీడల ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. క్రమశిక్షణ, అంకితభావం, క్రీడాస్ఫూర్తి వంటి సాఫ్ట్ స్కిల్స్ నేర్పేందుకు క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఏపీకి చెందిన ప్రముఖ క్రీడాకారులతో సీఎం జగన్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా వెనుక ఉన్న లక్ష్యం మరెన్నో పీవీ సింధు(లు), కిదాంబి శ్రీకాంత్(లు) రావాలి, అంబటి రాయడు(లు) వంటి వాడు ఆంధ్ర ప్రదేశ్ నుండి ఉద్భవించనున్నారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**అవకాశాలను అందించటమే లక్ష్యం :** ఆడుదాం ఆంధ్ర కోసం 1.19 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడుదం ఆంధ్రా క్రీడా పండుగను మెగా-హిట్గా మార్చడానికి సన్నద్ధమవుతోందని పేర్కొన్నారు. దిగ్గజ చెన్నై సూపర్ కింగ్స్, ప్రో-కబడ్డీ మరియు ప్రైమ్ వాలీబాల్, పీవీ సింధు, శ్రీకాంత్ కిదాంబితో సహా క్రీడా ఫ్రాంచైజీలతో రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా సహకారాన్ని ఏర్పరచుకుందని తెలిపారు. అదనంగా, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్, ఆంధ్రా ఖో-ఖో అసోసియేషన్, ఆంధ్రా కబడ్డీ అసోసియేషన్, ఆంధ్రా వాలీబాల్ అసోసియేషన్ కూడా రాష్ట్రంలోని ప్రతిభావంతులైన క్రీడాకారుల కోసం వేతుకుతున్నారని అన్నారు. ఇంతటి గొప్ప భాగస్వామ్యం మన రాశ్ట్రంలోని అట్టడుగు స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి అసమానమైన జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపును, అవకాశాలను అందించటమే లక్ష్యంగా పెట్టుకున్నాని తెలిపారు. యువ ఔత్సాహికుల నుంచి విశేష స్పందన : ప్రతి సంస్థ నుండి ఫ్రాంచైజీ ప్రతినిధులు నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే మ్యాచ్లను నిశితంగా పర్యవేక్షిస్తారు. అసాధారణమైన నైపుణ్యాలను ప్రదర్శించేవారిని, నిజమైన క్రీడాస్ఫూర్తి కలిగి ఉన్నవారిని, అట్టడుగున ఉన్న ప్రతిభావంతుల కోసం వారు చురుకుగా వెలికితీసే లక్ష్యంగా పని చేయబోతున్నారు. టాలెంట్ సెర్చ్ ఇనిషియేటివ్ని మెరుగుపరచడానికి, ఆంధ్రప్రదేశ్కి చెందిన ఆడుదం ఆంధ్రా బ్రాండ్ అంబాసిడర్లు, ప్రసిద్ధ బ్యాడ్మింటన్ క్రీడాకారులు శ్రీకాంత్ కిదాంబి, పీవీ సింధు కూడా అసాధారణమైన బ్యాడ్మింటన్ క్రీడాకారులను గుర్తించి వారిని ఎదుగుదలకు సాయం చేయనున్నారు. మూల్యాంకన ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎంపికైన అథ్లెట్లు క్రీడల్లో కెరీర్ను నిర్మించుకోవడంలో వారికి వివిధ అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం నుండి సమగ్ర మద్దతును అందజేస్తారు. అడ్మిషన్, రిజిస్ట్రేషన్ ప్రాసెస్లలో సహాయం, ప్రొఫెషనల్ స్పోర్ట్స్ ట్రైనింగ్కు యాక్సెస్ మరియు ప్రతిష్టాత్మక స్పోర్ట్స్ అకాడమీలలో చేరడానికి అవకాశాలను అందించడం నుండి, ప్రభుత్వం ఎంపిక చేసిన అభ్యర్థులను అంతటా నిర్వహిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా మహోత్సవానికి యువ ఔత్సాహికుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రభుత్వం స్పోర్ట్స్ ఫెస్టివల్ కోసం రిజిస్ట్రేషన్ వ్యవధిని పొడిగించినందున రిజిస్ట్రేషన్ కౌంట్ 1.19 కోట్లకు పెరిగిందన్నారు.

## పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం

**రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**



న్యూఢిల్లీ, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు భవనాలు, కంప్యూటర్లువంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సాయం చేస్తుందని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ వెల్లడించారు. రాజ్య సభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి. విజయ సాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆర్జీఎస్ఏ పథకాన్ని పునరుద్ధరిస్తూ 2022-23 నుంచి 2025-26 వరకు అమలు చేయడానికి ఆమోదించినట్లు తెలిపారు. పంచాయతీలు రాష్ట్ర పరిధిలోని అంశం, పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ఆయా రాష్ట్రాలదే అయినప్పటికీ ఈ పథకంలో భాగంగా పంచాయతీల పని తీరును ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు తమ వార్షిక కార్యాచరణ ప్రణాళికలో ప్రతిపాదించిన విధంగా సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ పరిమితస్థాయిలో ఆమోదించిన మేరకు పంచాయతీలకు మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. దేశంలో ఈశాన్య రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టిసారిస్తూ ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు వాటి పరిధిలోని పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చేస్తున్న ప్రయత్నాలకు తమ మంత్రిత్వ శాఖ ద్వారా సహకారం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్లో 1,893 పంచాయతీలకు సొంత భవనాలు, 3,858 పంచాయతీల్లో కంప్యూటర్లు లేవని మంత్రి తెలిపారు.

## సీఎం రేవంత్, హరీష్ రావుల మధ్య మాటల యుద్ధం

● కాళేశ్వరంపై వెంటనే సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
● నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందన్న హరీష్‌రావు
● సభను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీష్‌పై సీఎం రేవంత్ ఆరోపణ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మధ్య మాటల యుద్ధం నడిచింది. కాళేశ్వరంపై వెంటనే సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని.. నిప్పులో కాల్చితేనే బంగారం విలువ తెలుస్తుందని ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. కొత్త సీఎంకు విషయం అర్థం కావడానికి కొంత సమయం పడుతుందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ కింద తీసుకున్న అప్పు కేవలం కాళేశ్వరం కోసమే ఖర్చు చేయలేదన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు కూడా ఖర్చు చేశామన్నారు. మీ విజ్ఞతను వినియోగించి సంపదను సమకూర్చుకోండి.. కానీ మా మీద నెపం నెట్టి తప్పించుకోకండి. రాష్ట్ర పరపతిని దిగజార్చకండి. రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేయకండి అంటూ హరీష్‌రావు హితవుపలికారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. 2014నుంచి 16వరకు హరీష్ రావు నీటిపారుదుల శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కేసీఆర్ చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా తొమ్మిదిన్నర ఏళ్ళు వారి కుటుంబం తప్ప మరెవరు చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.80 వేల కోట్లు కాదు. కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్‌కు రూ.97,449 కోట్లు. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత ఖర్చు చేసింది. హరీష్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. 2014కు ముందు ప్రజలు మంచినీరు తాగలేదా? బీఆర్ఎస్ వచ్చాకనే మంచినీళ్లు తాగినట్లు చెబుతున్నారు. మిషన్ భగీరథ వల్ల ఐదు వేల కోట్ల ఆదాయం వస్తుందని మభ్యపెట్టి లోన్లు తెచ్చారు. అప్పులు చేసిన విషయాన్ని అంగీకరించకుండా దబాయిస్తున్నారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కూపంగా మార్చారని కాగ్ చెప్పింది అని సీఎం రేవంత్ పేర్కొన్నారు

## బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పులకుప్పగా మారింది

● రైతులకు కేంద్రం రూ.25 వేలకు పైగా ఇస్తోంది
● బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులకుప్పగా మారిందని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. అందుకే అమలు కానీ హామీలను ఇవ్వవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నామని ఏలేటి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్నీ కలిపి ఏడాదికి రూ.25వేలకు పైగా ఇస్తోందన్నారు. కేంద్రం నుంచి తెలంగాణలో 39 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నట్లు వెల్లడించారు. న్యాయపరంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కంటే ఎక్కువగానే తెలంగాణకు వచ్చాయని తెలిపారు. మోటార్లకు మీటర్లు పెట్టమని కేంద్రం చెప్పిందని మాజీ మంత్రి హరీశ్ రావు అవాస్తవాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు..అబద్దాలతో హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టమని కేంద్రం చెప్పిందన్న దానికి హరీశ్ రావు ఆధారాలు చూపించాలని సవాల్ చేశారు. మీటర్లు తప్పనిసరిగా పెట్టాలని కేంద్రం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్నారు. కేంద్రం తెలంగాణకు లక్షల కోట్లు ఇస్తున్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. వచ్చే ఆదాయంలో 30 శాతం మాత్రమే ప్రజలకు చేరువవుతోందన్నారు. ముప్పై శాతం నిధులతో అమలు కానీ హామీలు ఎలా ఇచ్చారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇష్టారీతిన హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేసే పరిస్థితి లేదన్నారు. కేవలం అధికారంలోకి రావడానికి మాత్రమే హామీలు ఇచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి వంద రోజుల సమయం ఇస్తామని, హామీలు అమలు కాకపోతే ప్రజాపోరాటం చేస్తామన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు

## ఉచిత బియ్యం మాత్రమే ఇచ్చాయి

● పౌర సరఫరాల శాఖకు బియ్యంపై రాయితీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు
● బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం



తెలంగాణ బ్యూరోప్రతినిధి : బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత బియ్యం మాత్రమే ఇచ్చాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బియ్యంతో పాటు కొన్ని నిత్యావసర సరుకులు కూడా ఇచ్చిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పౌర సరఫరాల శాఖ రూ.56 వేల కోట్ల అప్పుల్లో ఉన్నట్లు తెలిపారు. పౌర సరఫరాల శాఖకు బియ్యంపై రాయితీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని మండిపడ్డారు. ధాన్యం డబ్బులను కేంద్ర ప్రభుత్వం సకాలంలో చెల్లించలేదని విమర్శించారు. పదేళ్లలో తెలంగాణను అప్పులమయం చేశారని, కేసీఆర్ హయాంలో తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పారు... కానీ అందులో వాస్తవం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. పేదల కోసం ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. అప్పుల బారినపడి గ్రామాల్లో సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. అసలు గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ లేదన్నారు. తెలంగాణ ఎక్కడ నెంబర్ వన్ అయింది? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 75 లక్షల కుటుంబాలు బీపీఎల్ కింద ఉన్నట్లు తెలిపారు. అన్ని రాష్ట్రాలలో ఐటీ అభివృద్ధి జరిగినట్లే ఇక్కడా జరిగిందన్నారు. బీఆర్ఎస్ చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదని ఆరోపించారు.

## అసెంబ్లీలో రాజగోపాల్ రెడ్డి, హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం

**హరీశ్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన స్పీకర్**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్ గా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై రేవంత్ ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. దీనిపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తనకు మంత్రి పదవి ఇవ్వరని హరీశ్ రావు అన్నారని... హరీశ్ రావు ఎంత బాగా పని చేసినా ఆయనకు కేసీఆర్ సీఎం పదవిని ఇవ్వరని రాజగోపాల్ రెడ్డి అన్నారు.

ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం తెలిపిన హరీశ్.... రూ. 50 కోట్లు ఇచ్చి పీసీసీ పదవినికి కొనుక్కోవాల్సిన ఖర్మ మాకు పట్టలేదని పరోక్షంగా సీఎం రేవంత్ గురించి వ్యాఖ్యానించారు. హరీశ్ వ్యాఖ్యలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. తన వ్యాఖ్యలను హరీశ్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజగోపాల్ రెడ్డి ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే... తన వ్యాఖ్యలను తాను వెనక్కి తీసుకుంటానని హరీశ్ చెప్పారు. మరోవైపు, హరీశ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కూడా సూచించారు. అయినా హరీశ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోవడంతో ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించారు.

30 ఏళ్ళ పాటు వ్యవసాయానికి

# ఉచిత విద్యుత్ భరోసా



● వ్యవసాయానికి పగటిపూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా ఈ ఏడాదిలో అదనంగా 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ● పీక్ లోడ్ అవసరాల కోసం పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు ● రైతులకు ఉచిత విద్యుత్ అందించడంలో ఎపి ముందంజ ● పెండింగ్‌లో ఉన్న సబ్ స్టేషన్లను వెంటనే పూర్తి చేయాలి ● పంపిణీ నష్టాలను మరింతగా తగ్గించుకునేందుకు చర్యలు ● జగనన్న కాలనీల్లో విద్యుద్దీకరణకు ప్రాధాన్యత ● సెకీ ద్వారా 7200 మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్ళకు ఒప్పందం ● ఇంధనశాఖ అధికారులతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష

వెలగపూడి , సూర్య ప్రత్యేక ప్రతినిధి : రైతులకు వ్యవసాయం కోసం ఉచిత విద్యుత్ ను అందించడంలో మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ మందంజలో ఉందని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, శాస్త్ర-సాంకేతిక, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి తెలిపారు. పగటిపూట తొమ్మిది గంటల పాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ ను అందించడం ద్వారా రైతులకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో బుధవారం ఇంధనశాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ పాలనలో ఇంధనశాఖను బలోపేతం చేశాం. ఈ ఏడాది కృష్ణపట్నం, ఎన్టిటిపిఎస్ థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో 1600 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకురాగలిగాం. ఇందుకోసం చిత్తశుద్దితో పనిచేసిన జెన్కో అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాం. అలాగే పీక్ లోడ్ అవసరాల కోసం పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ ల ద్వారా అదనపు విద్యుత్ ఉత్పత్తికి కృషి చేస్తున్నాం. ఇవి వినియోగంలోకి వస్తే రాష్ట్ర అవసరాలు తీరడంతో పాటు ఇతర రాష్ట్రాలకు కూడా విద్యుత్ ను విక్రయించే సామర్థ్యంను సాధిస్తాం. అలాగే వ్యవసాయంకు పగటిపూట తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్ ను అందించాలన్న సీఎం వైయస్ జగన్ సంకల్పంలో భాగంగా తక్కువ ఉత్పత్తి వ్యయం అయ్యే సోలార్ విద్యుత్ పై దృష్టి సారించాం. ఇందుకోసం కేంద్రప్రభుత్వ సంస్థ సెకీతో ఒప్పందం చేసుకున్నాం. మొత్తం 7200 మెగావాట్ల విద్యుత్ ను, యూనిట్ రూ.2.49 ధరతో సెకీ నుంచి కొనుగోలు చేసి, రైతులకు ఉచితంగా సరఫరా చేయనున్నాం. దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం తగ్గుతుంది. సీఎం ఇటీవలే 13 ట్రాన్స్ కో సబ్ స్టేషన్లను వర్చ్యువల్ గా ప్రారంభించారు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు ఏర్పడకూడదనే లక్ష్యంతో ఇంధన శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది, అవసరమైన చోట్ల కొత్త సబ్ స్టేషన్లను నిర్మిస్తోంది. మొత్తంగా ఈ నాలుగేళ్ళలోనే ఇంధనశాఖ రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని క్రమంగా పెంచుకోవడంలో, పగటిపూట రైతులకు తొమ్మిది గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ ను అందించడంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. వచ్చే ఏడాది నుంచి పోలవరం లో ఒక యూనిట్ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. హైడ్రోజన్, సోలార్, విండ్ పవర్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకునేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉంది. ఇప్పటికే వ్యవసాయేతర భూములను ఎకరానికి ఏటా రూ.30వేలు చెల్లిస్తూ, ఆ భూముల్లో సోలార్, విండ్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నాం.

దీనిని రాబోయే రోజుల్లో మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో జగనన్న కాలనీలకు విద్యుద్దీకరణ, వ్యవసాయ కనెక్షన్ దరఖాస్తుల పూర్తి పరిష్కారంకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పేదలకు గృహవసతి కల్పించేందుకు నిర్ధేశించిన జగనన్న కాలనీలకు విద్యుద్దీకరణ పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఆయా కాలనీల్లో నిర్మాణ పనులకు ప్రోత్సాహం కలిగించేలా విద్యుత్ వసతిని అందించడంలో ఎటువంటి అలసత్వం చూపించకూడదని అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి రైతుకు ఉచితంగా వ్యవసాయ విద్యుత్ ను అందించాలన్న సీఎం వైయస్ జగన్ లక్ష్యంకు అనుగుణంగా రైతుల నుంచి వచ్చే దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఉచిత విద్యుత్ కనెక్షన్ ల కోసం వస్తున్న దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా, వాటిని పరిశీలించి కనెక్షన్ లను జారీ చేయాలని కోరారు. మెరుగైన విద్యుత్ సరఫరా కోసం స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై కూడా రైతుల్లో సానుకూలత వ్యక్తమవుతోందని అన్నారు. దీనిని ప్రతిపక్షాలు రాజకీయం చేయాలని చూస్తున్నా, రైతులు మాత్రం వాస్తవాలను గ్రహించి అర్థం చేసుకుంటున్నారని అన్నారు. డిస్కంల పరిధిలో పంపిణీ నష్టాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే బకాయిల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. న్యాయపరమైన వివాదాల పరిష్కారానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో లీగల్ టీంలను ఏర్పాటు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ కమిటీల్లోని సభ్యుల నుంచి వచ్చే సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకోవాలి. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వినియోగదారుల నుంచి వచ్చే సమస్యలపై వెంటన స్పందించి చర్యలు తీసుకోవాలి. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఇప్పటికే కేటాయించిన సబ్ స్టేషన్ల నిర్మాణంను వేగవంతం చేయాలి. ఎక్కడైనా స్థలం సమస్య ఉంటే, సంబంధిత కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని వాటిని పరిష్కరించుకోవాలి. స్థల వివాదాలు ఉంటే ప్రత్యామ్నాయ ప్రాంతాలను పరిశీలించాలి. నిర్మాణంలో ఉన్న సబ్ స్టేషన్ల నిర్మాణం రెండు నెలల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేయాలి.

వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో వారికి సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. విద్యుత్ భద్రతపై సిబ్బందిలో అవగాహన పెంచాలి. పోల్ టు పోల్ సర్వే ద్వారా రాష్ట్రంలోని మొత్తం నెట్ వర్క్ లో ఎక్కడా సమస్య లేకుండా, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ సమావేశంలో జెన్కో ఎండి, ట్రాన్స్ కో జెఎండి కెవిఎన్ చక్రధర్ బాబు, డిస్కం సిఎండిలు ఐ.పృథ్వితేజ్, కె.సంతోష్ రావు, పద్మాజనార్ధన్ రెడ్డి, ఇంధనశాఖ సంయుక్త కార్యదర్శి బిఎవి కుమార్ రెడ్డి, ట్రాన్స్ కో , జెన్ కో డైరెక్టర్లు పాల్గొన్నారు.

## శాశ్వతంగా నిలిచిపోయే పనులకు సీఎం ప్రాధాన్యత

● కార్యసాధకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి
● రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెనను ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్



ఎమ్మిగనూరు (కర్నూలు జిల్లా), నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : మూడు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు కీలకమైన నాగలదిన్నె వంతెనను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఎమ్మిగనూరులోని నందవరం మండలంలో రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెన నిర్మాణం ఎమ్మిగనూరు ప్రజలకోసం చేసిన శాశ్వత అభివృద్ధిగా మిగులుతుందని మంత్రి పేర్కొన్నారు. నాగలదిన్నె బ్రిడ్జిని పూర్తి చేయడం కోసం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పడ్డ శ్రమ, తపన మాటల్లో చెప్పలేనిదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. 2009లో కర్నూలు వరదల వల్ల పాత వంతెన కొట్టుకుపోయిన తరుణంలో 2011లో కొత్త వంతెనను నాటి ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మంజూరు చేయించుకున్నారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. అనేక కారణాల వల్ల బ్రిడ్జి నిర్మాణానికి పదేళ్ల కాలం పట్టినా ఎట్టకేలకు పట్టువదలకుండా ఎన్ని అవాంతరాలొచ్చినా అధిగమించి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే అడగ్గానే అంగీకరించిన విషయాన్ని ఆర్థిక మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే తుంగభద్ర నదికి అవతల ఉన్న రహదారిని మరింత సామర్థ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. పాత వంతెనతో పోల్చితే ఎత్తు, పొడవు, సామర్థ్యవంతంగా భవిష్యత్ లో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా నిర్మించినట్లు ఆయన తెలిపారు. వంతెనలు, రహదారులు, భవన నిర్మాణాల వంటి శాశ్వతంగా నిలిచిపోయే పనులకు సీఎం ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తమ ప్రాంతానికి విచ్చేసిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కు స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, సర్పంచ్ లక్ష్మి, జిల్లా కలెక్టర్ గుమ్మళ్ల సృజన, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్ షోపై హెచ్‌ఆర్సీకి ఫిర్యాదు

● ఈ షో పై చాలా కాలం నుంచి వివాదాలు ● ఇటీవల ఏడో సీజన్ ముగిశాక అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద గొడవలు ● మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన హైకోర్టు న్యాయవాది అరుణ్
● నాగార్జునను కూడా బాధ్యుడ్ని చేయాలని వినతి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలుగు బుల్లితెరపై అతి పెద్ద రియాలిటీ షో బిగ్ బాస్ ఆది నుంచి వివాదాస్పదమవుతోంది. ఈ కార్యక్రమాన్ని నిషేధించాలంటూ చాలాకాలంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇటీవల బిగ్ బాస్ ఏడో సీజన్ ముగిసిన తర్వాత జరిగిన ఘటనలతో తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. తాజాగా, హైకోర్టు న్యాయవాది అరుణ్ బిగ్ బాస్ షో నిర్వాహకులపై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. బిగ్ బాస్ షో గ్రాండ్ ఫినాలే ముగిసిన అనంతరం అన్నపూర్ణ స్టూడియో వెలుపల విజేత పల్లవి ప్రశాంత్ ఫ్యాన్స్, రన్నరప్ అమర్ దీప్ చౌదరి అభిమానుల మధ్య జరిగిన ఘర్షణను న్యాయవాది అరుణ్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు. బిగ్ బాస్ నిర్వాహకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపించిందని పేర్కొన్నారు. బిగ్ బాస్ కార్యక్రమం ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు. కాగా, అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద జరిగిన గొడవలపై రెండు కేసులు నమోదయ్యాయని, వాటిలో బిగ్ బాస్ హోస్ట్ అక్కినేని నాగార్జున పేరు ఎక్కడా లేదని, నాగార్జునను కూడా బాధ్యుడ్ని చేయాలని న్యాయవాది అరుణ్ విజ్ఞప్తి చేశారు. ఆ రోజున జరిగిన ఘర్షణల వల్ల ఎనిమిది ఆర్టీసీ బస్సులు, కార్లు ధ్వంసం అయ్యాయని వివరించారు. నాగార్జునపైనా కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు.




**చైనా ఒకప్పుడు ప్రపంచంలోని అన్ని రంగాల్లో ముందుండేది. కానీ ఇప్పుడు తాను తవ్వుకున్న గోతిలో తానే పడ్డట్టు తయారైంది చైనా పరిస్థితి. కరోనా మహమ్మారిని సృష్టించిన దేశంగా ప్రపంచానికి పరిచయం అవ్వడమే ఇది చేసిన పాపం. ఈ పాపం ఇప్పుడు తీవ్రంగా వెంటాడుతోంది. దీంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో పాటూ చైనా ఆర్థిక మూలాలు దెబ్బతిన్నాయి. ఎన్నడూలేని విధంగా మూడు దశాబ్ధాల కాలంలో పెరిగిన జనాభా కూడా దీనికి ఒక కారణమే. దీని ప్రభావం ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై పడింది. పైగా వృద్ధ జనాభా అధికంగా ఉంది. డిగ్రీలు చేత పట్టుకున్న యువతకు సరైన ఉపాధి లభించడంలేదు. అర కొర జీతాలకే పనిచేయాల్సి వస్తోంది. దీని కారణంగా చాలా మంది ఉద్యోగం చేసేందుకు సుముఖత చూపడంలేదు. దీంతో సగటు వ్యక్తి తలసరి ఆదాయం తగ్గిపోయింది. ఈ ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ మీద బలంగాపడింది. ఇవే కాక మరిన్ని అంశాలు చైనా ఆర్థిక పతనానికి కారణం అయ్యాయి. వాటిని ఇప్పుడు చూద్దాం.**

ఇలా అదనపు సంకాలు చెల్లించేందుకు సుముఖత చూపించని కొన్ని దేశాలు తమ పరిశ్రమలను మెక్సికో, అమెరికా, ఇండియా, వియత్నాంలకు తరలించి ఉత్పతి చేయడం ప్రారంభించింది. దీనిని అంతర్జాతీయ వాణిజ్య పరిణామాలను ఎప్పటికప్పుడు అంచనా వేసే ఆర్థికవేత్త మార్క్ హాప్కిన్స్ ముందుగానే గ్రహించారు. దీంతో చైనా-అమెరికా వాణిజ్య పరంగా ఉన్న సంబంధాలు బలహీనపడ్డాయి. 2019 నుంచే పిల్లలకు బొమ్మలు తయారు చేసే పరిశ్రమలు ఆసియా దేశాలకు తరివెళ్లాయి. అమెరికా చేసిన చర్యవల్ల చైనాకు రావల్సిన లాభాలను వియత్నాం, దక్షిణ కొరియా, తైవాన్, మలేసియా దేశాలు ఎత్తుకెళ్లాయి. ఇలా కూడా ఆర్థిక అనిశ్చితి తలెత్తడానికి కారణంగా చెప్పాలి.

## సరైన సమయంలో రియల్ ఎస్టేట్ డెవలప్ చేయకపోవడం

కోవిడ్ సమయంలో జనాభా పెరుగుదల క్రమక్రమంగా పెరగడాన్ని గమనించిన చైనా రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేయాలని భావించింది. పెరిగిన జనాభాకు తగిన వసతులతో కూడిన భవనాలను నిర్మించాలని ప్రయత్నాలు చేసింది. ఇక్కడ కూడా ఎదురుదెబ్బ తగిలింది. డబ్బులు పోగుచేసుకున్న చాలా కుటుంబాలు ఇళ్లు కొనేందుకు సుముఖత చూపించిన సందర్భంలో సరైన సమయానికి ఇళ్లు వారికి అందించలేక పోయాయి రియల్ ఎస్టేట్ కంపెనీలు. దీంతో చాలా వరకూ ప్రజలు స్థిరాస్తి కొనుగోలు చేయాలన్న భావనను విరమించుకున్నారు. అప్పటికే కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టిన రియల్ ఎస్టేట్ సంస్థలకు తీవ్ర ఎదురుదెబ్బ తగిలింది. ఇలా ప్రతి ఒక్కరూ తమకు సొంత ఇల్లు అవసరం లేదనే భావనకు వచ్చేశారు. దీంతో ఇళ్లకు గిరాకీ తగ్గింది. దీని ప్రభావం రియల్ ఎస్టేట్ పై పడింది.

రియల్ ఎస్టేట్ సంక్షోభం సెంట్రల్ చైనాలో స్థిరాస్తి రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. కొద్దిరోజుల కిందటి వరకూ మొత్తం సంపదలో రియల్ ఎస్టేట్ రంగం వాటా మూడో వంతు."ఇది అస్సలు అర్థం కావడం లేదు" అని సింగ్‌పూర్‌లోని ఐఎన్ఎస్ఈఏడీ బిజినెస్ స్కూల్లో ఎకనమిక్స్ ప్రొఫెసర్ అంటోనియో ఫటస్ చెప్పారు. ప్రైవేటైజేషన్‌తో డెవలపర్లు దూసుకుపోవడంతో గత రెండు దశాబ్దాలుగా ఈ రంగం బాగా పుంజుకుంది. కానీ, 2020లో కరోనా మహమ్మారితో సంక్షోభం తలెత్తింది. ప్రపంచాన్ని కుదిపేసిన కరోనాతో పాటు జనాభా తగ్గిపోవడం కూడా ఇళ్ల నిర్మాణానికి అంత కలిసిరాలేదు.

అమెరికాలో 2008 నాటి సంక్షోభ పరిస్థితులు దేశంలో తలెత్తవచ్చని భయపడిన ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ వ్యాపారుల రుణ పరిమితుల్లో మార్పులు తెచ్చింది. దీంతో డెవలపర్లు బిలియన్ల మేర అప్పులు చేసి వాటిని తిరిగి చెల్లించలేదు. ఇప్పుడు ఇళ్లకు డిమాండ్ తగ్గిపోయి ఆస్తి ధరలు దారుణంగా పడిపోయాయి. మూడేళ్లు అమల్లో ఉన్న కరోనా కఠిన నిబంధనలు ఇళ్ల యజమానులను ఆర్థికంగా దెబ్బతీశాయి. వారు పేదలైపోయారు.

"చైనాలో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులపై తీవ్ర ప్రభావం పడింది" అనివెల్త్ మేనేజ్‌మెంట్ సంస్థ నాటిక్సిస్ చీఫ్ ఆసియా ఎకనమిస్ట్ అలీసియా గర్సియా చెప్పారు. "ఇంతకుముందు వరకూ స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం, లేదా తక్కువ వడ్డీకి బ్యాంకులో డబ్బులు దాచుకోవడం కంటే స్థిరాస్తిపై పెట్టుబడులు పెట్టడం ఉత్తమమని భావించేవారు" అని ఆమె అన్నారు.

## చైనాలో కోవిడ్ తర్వాత

చైనాలో కోవిడ్ తర్వాత భారీగా డబ్బులు ఖర్చు చేసినట్లుగా ఇప్పుడు ఖర్చు చేసే పరిస్థితులు లేవు. అలాగే, తిరిగి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితులు కూడా లేవు. చైనాలో కఠినంగా అమలైన జీరో కోవిడ్ విధానం తర్వాత చైనీయులు విపరీతంగా ఖర్చు చేశారని గర్సియా చెప్పారు."ప్రయాణాలు చేశారు, ప్యారిస్ వెళ్లి, ఐఫిల్ టవర్ కొనడానికి కూడా వెనకాడలేదు. కానీ, ఇళ్ల ధరలు పతనం కావడంతో తమ ఆస్తి విలువ తగ్గిపోతోందని తెలిసి,



ఇప్పుడు వీలైనంత సొమ్మును పొదుపు చేయాలని నిర్ణయించుకున్నారు" అని ఆమె అన్నారు. ఇళ్ల ధరలు తగ్గిపోవడమే కాకుండా, దేశంలోని పలు స్థానిక ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న రుణ సమస్యలు కూడా సమస్యను మరింత తీవ్రతరం చేశాయి. బిలియన్ డాలర్ల సంపదలో డెవలపర్లకు భూములు అమ్మడం ద్వారా వచ్చినది మూడో వంతు ఉంటుందని అంచనా. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ భారీ లోటు భర్తీ అయ్యేందుకు కొన్నేళ్ల సమయం పడుతుందని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు.

## అప్పులు కట్టలేని పరిస్తితి

ఇళ్లు నిర్మిద్దాం అనే ఉద్దేశ్యంతో కొందరు పేరొందిన రియల్ ఎస్టేట్ సంస్థలు బ్యాంకుల వద్ద రుణాలు చేశాయి. సరైన సమయానికి ఇళ్లు కట్టివ్వని కారణంగా వినియోగదారులు తమ అభిప్రాయాన్ని మార్చుకోవడంతో బ్యాంకుల నుంచి తెచ్చిన రుణాలు నిర్మాణ రంగంలో పెట్టి ఇరుక్కు పోయారు బిల్డర్లు. తద్వారా బ్యాంకులకు సకాలంలో రుణాలు కట్టే పరిస్థితి కనిపించడంలేదు. ఒకవేళ చెల్లించాల్సి వస్తే తమ సొంత డబ్బులను ఇవ్వాలి. అందుకే అక్కడి బ్యాంకులు ఇచ్చిన రుణాలు చెల్లించేంత వరకూ కొత్త రుణాలు ఇవ్వబోమని తెగేజి చెబుతున్నాయి. ప్రభుత్వాలు కూడా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేశాయి. ఇలా అన్ని దారులు మూసుకుపోయిన తరుణంలో రియల్ ఎస్టేట్ కూడా తీవ్రంగా దెబ్బతింటోంది.

చైనాలోని భారీగా పెట్టుబడులు పెట్టగలిగే వ్యక్తులకు పెద్దమొత్తంలో రాబడులను ఆశపెట్టి ఈ సంస్థలు సొమ్ములను సేకరించాయి. ముఖ్యంగా 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ షాడో బ్యాంకింగ్ సంస్థల వృద్ధి పరవళు తొక్కింది. స్థిరాస్తి రంగం రాణించినంత కాలం వీటికి ఇబ్బంది లేకుండా గడిచింది. ఇక చైనా ఆర్థిక వ్యవస్థ మందగించడంతో సమస్యలు మొదలయ్యాయి. ఝూంగ్‌ఝ్రీ పతనం కేవలం ఆరంభం మాత్రమే అని ఓరియంట్ క్యాపిటల్ రీసెర్చ్ బ్యాంకింగ్‌నిపుణుడు ఆండ్రూ కొల్లియార్ అభిప్రాయపడ్డారు. చైనాలో స్థిరాస్తి రంగంలో చిక్కుకుపోయిన సంస్థల్లో దేశ బ్యాంకింగ్ రంగానికి చెందిన 30శాతం నిధులు ఉన్నట్లు అంచనా.

## బ్యాంకుల మూసివేత

చైనాలోనే అతిపెద్ద ప్రైవేటు ఫైనాన్షియల్ సేవల సంస్థ ఝూంగ్‌ఝ్రీ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్‌పై అక్కడి అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ గ్రూపు దాదాపు 139 బిలియన్ డాలర్ల ( దాదాపు రూ.11 లక్షల కోట్లు) ఆస్తులను నిర్వహిస్తోంది. ఈ సంస్థలో పలు నేరాలు జరిగినట్లు అనుమానిస్తున్నామని అధికారులు వెల్లడించారు. కొద్ది రోజుల క్రితమే ఈ సంస్థ దివాలా తీసినట్లు ప్రకటించింది. ఈ సంస్థ మొత్తం 12 వరకు అసెట్, వెల్త్ మేనేజ్ మెంట్ కంపెనీలను నిర్వహిస్తోంది. చైనాలోని రుణాలు, బ్రోకరేజీ, ఇతర రుణ మధ్యవర్తిత్వం సేవలను అందిస్తూ అతిపెద్ద షాడోబ్యాంక్‌గా ఝూంగ్‌ఝ్రీ నిలిచింది.

## ప్రభుత్వం ఏం చేస్తోంది?

ఆర్థిక వ్యవస్థ దిశ మారాలంటే రాజకీయ విధానాల్లోనూ మార్పు అవసరం. అయితే, చైనాలో అధికారంలో ఉన్న చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ (సీసీపీ) మరింత బలపడడం, ఆ పార్టీపై జిన్‌పింగ్ పట్టు బిగించడం వంటివి చూస్తే అది జరిగే అవకాశం కనిపించడం లేదు. అసలు అవేవీ అవసరం లేదనే వాదనలు కూడా




వచ్చే అవకాశం ఉంది. కొన్ని విధాలుగా చూస్తే, చైనా తన విజయానికి తానే బాధితురాలు కూడా. గత కొన్నేళ్లుగా మారుతూ వస్తున్న వృద్ధి రేటుతో పోల్చితే మాత్రమే, ప్రస్తుత వృద్ధి రేటు మందగమనంగా కనిపిస్తుంది. కానీ గతంలో పోలిస్తే కాదు. 1989 నుంచి చైనా సగటు వృద్ధి రేటు 9 శాతం. కానీ, 2023లో అది 4.5 శాతంగా ఉండొచ్చని చెబుతున్నారు. అంటే వృద్ధి రేటు భారీ స్థాయిలో పతనమైనట్టే. అయితే, అమెరికా, యూకే, ఇతర యూరోపియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే ఇది ఎక్కువే. అందువల్ల అది అంత ఇబ్బందికరమైనది కాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఈ పై కారణాలు అన్నీ వెరసి చైనాను ఆర్థికంగా దివాళా తీసే పరిస్థితులకు తీసుకెళ్తున్నాయని చెబుతున్నారు ఆర్థికరంగ నిపుణులు.

## భూకంపాలు

చైనాలో భారీ భూకంపం సంభవించింది. రెండు ప్రావిన్సులను వణికించింది. భారీగా ప్రాణ, ఆస్తినష్టం సంభవించింది. 111 మందిని పొట్టనబెట్టుకుంది. 200 మందికి పైగా గాయపడ్డారు. పలు భవనాలు నేలమట్టం అయ్యాయి. భవనాల శిథిలాల కింద చాలామంది చిక్కుకుని ఉన్నారు. ఫలితంగా మృతుల సంఖ్య మరింత పెరగొచ్చనే భయాందోళనలు వ్యక్తమౌతోన్నాయి. చైనా వాయవ్య ప్రాంతంలోని గాన్సు ప్రావిన్స్‌లో ఈ అర్ధరాత్రి దాటిన తరువాత ఈ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 6.2గా రికార్డయింది. భూమి ప్రకంపించగానే జనం ఇళ్లల్లో నుంచి బయటికి పరుగులు తీశారు. ప్రధాన భూకంపం తరువాత కూడా స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. ఫలితంగా- తమ ఇళ్లల్లోకి వెళ్లడానికి ప్రజలు భయపడ్డారు. దీని తీవ్రత పొరుగునే ఉన్న క్వింఘై ప్రావిన్స్‌పైనా పడింది. ప్రధాన భూకంపం సంభవించిన గాన్సు ప్రావిన్స్‌లో 100 మంది, క్వింఘై ప్రావిన్స్‌లో 11 మంది మరణించినట్లు చైనా అధికారిక న్యూస్ ఏజెన్సీ గిన్హువా తెలిపింది. అలాగే గాన్సులో 96, క్వింఘైలో 124 మంది గాయపడినట్లు వివరించింది. గాన్సు ప్రావిన్స్‌లోని జిషిషాన్ బోనన్ కంట్రీని భూకంప కేంద్రంగా గుర్తించారు. ఈ ప్రావిన్స్ రాజధాని లాంగ్ఝౌకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది ఈ ప్రాంతం. జిషిషాన్‌కు 37 కిలోమీటర్ల దూరంలో గల లింగియా ఛెంగ్వానెన్ వద్ద ఉపరితలం నుంచి 10 కిలోమీటర్ల లోతున ఫలకాల్లో సంభవించిన పెను కదలికల వల్ల భూకంపం సంభవించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది

## చైనా నుంచి తరలివెళ్తున్న పెద్దకంపెనీలు

చైనాలో కరోనా వ్యాప్తి కారణంగా పలు విదేశీ కంపెనీ లు ఇతర దేశాలకు తరలిపోయాయి. ఇప్పుడు ద్రవ్యోల్బ ణం కారణంగా ప్రతిష్టాత్మకమైన కంపెనీలు బిచాణా సర్దేసుకుంటున్నాయి. అంతేకాక, చైనాలో విదేశీ పెట్టు బడిదారులకు వడ్డీ రేట్లు బాగా తక్కువగా ఉండటం ప్రధాన కారణం. వడ్డీ రేట్లు మాత్రమే కాకుండా, అమెరి కా, చైనాల మధ్య సంబంధాల్లో అనిశ్చిత స్థితి మరో కారణం. చైనా సెంట్రల్ బ్యాంకు తమ దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు వడ్డీరేట్లను తగ్గించవచ్చని హ్యాంగ్‌సంగ్ బ్యాంకుకి చెందిన ప్రధాన ఆర్థిక వేత్త డాన్ వాంగ్ తెలిపా రు. ఫలితంగా చైనా కరెన్సీ యువాన్‌పై మరింత ఒత్తిడి పెరగవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్థిక రంగం లో సెంటిమెంట్లు బలపడితే పరిస్థితి మెరుగు పడవచ్చు నీ, లేని పక్షంలో సెంట్రల్ బ్యాంకు కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పదని డాన్‌వాంగ్ అన్నారు. చైనా నుంచి విదేశీ కంపెనీలు తరలి వెళ్ళిపోవడానికి మరో కారణం కూడా ఉంది. చైనా కంపెనీలకు హాంకాంగ్‌లోని సంస్థల తో వాణిజ్య సంబంధాలు ఎక్కువ. హాంకాంగ్‌తో చైనా ప్రభుత్వం సంబంధాలు మెరుగుగా లేకపోవడంవల్ల చైనాలోని విదేశీ కంపెనీలు ఇబ్బందులకు గురి అవుతు న్నాయి.



## చైనాలో సునామీ

ప్రభుత్వ అధికారులు.. కరోనా కట్టడికి చేస్తున్న హడావిడి.. ప్రజలను కన్నీరు పెడుతుంది. తాజగా దేశమంతటా లాక్‌డౌన్ విధించారా? అన్నట్టుగా చైనా పరిస్థితి మారిపోయింది. ఏకంగా ఆ దేశంలోని 33 ప్రధాన నగరాలు లాక్‌డౌన్లలో మగ్గుతున్నాయి. ప్రపంచమంతా ప్రజలు సాధారణ జీవితం ఆస్వాధిస్తుంటే.. చైనీయులు మాత్రం జీరో కోవిడ్‌లో చిక్కుకుపోయారు. కరోనా కట్టడి చేస్తున్నారా? లేక వరుస లాక్‌డౌన్లతో ప్రజలను చంపేస్తున్నారా? అంటూ అక్కడి ప్రజలు పాలకులపై మండిపడుతున్నారు. అయినా కూడా జిన్‌పింగ్ ప్రభుత్వం మాత్రం డోంట్ కేర్ అంటూ జీరో కోవిడ్ పాలసీపై కఠినంగానే వ్యవహరిస్తోంది.

## గూగుల్ మ్యాప్స్‌లో సరికొత్త ఫీచర్లు



హైదరాబాద్ : గూగుల్ కంపెనీ యూజర్లను ఆకట్టుకునేందుకు ప్రాంతీయ స్థాయిలో అనేక ఫీచర్లను యాడ్ చేయనున్నది. యూజర్ల లైఫ్‌స్టైల్‌కు అనుగుణంగా గూగుల్ మ్యాప్స్‌లో అప్‌డేట్లు తీసుకొస్తోంది. ఈ నేపథ్యంలో నిత్యం రైలులో ప్రయాణించే వారి కోసం ట్రైన్ లైవ్ లొకేషన్ ఫీచర్‌ను యాడ్ చేయనుంది. వాహనదారులకు ఇంధన ఖర్చులను ఆదా చేసే ఫీచర్లను కూడా అందిస్తోంది. ఈ ఫీచర్లను ఇప్పటికే యూరప్, అమెరికా, యూకేలో విజయవంతంగా అందిస్తోంది. ఇప్పుడు భారతదేశంలోనూ ఈ సేవలను అందించనుంది. ప్రస్తుత రోజుల్లో ఎవరైనా సరే తమ గమ్య స్థానాలకు చేరుకోవాలంటే ఎక్కువగా ఉపయోగించేది గూగుల్ మ్యాప్స్. ఇందులో ఇప్పటి వరకు గమ్యస్థానాల గురించి తెలుసుకోవడం, దానికి ఎంత సమయం పడుతుంది, ఏ మార్గంలో ట్రాఫిక్ రద్దీ తక్కువగా ఉంటుంది అనే వివరాలు తెలుసుకోవచ్చు. ఇప్పటి వరకు ఇన్నర్ స్ట్రీట్ వ్యూలు కనిపించేవి. అయితే, వీటిలో ఇప్పుడు ప్రాంతీయ సరిహద్దులను కూడా జోడించడం విశేషం. 2024లో ఆండ్రాయిడ్ ఫోన్లు వాడే యూజర్లు అందరికీ ఈ ఫీచర్లు అందుబాటులో రానున్నాయని గూగుల్ ఒక ప్రకటనలో తెలిపింది. సాధారణంగా భారతీయులు తాము వెళ్లే దారిలో చిన్న చిన్న గుర్తులు ఉంచుకుంటారు. ఉదాహరణకు పార్క్, షాప్ వంటివి. ఇటువంటి వాటిని ఇప్పుడు సెర్చ్ ఇంజన్లు గ్రహించాయి. అందుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేస్తారు.

అడ్రస్ వివరాలు : చాలా మంది వ్యక్తులు ఎవరికైనా చిరునామా ఇవ్వడానికి చిన్న ల్యాండ్ మార్కులు వాడతారు. ఇకపై ఇదంతా గూగుల్ నుంచే పని చేస్తుంది. ఈ ఫీచర్ మెషీన్ లెర్నింగ్ టెక్నాలజీ సాయంతో పని చేస్తుంది. మ్యాప్‌లో మీరు ఇచ్చిన అడ్రస్‌కు సమీపంలో గూగుల్ 5 ల్యాండ్ మార్కులు, ఏరియా పేర్లను చూపుతుంది. దీని నుంచి అడ్రస్ ఎక్కడ ఉందో యూజర్లు అర్థం చేసుకోవడం సౌకర్యంగా ఉంటుంది.

# యువగళం నవశకం

- ఉద్యమాల గడ్డ ఉత్తరాంధ్ర
- కొండంత అండ కోస్తాంధ్ర
- రత్నాలసీమ రాయలసీమ
- అందరి విశాఖ... అందాల విశాఖ
- యువగళం బహిరంగ సభలో నారా లోకేష్





అన్ని ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, ముఖ్య అతిథులుగా వచ్చిన టిడిపి అధ్యక్షులు చంద్రబాబు గారు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు, మీ అందరి బాలయ్య నా ఒక్కరికే ముద్దుల మామయ్య, టిడిపి - జనసేన నాయకులు, కార్యకర్తలు అందరికీ నమస్కారం. బొమ్మ బ్లాక్ బస్టర్ గురూ! ఏ బొమ్మ చూస్తే జగన్ దిమ్మ తిరిగి మైండ్ బ్లాంక్ అవుతుందో, ఏ బొమ్మ చూస్తే జగన్ కి జ్వరం వస్తుందో, ఏ బొమ్మ చూస్తే తాడేపల్లి ప్యాలెస్ లో టీవీలు పగులుతాయో ఆ బొమ్మ నేను మీకు చూపిస్తున్నా. విజనరీ చంద్రబాబు గారు, పవర్ ఫుల్ పవనన్న, మన సింహం బాలయ్య బొమ్మ అదుర్స్ కదా. ఒక సారి జూమ్ వెయ్యండమ్మా జగన్ కి ఐమ్యాక్స్ సినిమా చూపిద్దాం. ఇది యువగళం ముగింపు సభ కాదు...ఇది ఆరంభం. ఇది నవశకం. యుద్ధం మొదలైంది. తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలు కొడదాం.

ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేస్తే అది పోరాటం. రాక్షసరాజ్యంలో పాదయాత్ర చెయ్యడం ఒక విప్లవం. యువగళం..మనగళం..ప్రజాబలం. యువగళం పాదయాత్ర నేను కుప్పంలో మొదలుపెట్టాను. 226 రోజులు, 97 నియోజకవర్గాలు, 2100 గ్రామాలు, 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేసాను. యువగళాన్ని ఆపేందుకు జగన్ జీఓ.1 తీసుకొచ్చాడు. నేను ఆ రోజే చెప్పా బ్రదర్ జగన్ జీఓ.1 మడిచి ఎక్కడ పెట్టుకోవాలో పెట్టుకో తగ్గేదేలే అని. నా మైక్ వెహికల్ లాక్కున్నాడు. అన్న ఎన్టీఆర్ గారు ఇచ్చిన గొంతు ఇది. ఆపే మగాడు ఇంకా పుట్టలేదు. పోలీసుల్ని పంపాడు యువగళం ఆగలేదు. వైసిపి గూండాలను పంపాడు మన పసుపు సైన్యాన్ని చూసి పారిపోయారు. బాంబులకే భయపడని బ్లడ్ మనది...బెదిరింపులకు భయపడతామా? భయం మా బయోడేటాలో లేదు బ్రదర్. నేను మొదటి రోజే చెప్పా సాగనిస్తే పాదయాత్ర...అడ్డుకుంటే దండయాత్ర. జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం పొగరు అయితే.. మీ లోకేష్ ది అంబేద్కర్ గారి రాజ్యాంగం పౌరుషం. ఒక పక్క యువగళం..మరో పక్క చంద్రబాబు గారి భవిష్యత్తుకి గ్యారెంటీ...పవనన్నవారాహి యాత్ర తో జగన్ కి, ఫ్యాన్ కి ఉక్కపోత మొదలైంది. చంద్రబాబు గారిని చూస్తే జగన్ భయం, పవనన్నని చూస్తే జగన్ కి భయం, మీ లోకేష్ ని చూస్తే జగన్ కి భయం. అందుకే చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు బంధించారు. విజనరీ అంటే చంద్రబాబు... ప్రిజనరీ అంటే జగన్ ఇది ఫిక్స్. జగన్ అరెస్ట్ అయితే రోజుకో స్కామ్ బయటపడింది.. చంద్రబాబు గారిని అరెస్ట్ చేస్తే 15 ఏళ్ళ సీఎం గా ఆయన చేసిన అభివృద్ధి, సంక్షేమం బయటకు వచ్చింది. 53 రోజులు నిజాన్ని బంధించారు. కానీ ఆఖరికి నిజమే గెలిచింది. పవనన్న ఏపీకి వస్తుంటే అడ్డుకుంటారు వైసిపి పిరికి సన్నాసులు. ఆయన రావాలి అనుకున్న ఫ్లయిట్ క్యాన్సిల్ చేసారు. పవనన్నని ఏపీ బోర్డర్ లో ఆపేసారు. ప్రజాస్వామ్యాన్ని నువ్వు దెబ్బతీసావ్ జగన్...ప్రజాస్వామ్యం తిరగబడి దెబ్బకొడితే ఎలా ఉంటుందో నువ్వు త్వరలోనే చూస్తావ్. జగన్ ఈ మధ్య పేదలకు - పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్నాడు. లక్ష కోట్లు దోచిన వాడు, లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వాడు, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవాడు పేదవాడా? జరగబోయేది జగన్ అహంకారానికి - ప్రజల ఆత్మగౌరవానికి మధ్య యుద్ధం. జగన్ అహంకారాన్ని 151 అడుగుల గొయ్యి తీసి పాతిపెడదాం. జగన్ ఒక అప్పుల అప్పారావు. ఎన్నికల ముందు ఒక్క ఛాన్స్ అని ముద్దులు పెట్టాడు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని నాశనం చేసాడు. జగన్ హయాంలో ఏపీ అప్పు 12 లక్షల కోట్లకు చేరుకోబోతోంది. ఏడాదికి మనం కట్టాల్సిన వడ్డీ ఎంతో తెలుసా లక్ష కోట్లు. అప్పు చేసి సంక్షేమ కార్యక్రమాలు చేస్తే భారం మొయ్యాల్సింది ప్రజలే. సంపద సృష్టించి సంక్షేమం అందించే విజనరీ చంద్రబాబు గారు రాష్ట్రానికి కావాలి... ప్రజలకు మంచి చెయ్యాలి అనుకునే పవర్ ఫుల్ నాయకుడు పవనన్న రాష్ట్రానికి కావాలి. జగన్ కొత్త స్కీం తెచ్చాడు దాని పేరు ఆడుదాం ఆంధ్రా అంట. నాలుగున్నర ఏళ్లుగా ప్రజల జీవితాలతో ఆడుకున్నావ్ సరిపోదా జగన్? స్టేడియంలు, గ్రౌండులలో ప్రాక్టీస్ చేయడానికి, ఆడ్డానికి వచ్చినవాళ్లని ఫీజులు కట్టకపోతే రావొద్దంటూ తరిమేస్తున్నాడు ఈ జగన్. జగన్ ఐపీఎల్ టీము పెడతామంటున్నాడు..దీనికి కోడికత్తి వారియర్స్ అని పేరు పెడితే బాగుంటుంది.. సీనియర్ బ్యాట్స్ మెన్ అవినాష్ రెడ్డి, బెట్టింగ్ స్టార్ అనిల్, అరగంట స్టార్ అంబటి, గంట స్టార్ అవంతి, ఆల్ రౌండర్ గోరంట్ల మాధవ్, రీల్ స్టార్ భరత్, బూతుల స్టార్ కొడాలి నాని, పించ్ హిట్టర్ బియ్యం మధు. అబ్బో మామూలు టీము కాదు. పాదయాత్ర నాకు ఎన్నో పాఠాలు నేర్పింది..నాయకుడు ఎంత బాధ్యతగా ఉండాలో తెలుసుకున్నాను. ఒక్క నాయకుడు చేసిన తప్పుల వలన రాష్ట్రం ఎంత నష్టపోయిందో కళ్లారా చూసాను. జగన్ విధ్వంసం ప్రతి అడుగులో చూసాను. ఉద్యోగాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారు, నకిలీ విత్తనాలతో రైతన్న నష్టపోతున్నాడు, తాగునీటి కోసం మహిళలు బిందెలు మోసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మనం తెచ్చిన ఎలెక్ట్రానిక్స్, ఐటి కంపెనీలు కనిపించాయి... పాపాల పెద్దిరెడ్డి పది వేలకోట్ల అవినీతి సామ్రాజ్యం కనిపించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో చంద్రన్న తెచ్చిన కియా, డ్రిప్ ఇరిగేషన్ కనపడింది... జగన్ తెచ్చిన కష్టాలు కనపడ్డాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో చంద్రన్న తెచ్చిన విమానాశ్రయం, మెగా సీడ్ పార్క్, జైన్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మెగా సోలార్ పార్క్, సిమెంట్ ఫ్యాక్టరీలు, సాగునీటి ప్రాజెక్టులు కనిపించాయి...జగన్ మిగిల్చిన కన్నీరు కనిపించింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఒక బీసీ మహిళ మునిరాజమ్మ జగన్ పాలనలో పడుతున్న బాధని నాతో చెప్పుకుంది. మీడియాతో మాట్లాడింది. పిల్ల సైకో బియ్యపు మధుసూదన్ రెడ్డి మునిరాజమ్మ టిఫిన్ బండిని ధ్వంసం చేసాడు. కాళ్లు పట్టుకొని క్షమాపణ కోరితే వదిలేస్తాం అన్నారు అయినా ఆమె తగ్గలేదు. సైకో పాలన పై పోరాడింది ఆమెకు టిడిపి అండగా నిలబడింది. ఆమె ధైర్యాన్ని నేను స్ఫూర్తిగా తీసుకున్నాను. పలమనేరుకి చెందిన మిస్బా తల్లితండ్రులు నన్ను కలిసారు. వైసిపి నాయకుడు కూతురు స్కూల్ ఫస్ట్ రావాలి అని మిస్బాకి టీసీ ఇచ్చి వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేసారు. డాక్టర్ అవుతానని డైరీ లో రాసుకున్న మిస్బా ని చంపేసిన పాపం ఈ సైకోలను ఊరికే వదలదు. ఇలాంటి బాధ ఏ కుటుంబానికి రాకూడదని కోరుకున్నాను. ఎమ్మిగనూరులో రైతులతో సమావేశమైనప్పుడు రంగమ్మ అనే మహిళా రైతు తన భర్త 12 ఎకరాలు కౌలుకి తీసుకోని అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నాడు అని కన్నీరు పెట్టుకుంది. ఆ మహిళా రైతు కష్టాన్ని చూసి తట్టుకోలేకపోయాను. వెంటనే ఆమెకు పార్టీ తరవున సాయం అందించాను. మంత్రాలయం నియోజకవర్గం వలస కూలీలను కలిసాను. వ్యవసాయ పనులు లేక పిల్లలతో సహా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి వస్తున్న వారితో మాట్లాడాను. వ్యాన్ లో వాళ్ళను చూసిన తరువాత నాకు బాధ కలిగింది. ఆలూరు నియోజకవర్గంలో నీళ్ల కోసం మహిళలు కిలోమీటర్లు నడవడం చూసాను. ప్యాలస్ లో పడుకునే జగన్ కి మహిళలు పడుతున్న కష్టం కనపడటం లేదు. జి.డి నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నప్పుడు చిన్న టిఫిన్ సెంటర్ పెట్టుకొని జీవిస్తున్న మోహన అనే మహిళను కలిసాను. ఆమె భర్త చనిపోయాడు. కష్టపడి ఇద్దరు పిల్లల్ని చదివించారు. పెద్దబ్బాయి ఎంసిఎ, చిన్నబ్బాయి డిప్లొమా చేసారు. ఆమె ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి సాయం వద్దు. పిల్లలకు ఉద్యోగాలు వచ్చేలా చూడండి చాలు అని అన్నారు. ఆ మాటలు విన్న తరువాత ఎంత బాధ్యతగా పనిచెయ్యాలో అర్థమైంది. పెనుకొండ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్నప్పుడు పద్మావతి అనే యువతి వచ్చి నన్ను కలిసింది. ఆమె కియా అనుబంధ సంస్థలో పనిచేస్తుంది. అంతకు ముందు హౌస్ వైఫ్ గా ఉన్న ఆమె ఇప్పుడు కియా అనుబంధ సంస్థలో పనిచేస్తూ నెలకు రూ.30 వేల జీతం సంపాదిస్తుంది. ఆమె కళ్ళలో ఆనందం చూసిన తరువాత నాకు చాలా సంతోషం వచ్చింది. రాప్తాడు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు టిడిపి నాయకుడు తగరకుంట ప్రభాకర్ గారి పిల్లలు నన్ను కలిసారు. 2004 లో వైఎస్ గారు సీఎం అయిన తరువాత తగరకుంట ప్రభాకర్ గారిని దారుణంగా హత్య చేసారు. వారి పిల్లల్ని ఎన్టీఆర్ మోడల్ స్కూల్ లో చదువుకున్నారు. అందరికి ఉద్యోగాలు వచ్చాయి. ప్రభాకర్ గారి చిన్న అమ్మాయి శ్రావణి వచ్చి అన్ని విషయాలు చెప్పి తనకి కూడా బెంగుళూరు లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం వచ్చింది అన్నా అన్నప్పుడు చంద్రన్న లో మానవత్వం గుర్తొచ్చింది. ప్రకాశం జిల్లా ని ఎడారిగా మార్చాడు. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు, ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ పూర్తిచెయ్యలేదు. గుంటూరు, కృష్ణా నాలుగున్నర ఏళ్లుగా అమరావతి రైతులు, మిర్చి, పత్తి రైతులు పడుతున్న కష్టాలు నేరుగా చూసాను. రాజధానిని చంపేసి జగన్ పడుతున్న రాక్షస ఆనందం చూసాను. ఉభయగోదావరి జిల్లాల్లో జగన్ ఆక్వా రంగాన్ని ఎలా దెబ్బతీశాడో చూసాను. కొబ్బరి, వరి, పామ్ ఆయిల్ రైతుల బాధలు తెలుసుకున్నాను. గుంతల్లో రోడ్డు ఎక్కడ ఉందా అని వెతుకున్నాను. రాయలసీమ జిల్లాల ప్రజలు పడుతున్న కష్టాలు చూసిన తరువాత మిషన్ రాయలసీమ ప్రకటించాను. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాము, హార్టీ కల్చర్ హబ్ గా తయారు చేస్తాం, స్పోర్ట్స్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా మారుస్తాం. ప్రకాశం జిల్లాని ఫార్మా హబ్ గా మారుస్తాం. నెల్లూరు లో ఆక్వా రైతుల కష్టాలు చూసాను. ఆక్వా, నాన్ ఆక్వా జోన్ తో సంబంధం లేకుండా రూ.1. 50కే యూనిట్ విద్యుత్ అందిస్తాం. ప్రజా రాజధాని అమరావతి పూర్తి చేస్తాం. మిర్చి,పత్తి రైతులను ఆదుకుంటాం. ఉభయగోదావరి జిల్లాల్లో ఆక్వా, కొబ్బరి, వరి, పామ్ ఆయిల్ రైతులకు గతంలో ఇచ్చిన సబ్సిడీలు ఇస్తాం. మేజర్ రోడ్లు అన్ని సిసి రోడ్లు వేస్తాం. మూడుముక్కల ఆట తప్ప ఉత్తరాంధ్ర అభివృద్ధి కి ఒక్క ఇటుక వెయ్యలేదు జగన్. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆస్తులు కొట్టేయడానికి జగన్ స్కెచ్ వేసాడు. అందుకే 31 మంది ఎంపీలు ఉన్నా ప్రైవేటీకరణ ఆపడానికి కనీసం ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. క్యాప్టివ్ మైన్స్ ఇవ్వాలని అడగడు, ఏపీలో ఉన్న మైన్స్ ని రెన్యూవల్ చెయ్యడు, విద్యుత్ బిల్లులు విపరీతంగా పెంచేస్తాడు. విశాఖ రైల్వే జోన్ ఒక్క అడుగు ముందుకు కదల లేదు. రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వకపోవటం వలనే రైల్వే జోన్ పనులు ప్రారంభం కాలేదని కేంద్ర ప్రభుత్వం తేల్చేసింది. రైల్వే జోన్ పై పార్లమెంట్ లో పోరాడుతుంది ఒక్క టీడీపీ ఎంపీలు మాత్రమే. విశాఖ మెట్రో ప్రాజెక్ట్ ని మూలనపడేసింది వైసిపి ప్రభుత్వం. మనం 42 కిలోమీటర్లు అంటే జగన్ వచ్చి 80 కిలోమీటర్ల మెట్రో అన్నాడు. ఇప్పటి వరకూ అసలు డిపిఆర్ ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలు తెరిపిస్తానని జగన్ ఎన్నికల ముందు హామీ ఇచ్చాడు. ఒక్క ఫ్యాక్టరీ కూడా ప్రారంభించలేదు . చెరుకు పండించే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని జగన్ గాలికి వదిలేసాడు. నేను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు 15 రోజులకొక కంపెనీ విశాఖకు వచ్చేది. ఎన్నో కంపెనీలు నేను స్వయంగా ప్రారంభించాను. ఇప్పుడు ఆ కంపెనీలు అన్నీ తరిమేసాడు. కోడిగుడ్డు మంత్రి దెబ్బకి ఐటీ కంపెనీలు అన్ని పక్కరాష్ట్రానికి పరార్. విశాఖని కేపిటల్ చేస్తానంటూ క్రైం కేపిటల్ చేశాడు. పరిపాలనా రాజధాని చేస్తానని కబ్జాల రాజధాని చేశాడు.. దసపల్లా భూములు, సిఎన్బిసి భూములు, హయగ్రీవ భూములు,ఎక్స్ సర్వీస్ మెన్ భూములు, స్వతంత్ర సమరయోధుల భూములు, శివారు ప్రాంతాల్లో చెరువులను కబ్జా చేసారు. లూలూ ని తరిమేసారు..ఆ భూములు కొట్టేసారు. టిడిఆర్ బాండ్స్ కుంభకోణంలో వేల కోట్లు వైసిపి నాయకులు కొట్టేసారు. రుషికొండ కు గుండు కొట్టి 500 కోట్లతో ప్యాలస్ కట్టుకున్నాడు. ఏ2 విజయసాయి రెడ్డి విశాఖను నాశనం చేసాడు. ఇప్పుడు వైవి సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి విశాఖ మన్యంలో లేటరైట్, బాక్సైట్ ను దోచుకుంటున్నాడు. జివిఎంసి అవినీతికి అడ్డాగా మారిపోయింది. చెత్త ట్యాక్స్ తప్ప ఒక్క రోడ్డు వెయ్యరు, ఒక్క డ్రైనేజ్ కట్టరు. బొబ్బిలి గ్రోత్ సెంటర్ ను జగన్ చంపేసాడు. రాయితీలు ఇవ్వకపోవడంతో విజయనగరం జిల్లాలో ఉన్న 31 పైగా ఫెర్రో అల్లా యిస్ పరిశ్రమలు మూతపడ్డాయి. జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. అనంతపురం జిల్లా గుంతకల్ మండలం నక్కనదొడ్డి గ్రామానికి చెందిన సరోజ కి రెండు కళ్లు కనిపించవు. ఆమె తమ్ముడికి రైల్వే ఉద్యోగం రావడంతో, అదే రేషన్ కార్డులో సరోజ పేరుందని పెన్షన్ తీసేశారు. ఇది తట్టుకోలేని ఆమె ఆత్మహత్యకి పాల్పడింది..ఇది సైకో జగన్ చేసిన మర్డర్ కాదా అని నేను ప్రశ్నిస్తున్నాను. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. బూమ్ బూమ్, ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్ తెచ్చాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు. 3132వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను . భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం.

## మతసామరస్యం సర్కారు ధ్యేయం

- సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సానుకూల దృక్పథం
- లోక రక్షకుడు ఏసుక్రీస్తు
- విద్య, వైద్యరంగాలలో క్రైస్తవుల సేవలు బేష్
- రాష్ట్రంలో క్రైస్తవులకు రక్షణ కల్పిస్తా
- మంత్రి అనసూయ (సీతక్క)
- తెలంగాణ సచివాలయంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మత సామరస్యాన్ని కాపాడుతుందని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయం క్రిష్టియన్ ఎంప్లాయిస్ అసోసియన్ ఆధ్వర్యంలో బుధవారం సచివాలయంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక రక్షకుడైన ఏసుక్రిస్తు జన్మదినాన్ని క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా ఎంతో సంతోషంగా, ఆనందంగా జరుపుకునే పండుగని అన్నారు. విద్య వైద్యరంగాలలో కొనియాడదగిన సేవలను క్రైస్తవులు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో క్రైస్తవులకు రక్షణ కల్పిస్తామని, ప్రజలందరూ, శాంతి, సోదరభావంతో మెలగాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఎడ్వర్డ్ విలియమ్స్ క్రిస్ట్ మస్ కేక్ ను కట్ చేశారు. అనంతరం విలియమ్స్ మాట్లాడుతూ పాపములను క్షమించడానికి ఏసు ఈ లోకంలో అవతరించాడని అన్నారు. దేవుని ప్రేమను ఎలా పొందాలి, పంచుకోవాలనే అంశాలపై తెలియజేశారు. క్రిస్మస్ పండగ విశిష్టతనూ వివరించారు. ఏసు ప్రభువు బోధించిన శాంతి సూత్రములను ప్రజలందరూ ఆచరించలని కోరారు. ప్రోటోకాల్ డైరెక్టర్ అరవిందర్ సింగ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి విజయకుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. సెక్రటేరియట్ చర్చ్ క్వయర్, సభ్యులు, మ్యూజిక్ డైరెక్టర్ పిజెడి కుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పాటలు ఆలపించారు. సెక్రెటేరియట్ ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియోషన్ వైస్ ప్రెసిడెంట్ చిట్టిబాబు అధ్యక్షత వహించగా, ప్రెసిడెంట్ లాల్ బహదూర్ శాస్త్రి వందన సమర్పణ చేశారు. అసోసియోషన్ సభ్యులు సువర్ణరాజు, శశిభూషన్, ప్రేమలీల, దేవరాజు, విక్రమ్, మనోరమ, స్వామినాథన్, వసంత్ విప్లవ్, జేకబ్ రాస్ తదితరులు పాల్గొన్నారు.


## కేంద్రం నుంచి రావలసిన నిధులు రాకపోవడం
# వల్లే రాష్ట్రానికి ఇబ్బంది

### ఎస్‌వీపీలను అప్పులుగా తప్పుగా చూపించారన్న మాజీ మంత్రి హరీష్‌రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్రం నుంచి రావలసిన రూ. లక్ష కోట్లు రాకపోవడం వల్ల ఆర్థికంగా రాష్ట్రానికి ఇబ్బంది కలిగిందని, ఎస్‌వీపీలను అప్పులుగా తప్పుగా చూపించారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై లఘు చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం తన హామీల నుంచి తప్పించుకోవడానికి దారులు వెతుక్కుంటున్నట్లుగా ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం ఏమీ చేయలేదని చెప్పడానికి కుకుడ్ స్టోరీ తయారు చేశారని, ఆర్థిక పరిస్థితిని తప్పుగా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇది కూర్చున్న కొమ్మను నరక్కుంటున్నట్లేనని, దీనివల్ల పెట్టుబడులు రాకుండా పోతాయన్నారు. ప్రభుత్వమే దివాలా అని దిక్కుమాలిన ప్రచారం చేస్తే పెట్టుబడులు ఆగుతాయని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని, ఇది మూర్ఖత్వం.. మూఢత్వమని అన్నారు. రాజకీయ లబ్ధికోసం రాష్ట్రాన్ని దివాలా తీసినట్లు చెబుతున్నారని, ప్రభుత్వ శ్వేతపత్రంలో కొత్త విషయాలు ఏమీ లేవని హరీష్‌రావు అన్నారు. భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు ఈ అంశాలపై గతంలోనే సభలో మాట్లాడారని, ఏ ప్రభుత్వం వద్ద డబ్బులు కట్టల రూపంలో బీరువాల్లో ఉండవని అన్నారు. కాగా హరీష్‌రావు వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటూ గోబెల్స్ ప్రచారం చేశారని, ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి కల్పించారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్వేత పత్రం చూస్తే రాజకీయం, ప్రత్యర్థులపై దాడి కోనమే కనిపిస్తుందని, గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే ధోరణితో ప్రభుత్వం ఉందని హరీష్‌రావు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి 41 శాతం ఖర్చు పెట్టారనడం శుద్ధ అబద్ధమన్నారు. తెలంగాణ అధికారులపై నమ్మకం లేక రిటైర్ అయిన ఏపీ అధికారులతో తప్పుడు శ్వేత పత్రం తయారు చేయించారని ఆరోపించారు. అప్పుల విధానాన్ని ప్రభుత్వం తప్పుగా చూపించిందని, తెలంగాణ కంటే ఎక్కువ అప్పులు తీసుకున్న రాష్ట్రాలు దేశంలో ఉన్నాయని హరీష్‌రావు అన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం తాము ఆస్తులను పెంచామని, సొంత ఆదాయ వనరుల వృద్ధిలో దేశంలో నెంబర్ వన్ స్థానానికి తెలంగాణను తీసుకువెళ్లామన్నారు. మెడికల్ అండ్ హెల్త్ కోసం ఆరు రెట్లు అధికంగా ఖర్చు చేశామన్నారు. అప్పులు పెంచామని మాపై బురద జల్లుతున్నారు.. కరోనా కారణంగా ఆదాయం తగ్గిందని, ఆ సమయంలో కేంద్రం అప్పులు తీసుకునే వెసులుబాటు కల్పించిందని అన్నారు. హరీష్‌రావు కామెంట్‌పై మంత్రి శ్రీధర్ బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు.

## హరీష్‌రావు ప్రశ్నకు మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: షాట్ డిస్కషన్ పై 42 పేజీల బుక్‌ను ఇచ్చి నాలుగు నిముషాలు కూడా కాలేదని, అది చదవకుండానే మమ్మల్ని మాట్లాడమంటే ఎలా అని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ చర్చ ప్రారంభించిన వెంటనే పేపర్స్ ఇచ్చారని అంటున్నారని.. గతంలో అన్ని సందర్భాల్లో ప్రతి షాట్ డిస్కషన్‌పై చర్చ మొదలవ్వగానే పేపర్స్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తాము కూడా ఇదే ప్రస్తావన తీసుకువచ్చామన్నారు. అయితే తాము మార్పు తీసుకువచ్చే ప్రయత్నంలోనే ఉన్నామని, వచ్చే బడ్జెట్ సమావేశం నుంచి తప్పకుండా హరీష్ రావు సూచనను అమలు చేసే ప్రయత్నం చేస్తామని మంత్రి శ్రీధర్ బాబ స్పష్టం చేశారు.

## పెద్దపల్లి పార్లమెంట్ రేసులో మాతంగి హనుమయ్య




తెలంగాణ బ్యూరోప్రతినిధిః పెద్దపల్లి పార్లమెంట్, బారతీయ జనతా పార్టీ, అభ్యర్థిత్వం కోసం ఆపార్టీ సీనియర్ నాయకులు, సామాజిక, స్వచ్ఛంద సేవా కార్యక్రమ సేవకులు మాతంగి హనుమయ్య బుధవారం రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేయడం జరిగింది. ఆయన వెంటసీనియర్ నాయకులు రెసికంటి అంజయ్య, సాగర్లతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అందుబాటులో లేని కారణంగా పార్టీ కార్యాలయంలో బేరర్‌లకు దరఖాస్తు అందచేశారు.గతంలో కరీంనగర్ లోని సబ్ జైల్లో మహిళా ఖైదీలకు క్రీడా పోటీలు,పలు కళాశాలల్లో విద్యార్థిల కు ఆర్థిక సహాయం, అవార్డులు,అందచేసి కరీంనగర్ వాప్తంగా గుర్తింపు పొంది తనకు బీజేపీ, పార్టీ పార్లమెంట్ టిక్కెట్ ఇస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సూర్య cinema@suryaa.com
హైదరాబాద్
గురువారం
21 డిసెంబర్ 2023


# సూర్య సినిమా

## దుబాయ్‌లో డంకీ ఫీవర్



కింగ్ ఖాన్ షారూక్, రాజ్ కుమార్ హిరాని కాంబినేషన్లో రూపొందిన భారీ చిత్రం డంకీ. డిసెంబర్ 21న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్కి సిద్ధమైంది. ఎప్పుడెప్పుడు ఈ సినిమాను చూద్దామా అని అందరూ ఎంతో ఎగ్జయిటెడ్గా వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఎక్స్పెక్టేషన్స్ని నెక్ట్స్ లెవల్కి తీసుకెళ్లేలా బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ ఇప్పటికే దుబాయ్ చేరుకు న్నారు. అందులో భాగంగా ఆయన బుర్జ్ ఖలీఫాపై డంకీ ట్రైలర్ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి లక్షకు పైగా అభిమానులు, వీక్షకులు రావటం విశేషం. షారూక్ సైతం లుట్ వుట్ గయా.., ఓ మాహి.. పాటలకు డాన్స్ చేస్తూ కనిపించారు. ఈవెంట్లో భాగంగా అద్భుతమైన డ్రోడ్ షోను ఏర్పాటు చేశారు. డ్రోన్ షోతో ఆకాశమంతా వెలు గులు నిండిపోయాయి. అది చూస్తున్న అభిమా నులు చక్కటి అనుభూతికి లోనయ్యారు. డంకీ ప్రమోషన్లో భాగంగా దుబాయ్ చేరుకున్న షారూక్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రమో షనల్ ఈవెంట్స్లో పాల్గొంటు న్నారు. దుబాయ్లోని వోక్స్ సినిమాస్లో నిర్వహించిన ఈవెంట్లో పాల్గొన్న కింగ్ ఖాన్కి అభిమానులు అద్భుతంగా స్వాగతం పలికారు.

## అడివి శేష్-శృతి హాసన్ డకాయిట్ టీజర్





అందరినీ ఆకట్టుకున్న విజు వల్ అసెట్స్‌తో ప్రేక్ష కుల్లో చాలా క్యూరియాసిటీ పెం చిన అడివి శేష్, శ్రుతిహాసన్ మెగా పాన్-ఇండియా యాక్షన్ డ్రామా మేకర్స్ ఈ చిత్రం టైటిల్ను రివిల్ చేశారు. ఈ చిత్రానికి 'డకాయిట్' అనే పవర్ ఫుల్ టైటిల్ ని పెట్టారు. అడివి శేష్, శ్రుతి హాసన్ గన్స్ తో కనిపిస్తున్న అనౌన్స్ మెంట్ పోస్టర్, సెన్సేషనల్ టీజర్ను షేర్ చేశారు మేకర్స్. ఇందులో హై-ఆక్టేన్ ఫేస్ ఆఫ్ లో తలదుతునట్లు కనిపించారు. ఇది డకాయిట్ ఇంటెన్స్ వరల్డ్ ని ప్రేక్షకులను పరిచయం చేస్తుంది. ఈ మెగా ప్రాజెక్ట్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో చిత్రీకరిస్తున్నారు. అడివి శేష్-శ్రూఎతి హాసన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న డకాయిట్ ఇద్దరు మాజీ ప్రేమికుల నేపథ్యంలో సాగే గ్రిప్పింగ్ స్టోరీగా రూపొందుతోంది.

## ఆసక్తికరంగా, నిజజీవిత # EVOL ఆధారంగా ట్రైలర్



ప్రొడ్యూసర్ మరియు డైరెక్టర్ రామ్ యోగి వెలగపూడి గారు మాట్లాడుతూ : సూర్య శ్రీనివాస్, శివ బొద్దు రాజు మరియు జెనిఫర్ ఇమ్మానుయేల్ హీరోయిన్లుగా నటించింది సినిమా . ని రివర్స్లో చూస్తే . ఈ మూవీ ఒక రివర్స్ లవ్ స్టోరీ గా మన ముందుకు రాబోతుంది. ఈ కాలంలో జరుగుతున్న నిజ సంఘటనల జీవితాల ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రం. రామ్ యోగి వెలగపూడి ఈ చిత్రానికి దర్శకుడిగా మరియు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇద్దరు స్నేహితులు మధ్య జరిగే రహస్య ఒప్పందం ఆధారంగా తలకెక్కిన చిత్రం. ఈ కాలంలో జరుగుతున్న యదార్థ సంఘటన ఆధారంగా బోల్డ్ సీన్స్ తో రియలిస్టిక్ సినిమాని తెరకెక్కించడం జరిగింది. కథ ఏ సినిమాకు సంబంధించిన ట్రైలర్ ఈరోజు విడుదల చేశారు. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటూ సినిమా పైన ఆసక్తిని పెంచుతోంది.

## సుహాస్, సంకీర్తన ప్రొడక్షన్స్ నెం.4



విలక్షణమైన పాత్ర లతో నటుడిగా తనదైన గుర్తింపు సంపా దించుకున్న కలర్ ఫొటో ఫేమ్ సుహాస్ కథానా యకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ ప్రొడ క్షన్ నెం.4 చిత్రంగా సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తున్నారు. సంకీర్తన విపిన్ కథానాయిక. ప్రముఖ నిర్మాత శిరీష్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రశాంత్ నీల్ క్లాప్ కొట్టారు. అనీల్ రావిపూడి కెమెరా స్విచ్ ఆన్ చేయగా, బలగం వేణు గౌరవ దర్శకత్వం వహించారు. దిల్ రాజు, శిరీష్ స్క్రిప్ట్ను అందించారు. బలగం వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్లో ఆకాశం దాటి వస్తావా రెండో చిత్రంగా రూపొందుతోంది. రీసెంట్గా ఆశిష్తో మూడో సినిమాను స్టార్ట్ చేశారు. ఇప్పుడు సుహాస్ కథానాయకుడిగా నాలుగో సినిమా ప్రారంభమైంది. కొత్త టాలెంట్ను ఎంకరేజ్ చేస్తూ దిల్ రాజు ప్రొడక్షన్స్ వైవిధ్యమైన సినిమాలతో దూసుకెళ్తోంది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని చిత్ర యూనిట్ సభ్యులు తెలియజేశారు.

## జనవరి13 ఈగల్ అందరినీ అలరిస్తుంది



మాస్ మహారాజా రవితేజ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్ ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. టీజర్, ఫస్ట్ సింగిల్కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రెండూ రవితేజను మునుపెన్నడూ లేని మాస్, యాక్షన్-ప్యాక్డ్ అవతార్లో చూపించాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ చేశారు. పోలీసులు, గ్యాంగ్స్టర్లు, నక్సలైట్లకు కూడా మోస్ట్ వాంటెడ్ అయిన వ్యక్తి గురించి తెలుసుకోవాలనే ఆసక్తితో వున్న అనుపమ పరమేశ్వరన్, నవదీప్‌తో సీరియస్‌గా మాట్లాడుతున్న సన్నివేశంతో ట్రైలర్ ప్రారంభమైంది. తుపాకీ నుండి వచ్చే బుల్లెట్ ఆగేది ఎప్పుడో తెలుసా... అది పట్టుకున్న వాడిని తాకినప్పుడు... అని నవదీప్ చెప్పిన డైలాగ్ ఆసక్తిని మరింతగా పెంచింది. అతను ఒక మిషన్లో ఉన్న క్రూరమైన హంతకుడు. అతను టర్కీ, జర్మనీ, జపాన్లో లావాదేవీలు జరిపిన వ్యక్తి. అతను దేశవ్యాప్తంగా విధ్వంసం సృష్టించాడు. అతని కథ గత 10 సంవత్సరాలలో బిగ్గెస్ట్ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. ఇదంతా రెండు విభిన్నమైన గెటప్లలో కనిపించిన హీరో రవితేజ గురించి. తనకి కావ్య థాపర్ పాత్ర రూపంలో ఒక గర్ల్ ఫ్రెండ్ వుంది. ఆమె తుపాకీలను ద్వేషిస్తుంది, బుల్లెట్లకు భయపడుతుంది కానీ ఆమె జీవితంలోకి ప్రవేశించిన తర్వాత అభిప్రాయాన్ని మార్చుకుంటుంది. 'ఆయుధంతో విధ్వంసం చేసేవాడు రాక్షసుడు... ఆయుధంతో విధ్వంసం ఆపే వాడు దేవుడు... ఈ దేవుడు మంచోడు కాదు... మొండోడు అంటూ ట్రైలర్ చివర్లో రవితేజ చెప్పిన డైలాగ్స్ గూజ్ బంప్స్ తెప్పించాయి. యాక్షన్, డ్రామా, లవ్, ఎమోషన్తో ట్రైలర్ ప్యాక్డ్ గా వుంది. ఇంతకుముందు విజయవంతమైన కార్తికేయ2 చిత్రానికి రాసిన మణిబాబు కరణం పవర్ ఫుల్ డైలాగ్లు రాశారు. కార్తీక్ ఘట్టమనేని లార్జర్ దెన్ లైఫ్ కథతో రవితేజను చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. టేకింగ్ టాప్ క్లాస్. కార్తీక్ ఈ సినిమా ఎడిటర్, మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్ ప్లే రాశారు.

## ఉడిపిలో తండేల్ చిత్రీకరణ



యువ సామ్రాట్ నాగ చైతన్య, సక్సెస్ ఫుల్ దర్శకుడు చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న హై బడ్జెట్ చిత్రం 'తండేల్' కొద్ది రోజుల క్రితం గ్రాండ్ గా లాంచ్ అయింది. ఈరోజు ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఉడిపిలో ప్రారంభమైంది. యాక్టర్స్ అందరూ పాల్గొంటున్న ఈ కీలక షెడ్యూల్ లో చిత్ర యూనిట్ టాకీ, యాక్షన్ పార్ట్ను చిత్రీకరిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కర్ణాటకలోని మల్పే పోర్ట్ (ఉడిపి)లో జరుగుతోంది. నాగ చైతన్యతో పాటు ఫైటర్స్ పై యాక్షన్ సీక్వెన్స్ తీస్తున్నారు. నాగ చైతన్య ఈ చిత్రంలో మత్స్యకారునిగా నటించడానికి బీస్ట్ మోడ్ లోకి మారారు. కండలు తిరిగిన దేహం కోసం గత కొన్ని నెలలుగా చాలా హార్డ్ వర్క్ చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్ లో కనిపిస్తారు. యదార్ధ సంఘట నల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నాగ చైతన్య సరసన సాయి పల్లవి హీరోయిన్గా నటిస్తోంది. 'తండేల్' పూర్తిగా భిన్నమైన నేపథ్యంలో సాగే ప్రేమకథ. అత్యున్నత సాంకేతిక నిపుణులను ఈ చిత్రానికి పని చేస్తున్నారు.

## సర్కారు నౌకరి ట్రైలర్ రిలీజ్



ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయవుతున్న సినిమా సర్కారు నౌకరి. ఈ చిత్రం లో భావన హీరోయిన్ గా నటిస్తోంది. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలీ షో బ్యానర్పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. సర్కారు నౌకరి సినిమా న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి1న థియేటర్స్‌లో ఘనంగా విడుదలవుతోంది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శకుడు వీఎన్ ఆదిత్య, రైటర్ బీవీఎస్ఎన్ రవి, సినిమా టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా... దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ - నేను దర్శకుడిగా ఏడాదికి ఏడెనిమిది సినిమాలు చేసిన సందర్భాలున్నాయి. ఇప్పుడు ట్రెండ్ మారింది. శేఖర్ కమ్ముల, అనిల్ రావిపూడి లాంటి దర్శకులు రెండేళ్లు, మూడేళ్లకు సినిమాలు చేస్తున్నారు. అయినా వారి సినిమాల కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తునే ఉన్నారు.

## ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎక్స్‌పెక్టేషన్స్ రీచ్ అయ్యేలా సలార్ ఉంటుంది



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్ సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్. అన్కాంప్రమైజ్డ్ బడ్జెట్తో అందరూ ఆశ్చర్య పోయే ప్రొడక్షన్ వేల్యూస్‌తో సినిమా లను నిర్మిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ హోం బలే ఫిలిమ్స్ బ్యానర్‌పై సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది. మోస్ట్ అవెయి టెడ్ మూవీగా అనౌన్స్‌మెంట్ రోజు నుంచే ఎప్పుడెప్పుడు సినిమా వస్తుందా అనేంత రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచిన ఈ సినిమా డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా సలార్ సీజ్ ఫైర్ మూవీ జర్నీ గురించి హోంబలే ఫిలిమ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు.. మేం సలార్ సినిమాను 2021లో ముమూర్తం పెట్టి స్టార్ట్ చేశాం. కానీ తర్వాత కోవిడ్ స్టార్ట్ అయ్యింది. కోవిడ్ రెండు వేవ్స్ కారణంగా సినిమా షూటింగ్ స్టార్ట్ కావటానికి సమయం తీసుకున్నాం. 2022లో పూర్తి స్థాయి షూటింగ్ ప్రారంభమైంది. ఈ ఏడాది జనవరిలో షూటింగ్ను పూర్తి చేశాం. తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ చేశాం. ఐదు భాషల్లో సినిమాను విడుదల చేయాలనుకున్నాం కాబట్టి చాలా జాగ్రత్తలు పాటిస్తూ వచ్చాం. అందులో డబ్బింగ్, సీజీ వర్క్ ఇలా అన్నింటికీ సమయం పట్టింది. అందువల్లనే సినిమాను డిసెంబర్లో రిలీజ్ చేస్తున్నాం. ఈ జర్నీనంతా ఓసారి చూసుకుంటే చాలా ఎగ్జయిటింగ్‌గా అనిపిస్తుంది. సూపర్ ఎక్స్‌పీరియెన్స్. మా హోంబలే ఫిలిమ్స్ తొలిసారి తెలుగు హీరో ప్రభాస్‌గారితో వర్క్ చేశాం. మిగిలిన టీమ్ అంతా పాతదే. ప్రశాంత్ నీల్, రవి బస్రూర్, ఆర్ట్ డైరెక్టర్ వీళ్లంతో హోంబలేతో అనుబంధం ఉన్నవాళ్లే. అయితే సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌తో మేకింగ్‌ను ఛాలెంజింగ్‌గా తీసుకుని తెరకెక్కించాం. ప్రభాస్గారు చాలా మంచి వ్యక్తి. అందువల్లనే ఈ జర్నీ మాకొక మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్‌నిచ్చింది. సినిమా 90 శాతం షూటింగ్‌ని తెలంగాణ, ఏపీలో చిత్రీకరించాం. మేకింగ్ పరంగా ఛాలెంజెస్ అంటే పెద్దగా లేదనే చెప్పాలి. అయితే కెజియఫ్ వంటి భారీ హిట్ మూవీ తర్వాత మా బ్యానర్‌లో ప్రభాస్ నటిస్తుండటం, ప్రశాంత్ నీల్ ఆ సినిమాను డైరెక్ట్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు పీక్స్‌లో వచ్చాయి. సలార్ కోసం ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశాం.

## ప్రొడ్యూసర్ ప్రసన్న కుమార్ చేతుల మీదగా అభిరామ్ టీజర్

లెజెండరీ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై శ్రీనివాసులు నిర్మాతగా రామకృష్ణార్జున్ దర్శకుడిగా వస్తున్న సినిమా అభిరామ్. ఈ సినిమాకి సంబంధించిన టీజర్ ని ఇటీవలే ప్రొడ్యూసర్ ప్రసన్నకుమార్ గారి చేతుల మీదుగా విడుదల చేశారు. నిర్మాత శ్రీనివాసులు గారు ప్రసన్నకుమార్ గారిని కలిసి



టీజర్ చూపించడం జరిగింది. టీజర్ చూసిన అనంతరం నిర్మాత ప్రసన్నకుమార్ గారు మాట్లాడుతూ : ఇప్పటికే ఈ సినిమా ఆడియో టిప్స్ మ్యూజిక్ లో విడుదలై మంచి సక్సెస్ ని అందుకుంది. పాటలకు చాలా మంచి స్పందన లభిస్తోంది. టీజర్ లో చూస్తుంటే ఈ సినిమా ఒక మంచి లవ్ స్టోరీతో కూడిన కమర్షియల్ ఎలిమెంట్స్ తో కనిపిస్తోంది. ఈ సినిమాలో శివ బాలాజీ గారు యష్ రాజ్ తో పాటు సీనియర్ మోస్ట్ యాక్టర్స్ రఘు బాబు అన్నపూర్ణమ్మ తులసి వై విజయ నటించారు. బాహుబలి ప్రభాకర్ కూడా ఒక ముఖ్య పాత్ర పోషించారు. గండికోట సంస్థానం ల భారీగా ఖర్చుకి ఎక్కడా వెనకాడకుండా ఈ సినిమాని నిర్మించారు. ఇంతమంది మంచి ఆర్టిస్టులతో కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఈ సినిమా నిర్మించారు. ఇప్పటికే ఆడియో సక్సెస్ అయింది త్వరలో సినిమా కూడా విడుదలై మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా ద్వారా నిర్మాత శ్రీనివాసులు దర్శకుడు రామకృష్ణార్జున్ కి మంచి సక్సెస్ రావాలి అలాగే ఇంకా ముందు ముందు ఇంకా మంచి సినిమాలు తీయాలి.

## వినోద్ ఫిల్మ్ అకాడమీ తృతీయ వార్షికోత్సవం

వినోద్ ఫిల్మ్ అకాడమీ దిన దిన ప్రవర్ధమానమై మరింతగా ఎదగాలని ప్రముఖ పారిశ్రామికవేత్త సినీ నిర్మాత కృష్ణాజిల్లా లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ వుట్టగుంట



వెంకట సతీష్ అన్నారు. మంగళవారం ప్రసాద్ లాబ్స్‌లో జరిగిన వినోద్ ఫిల్మ్ అకాడమీ తృతీయ వార్షికోత్సవంలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అకాడమీతో తన అనుబంధాన్ని వివరించారు. ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పుడే విజయం వరిస్తుందని ప్రముఖ నటుడు, దర్శకుడు శ్రీదేవి ప్రసాద్ అన్నారు. నటుడు ప్రదీప్ మాట్లాడుతూ నటనలో ఉండే టెక్నిక్ ను పట్టుకోవాలని అన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రముఖ దర్శకుడు ఏ మోహన్ గాంధీ విద్యార్థులను ఆశీర్వదించారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.